జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | బుధవారం 30 జూలై 2025 | సంపుటి: 18 | సంచిక: 144 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , శ్రావణ మాసము , దక్షణాయణము , వర్ష రుతువు , సూర్యోదయం : 06:03 AM , సూర్యాస్తమయం : 06:48 PM. దిన ఆనందాది యోగము : ఆనంద యోగము, ఫలితము: కార్యజయం

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## నిమిష ప్రియ ఉరిశిక్ష రద్దు కాలేదు

వార్తలను ఖండించిన కేంద్రం

న్యూఢిల్లీ,జూలై29(ప్రజాజ్యోతి): కేరళ నర్సు నిమిష ప్రియ ఉరిశిక్ష రద్దయ్యిందంటూ వస్తున్న వార్తలపై కేంద్ర ప్రభుత్వ వర్గాలు ఖండించాయి. అవన్నీ అవాస్తవమని పేర్కొన్నాయి. నిమిష ప్రియ ఉరిశిక్ష రద్దు కాలేదని

మిగతా1 2లో..

## అరుణాచల్‌లో ఆక్రమణలు అబద్ధం

1962 నుంచి యథాతథ స్థితి: కిరణ్ రిజిజు

న్యూఢిల్లీ,జూలై29(ప్రజాజ్యోతి): భారత భూభాగంలోకి చైనా ఒక్క అంగుళం కూడా చొరబడలేదని కేంద్రమంత్రి కిరణ్ రిజిజు అన్నారు. అరుణాచల్ ప్రదేశ్‌లో ఎలాంటి ఆక్రమణలకు పాల్పడలేదని చెప్పారు. 1962 నుంచి ఇదే

మిగతా 2లో..

# బుల్లెట్‌కు బుల్లెట్‌తోనే సమాధానం

## త్రివిధ ధళాలకు సంపూర్ణ స్వేచ్ఛనిచ్చాం

ఆపరేషన్ సిందూర్‌తో మట్టిలోకి ఉగ్రవాదులు

- కాల్పుల విరమణలో మూడో దేశం జోక్యం లేదు
- ట్రంప్ మధ్యవర్తిత్వ ప్రకటనను తోసిపుచ్చిన మోడీ
- ఆపరేషన్ సిందూర్‌తో ఉగ్రమూకలకు బుద్ధి చెప్పాం
- సిందూర్‌లో త్రివిధ దళాలు సత్తా చాటాయి
- కేవలం 22 నిమిషాల్లో ఆపరేషన్ పూర్తి చేసిన త్రివిధ దళాలు
- ఆపరేషన్‌పై కాంగ్రెస్, విపక్షాల తీరు దారుణం
- సైన్యం స్థయిర్యం దెబ్బతినేలా వ్యాఖ్యాలు
- హెడ్‌లైన్స్‌లో ఉండేలా చేస్తున్న వారికి ప్రజల్లో స్థానం లేదు
- ఆపరేషన్ సిందూర్‌పై లోక్‌సభలో ప్రధాని మోడీ సమాధానం



న్యూఢిల్లీ,జూలై29(ప్రజాజ్యోతి): పాక్‌తో కాల్పుల విరమణలో అమెరికా పాత్రను లోక్‌సభ వేదికగా ప్రధాని మోడీ తోసిపుచా÷-చారు. ఇందులో మూడో వ్యక్తి ప్రమేయం లేదని తేల్చి చెప్పారు. ఇదే సందర్భంలో ప్రధాని మోదీ.. కాంగ్రెస్, విపక్షాల తీరుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఉగ్రవాదులను మట్టిలో కలిపినందుకు భారత్ విజయోత్సవాలు చేసుకుంటోందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావడం, భారత సేనల శౌర్య, ప్రతాపాల ప్రదర్శన తర్వాత విజయోత్సవాలు చేసుకుంటున్నామన్నారు. 140 కోట్ల భారతీయుల ఐక్యత, ఇచ్ఛాశక్తి ఫలాలతో భారత్ విజయోత్సవాలు చేసుకుంటోందని తెలిపారు. 'ఆపరేషన్ సిందూర్'పై లోక్‌సభలో వాడీ వేడిగా జరిగిన చర్చకు సమాధానం గా ప్రధాని మోదీ ప్రసంగించారు. ఆపరేషన్ సిందూర్ ఆపాలని ప్రపంచంలో ఏ నేత కూడా మాకు చెప్పలేదు. మే 9న అమెరికా ఉపాధ్యక్షుడు

మిగతా 2లో..

## అఖిలపక్షంకన్నా ఎన్నికల ప్రచారమే ముఖ్యమా?

- ఉగ్రవాదులను ఏరివేసామని అబద్ధాలు ప్రచారం చేస్తారా
- అబద్ధాల కార్ఖానాలు ఏర్పాటు చేసిన బిజెపి
- సిందూర్‌పై రాజ్యసభ చర్చలో ఖర్గే ఘాటు వ్యాఖ్యలు
- నడ్డా అభ్యంతరం....విపక్షం డిమాండ్‌తో క్షమాపణలు
- సైన్యం చేతులు కట్టేసి.. పాక్‌తో సయోధ్య
- ఉగ్రదాడులకు దీటుగా సమాధానం చెప్పడంలో విఫలం
- దమ్ముంటే ట్రంప్ వ్యాఖ్యలను ఖండించాలి
- ఆపరేషన్ సిందూర్ చర్చపై రాహుల్

న్యూఢిల్లీ,జూలై29(ప్రజాజ్యోతి): ఆపరేషన్ సిందూర్ పై రాజసభ్యలోనూ వాడీవేడీ చర్చ జరిగింది. ఈ క్రమంలో రాజ్యసభలో విపక్ష నేత మల్లికార్జున ఖర్గేపై సభాపక్ష నేత జేపీ నడ్డా అభ్యంతరకర వ్యాఖ్యలు చేయడం తీవ్ర వాగ్వాదానికి కారణమైంది. దీంతో అధికార, విపక్ష సభ్యుల చప్పుళ్లతో సభ కొద్దిసేపు దద్దరిల్లింది. చివరకు తన వ్యాఖ్యలను నడ్డా వెనక్కి తీసుకొని, క్షమాపణ చెప్పడంతో సభ సద్దుమణిగింది.పహల్గాం దాడి, ఆపరేషన్ సిందూర్‌పై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే దాదాపు గంటపాటు- ప్రసంగించారు. ఈ క్రమంలో ప్రధాని మోదీపైనా తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఖర్గే ప్రసంగం ముగిసిన వెంటనే స్పందించిన నడ్డా.. కాంగ్రెస్ అధ్యక్షుడు 'మానసిక సమతుల్యత' కోల్పోతున్నారంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మోదీపై

మిగతా 2లో..





## సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నిషేధించాలి

### హైదరాబాద్‌ను కాలుష్యరహిత నగరంగా మార్చాలి

తగిన అవసరమైన సంస్కరణలు తీసుకురావాలి

- 25 ఏళ్ల అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలు
- మహానగరాల్లో సమస్యలను అధ్యయనం చేయాలి
- అండర్ గ్రౌండ్ డ్రైనేజీపై ప్రత్యేక దృష్టి సారించాలి
- అండర్ గ్రౌండ్ కేబులింగ్‌పై దృష్టి పెట్టండి
- అధికారులను ఆదేశించిన సీఎం రేవంత్ రెడ్డి
- కాలుష్యంపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశం

హైదరాబాద్,జూలై29(ప్రజాజ్యోతి): హైదరాబాద్ నగరాన్ని కాలుష్యరహితంగా మార్చేందుకు అవసరమైన సంస్కరణలు తీసుకురావాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. వచ్చే 25 ఏళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అన్నారు.అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబులింగ్ చేసేందుకు చర్యలు తీసుకోవాలని, కోర్ అర్బన్ రీజియన్‌లో కాలుష్య నియంత్రణకు శాశ్వత పరిష్కారం చూపాలని తెలిపారు. ఇందుకు సంబంధించి దిల్లీ, బెంగుళూరు, చెన్నై లాంటి నగరాల్లో సమస్యలను అధ్యయనం చేయాలని సూచించారు. హైదరాబాద్‌కు అలాంటి పరిస్థితి రాకుండా పరిష్కార మార్గాలను సిద్ధం చేయాలని, మౌలిక సదుపాయాల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని అధికారులను సీఎం ఆదేశించారు. పురపాలక, పట్టణాభివృద్ధి శాఖపై ముఖ్యమంత్రి కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. కాలుష్య రహితంగా మార్చే ప్రణాళికలతో పాటు పాతబస్తీ మెట్రో విస్తరణ పనులు, మూసీ రివర్ ఫ్రంట్, మిరాలం ట్యాంక్ ప్రాంతాన్ని పర్యాటక అభివృద్ధి వంటి అంశాలపై ముఖ్యమంత్రి

మిగతా 2లో..



## రేవంత్ రెడ్డికి ఊరట

భూ వివాదం కేసులో పిటిషన్ తిరస్కరణ

ఫిర్యాదుదారుకు కోర్టు ధిక్కరణ నోటీసులు

న్యూఢిల్లీ,జూలై29(ప్రజాజ్యోతి): తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది. భూవివాదం కేసులో ఎన్ పెద్దిరాజు వేసిన కేసులో.. రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా ఎటువంటి ఆధారాలు లేవంటూ పిటిషన్‌ను

మిగతా 12లో..

## బిహార్ సీఎం మళ్లీ నీతీశ్ కుమారే

చిరాగ్ పాశ్వాన్ యూటర్న్

బిహార్, జూలై29(ప్రజాజ్యోతి): మరికొద్ది నెలల్లో జరిగే అసెంబ్లీ ఎన్నికల తర్వాత బిహార్ ముఖ్యమంత్రిగా నీతీశ్ కుమార్ మళ్లీ ప్రమాణ స్వీకారం చేస్తారని కేంద్రమంత్రి, ఎల్‌జేపీ (రాంవిలాస్) పార్టీ అధినేత చిరాగ్ పాసవాన్ అన్నారు. ప్రధాని నరేంద్రమోదీ సారథ్యంలో బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. నీతీశ్‌కు మద్దతిచ్చినందుకు చింతిస్తున్నానని రెండ్రోజుల క్రితమే విమర్శలు చేసిన చిరాగ్ తాజాగా యూటర్న్ తీసుకోవడం గమనార్హం.

మిగతా 12లో..

## రాష్ట్ర పౌరసరఫరాల శాఖలో భారీ స్కాం

రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, అధికారుల పాత్ర

### ఈడికి ఫిర్యాదు చేసిన బీఆర్‌ఎస్ నేతలు

హైదరాబాద్,జూలై29(ప్రజాజ్యోతి): రాష్ట్ర పౌరసరఫరాల శాఖ స్కాంలో సిఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సంబంధిత అధికారులు ప్రత్యక్షంగా పాల్గొన్నారని బిఆర్‌ఎస్ సీనియర్ నేత పెద్దిరెడ్డి సుదర్శన్ రెడ్డి ఆరోపించారు. ఈ కుంభకోణంలో రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డినే ప్రధాన పాత్రధారులు అని పేర్కొన్నారు. పౌరసరఫరాల శాఖలో కుంభకోణంపై మాజీ మంత్రి గంగుల కమలాకర్, పెద్ది సుదర్శన్‌రెడ్డి మంగళవారం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఇడి)కి ఫిర్యాదు చేశారు. అనంతరం తెలంగాణ భవన్‌లో వారు మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా పెద్దిరెడ్డి సుదర్శన్ మాట్లాడుతూ.. పద్దెనిమిది నెలల క్రితం జరిగిన ధాన్యం కొనుగోలు -టె-ండర్ల కుంభకోణంపై ఇప్పటికే ఎనిమిది సార్లు ప్రెస్‌మీట్ పెట్టామని, ఇదే అంశంపై అసెంబ్లీలో

మిగతా 2లో..

## యూరియాపై ప్రభుత్వం తప్పుడు లెక్కలు

- అదనంగా ఉన్న యూరియా ఎక్కడుంది?
- ప్రభుత్వం తక్షణమే జవాబు చెప్పాలి
- జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా సున్నా
- ఖమ్మం ఇక.. బీజేపీ అడ్డా కాబోతోంది
- బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ దోబూచులాల
- బీజేపీ అధ్యక్షుడు రామచంద్రరావు
- జిల్లా పర్యటనలో కార్యకర్తలతో సమావేశం



ఖమ్మం,జూలై29(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్రానికి కేంద్రప్రభుత్వం అందజేస్తున్న యూరియా లెక్కలకు సంబంధించి రేవంత్ ప్రభుత్వం తప్పుడు లెక్కలు చెబుతోందని బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రామచంద్రరావు ఆరోపించారు. తెలంగాణకు ఖరీఫ్ సీజన్‌కు ఇప్పటివరకు 6.14 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాని కేంద్రప్రభుత్వం అందజేసిందని స్పష్టం చేశారు. ఇంకా ఎంత యూరియా కావాలంటే అంత ఇచ్చేందుకు మోదీ ప్రభుత్వం సిద్ధంగా

మిగతా 2లో..

## 'కావడి' యాత్రికుల బస్సుకు ప్రమాదం

18 మంది మృతి, మరో 23 మందికి గాయాలు

దేవఘర్,జూలై29(ప్రజాజ్యోతి): జార్ఖండ్‌లోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం దేవఘర్‌లో మంగళవారం ఉదయం ఘోర రోడ్డుప్రమాదం జరిగింది. బాబా ధామ్ (దేవఘర్) నుంచి బాసుకీనాథ్ వైపుగా కావడి యాత్రికులతో వెళ్తున్న బస్సు మోహన్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జమునియా ప్రాంతంలో గ్యాస్ సిలిండర్లతో లోడ్‌తో వస్తున్న ట్రక్కును ఎదురుగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో భారీగా ప్రాణ నష్టం జరిగినట్లు తెలుస్తోంది. ఈ ఘటనలో సుమారు 18 మంది చనిపోయనట్లు స్థానిక బీజేపీ ఎంపీ నిశాంత్ దూబే వెల్లడించారు. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న

మిగతా 12లో..

## మరోమారు హైడ్రా దూకుడు

మూసీ కాలువలో భారీ కబ్జాల కూల్చివేత

హైదరాబాద్,జూలై29(ప్రజాజ్యోతి): హైడ్రామరోమారు కొరడా ఝుళిపించింది. ఆక్రమణలపై వేటు వేసింది. హైదరాబాద్ ఎంజీబీఎస్ వద్ద మూసీ నదిలో ఆక్రమణలను హైడ్రా సిబ్బంది తొలగించారు. కొందరు ప్రైవేటు- వ్యక్తులు మూసీలో మట్టి పోసి పార్కింగ్ స్థలం ఏర్పాటు చేశారు. ఒక్కో బస్సు నుంచి రూ.300, ఒక్కో గుడిసె నుంచి రూ.1000 వసూలు

మిగతా 12లో..

## రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టులను ఆధునికరిస్తాం

ప్రాజెక్టుల్లో పేరుకున్న పూడికను తొలగిస్తాం

26లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తున్న సాగర్

నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి

మంత్రి అడ్లూరితో కలసి సాగర్ గేట్లు ఎత్తిన మంత్రి



రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టులను ఆధునికరిస్తామని,అలాగే పూడిక తీస్తామని ,రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన రాష్ట్ర ఎస్సీ ,ఎస్టీ ,మైనారిటీ సంక్షేమ శాఖల మంత్రి, నల్గొండ జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌తో కలిసి నాగార్జునసాగర్ క్రస్ట్ గేట్లను ఎత్తి నీటిని దిగువకు వదిలారు.

6 లో

# సంపాదకీయం

## పులుల సంరక్షణతోనే జీవ వైవిధ్యం !

దేశంలో పర్యావరణంపై ఆసక్తి, శ్రద్ధ లేకుండా పోతోంది. మానవజాతి పెరుగుతున్నా కొద్దీ పక్షుల్ని ప్రకృతిని, పర్యావరణాన్ని ధ్వంసం చేస్తున్నారు. అడవులను నరికివేస్తూనే..అడవుల్లో జంతుజాలాన్ని కూడా ఉనికి లేకుండా చేస్తున్నారు. దీంతో ఇప్పటికే అనేక జంతుజాతులు నశించాయి. మనం బతికితే చాలు...మిగతా ఏమయితే ఏమిటన్న ధోరణి ప్రబలింది. ఈ క్రమంలో అడవుల విధ్వంసంతోనే జంతుజాలం నశించింది. ప్రపంచవ్యాప్తంగా విచక్షణారహితంగా అడవుల నరికివేత, అక్రమంగా పులుల వేటలు వంటి కారణాలతో పులి జాతి అంతరించే స్థాయికి చేరడాన్ని గమనించిన ఐరాస ప్రతి ఏట 29 జులై రోజున 'అంతర్జాతీయ పులుల దినం లేదా ఇంటర్నేషనల్ టైగర్ డే' పాటించడం ఆనవాయితీగా మారింది. 2010 నుంచి ఇది అమల్లోకి వచ్చింది. పులులను కాపాడుకోవడం, వాటి ఆవాసాలను సంరక్షించుకోవడం, అక్రమ వేటలను మానుకోవడం, జీవ వైవిధ్యాన్ని కాపాడే ప్రాధాన్యాన్ని వివరించడం, టైగర్ ప్రాజెక్టులకు ఆర్థిక సహాయం చేయడం, టైగర్ రిజర్వులను నియంత్రించడం లాంటి అంశాల్లో సామాన్య జనాలకు అవగాహన కల్పించడానికి ఈ వేదికలను ఉపయోగించుకోవాలి. పిల్లుల జాతిలో అతి పెద్ద జంతువుగా పులికి పేరుంది. 2025 అంతర్జాతీయపులుల దినం ఇతివృత్తంగా మానవులు, పులులు సామరస్యంగా సహజీవనం చేయడం అనే అంశాన్ని తీసుకొని పులుల సంరక్షణ బాధ్యతలను వివరించడం జరుగుతుంది. ఇటీవల ఆదిలాబాద్ కవ్వాల్ రక్షణకు జీవో 49ని తెలంగాణ ప్రభుత్వం తీసుకుని వచ్చింది. కానీ అందరూ ఒక్కటై దానిని అమలు చేయకుండా పక్కన పెట్టేయించారు. ఇది అమలు చేయడం ద్వారా పులుల సంరక్షణకు అండంగా ఉంటుంది. కానీ గిరిజనుల జీవనానికి ఇది అడ్డంకిగా మారిందన్న ఆందోళనతో పులుల రిజర్వ్ ఫారెస్ట్ రోణ పక్కకు పోయింది. నిజానికి ఇది ప్రజల్లో అవగాహన లేమి కారణంగా జరుగుతున్నదని వేరుగా చెప్పాల్సిన పనిలేదు. జీవవైవిధ్యం కాపాడటంలో పులులదే కీలక పాత్ర. వాటికి తెలియకుండానే అడవిని రక్షిస్తుంటాయి. మొక్కలను తినే జీవ జాతులను పులులు చంపి తినకపోతే అడవి అనేదే మిగలదు. అంటే...సాధు జంతువులను వేటాడుతూ...పులులు ఎకో సిస్టమ్‌ను బ్యాలెన్స్ చేస్తూ ఉంటాయి. అయితే రానురాను అడవులు ధ్వంసం అవుతుండటం వల్ల వీటి సంఖ్య తగ్గిపోతోంది. అవి మనుగడ సాగించేందుకు అవసరమైన అనుకూల వాతావరణం ఉండటం లేదు. క్రమంగా ఇవి అంతరించి పోయే ప్రమాదముందని గుర్తించిన ప్రపంచ దేశాలు, ఏటా జులై 29న అంతర్జాతీయ పులుల దినోత్సవం జరుపుకుంటున్నారు. ఒక పులి సంచరించే ప్రాంతం చుట్టూ-పక్కల మరో పులి సంచరించదు. 25 నుంచి 30 కిలోమీటర్ల మేర ఒక పులి తన సామ్రాజ్యాన్ని విస్తరిస్తుంది. ఫుడ్ పిరమిడ్‌లో అగ్రస్థానంలో ఉండే పెద్ద పులి నివసించాలంటే ప్రాంతంలో చిన్న, పెద్ద అన్నిరకాల జంతువులుండాలి. మంచి వర్షపాతం ఉండాలి. పచ్చని చెట్లతో కూడిన దట్టమైన అడవి ఉండాలి. అయితే ఈ లెక్కన ఇప్పుడున్న పరిస్థితుల్లో పులులు. మనుగడ సాగించాలంటే...ఒక్కో పులికి 25 వేల ఎకరాల అడవిని కాపాడుకోవాల్సి ఉంటుందని శాస్త్రవేత్తలు తేల్చిచెప్పారు. పులి తన ప్రాణాలు కాపాడుకోవడానికి నానా తంటాలు పడుతుంది. మూడేళ్ల వయసు రాగానే మగ పులి సొంత సామ్రాజ్యాన్ని ఏర్పాటు- చేసుకునేందుకు ప్రయత్నిస్తుంది. అయితే అడవులు అంతరించడం. అడవుల్లో నీటి కుంటలు లేకపోవడం వల్ల అవి ఊళ్లలోకి రావాల్సి వస్తోంది. నగరాలు పెరగడం, గ్లోబలైజేషన్ ప్రభావంతో రానురాను అడవులు తగ్గిపోతున్నాయి. ప్రస్తుతం 93 శాతం పులులు కేవలం అడవుల నరికివేత వల్ల అంతరించిపోతున్నాయని ఓ అధ్యయనంలో వెల్లడైంది. ప్రస్తుతం కేవలం ఆరు జాతుల పులులు మాత్రమే మనుగడ సాగిస్తున్నాయి. అనేక టైగర్ జాతులు పూర్తిగా అంతరించి పోయాయి. 2014 వరల్డ్ వైల్డ్ ఫండ్ లెక్కల ప్రకారం వందేళ్ల క్రితం సుమారు లక్ష పులులు ఉండేవి. కాని ఇప్పుడు వాటి సంఖ్య చాలా తగ్గిపోయిందని వరల్డ్ వైల్డ్ ఫండ్ ప్రతినిధులు చెబుతున్నారు. పులుల సంఖ్య పెరగడం ద్వారా ఎకో సిస్టమ్ లో మంచి మార్పులు రావడమే కాకుండా, పర్యాటక రంగం కూడా అభివృద్ధి చెందుతుంది. పులులు అంతరించిపోవడానికి వేట, వాతావరణ మార్పులతోపాటు, పులులకు షెల్టర్ లేకపోవడం ముఖ్యమైన కారణాలు. అంతేకాకుండా పులి చర్మం, గోళ్లకు డిమాండ్ ఎక్కువ. చైనీస్ సంప్రదాయ వైద్యంలో పులుల గోళ్లు, పళ్లు,మాంసాలను ఉపయోగిస్తారు. వాటి కోసం ఎక్కువ ధర చెల్లిస్తారు. అందుకే పులుల వేట, స్మగ్లింగ్ కూడా ఎక్కువైంది. దీంతో పులులు మాత్రమే కాదు. ఇతర జీవులు కూడా మెల్లగా అంతరిస్తున్నాయి. కేవలం అడవుల్ని నరకడం వల్లనే దాదాపు 93 శాతం వాటి ఆవాసాల్ని కోల్పోతున్నాయని సర్వేలు వెల్లడిస్తున్నాయి. పులుల్ని, ఇతర జీవరాశులని సంరక్షించుకోవాలంటే.. అడవులు పెంచడం ఒక్కటే మార్గమని అర్థం అవుతోంది. అడవులు పెంచడం ద్వారా జంతువుల సంఖ్య పెరగడమే కాక పర్యావరణ సమతుల్యం కూడా దెబ్బ తినకుండా ఉంటుంది. వాతావరణ మార్పులు కూడా జంతువులు అంతరించ డానికి కారణం కాబట్టి వాతావరణ మార్పులకు కారణమయ్యే ప్లాస్టిక్, కాలుష్యాన్ని కూడా తగ్గించాల్సిన అవసరం ఏర్పడింది. మనదేశంలో పులి జాతీయ జంతువు కాబట్టి కొంతవరకైనా పులుల్ని కాపాడే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పటికైనా మేలుకోకపోతే ఉన్న నాలుగు జాతులు కూడా అంతరించిపోయే ప్రమాదం ఉందని గత కొన్నేళ్ల నుంచి -టైగర్ ట్రాకర్స్ వ్యవస్థను బలపరిచారు. ప్రపంచం మొత్తం మీద ఉన్న పులుల సంఖ్యలో సగానికి పైగా మనదేశంలోనే ఉన్నాయి. పులులను కాపాడుకోవల్సిన అవసరాన్ని మనదేశం ఎప్పుడో గుర్తించింది. 1972లోనే పులిని జాతీయ జంతువుగా ప్రకటించి, తర్వాతి ఏడాది నుంచే ప్రాజెక్ట్ -టైగర్ ను ప్రారంభించింది. పులుల్ని వేటాడే వారికి కఠిన శిక్షలు పడేలా చట్టాలు తెచ్చినా వాటి అంతం ఆగడం లేదు. వాటి సంరక్షణ కోసం భారీగా ఖర్చు చేస్తోంది. దేశంలో 48 పులి అభయారణ్యాలను ఏర్పాటు- చేశారు. పులుల సంరక్షణ గురించి ప్రజల్ని చైతన్యవంతం చేయడం కోసం ఇండియన్ రైల్వే.. టైగర్ ఎక్స్ ప్రెస్ పేరుతో టూరిస్ట్ రైలు సేవలను కూడా ప్రారంభించింది. ఇందులో బాంధవగడ నేషనల్ పార్క్, కన్హా నేషనల్ పార్కులో సఫారీకి తీసుకెళ్తారు.ప్రపంచ పులుల్లో 70 శాతానికి పైగా భారత్‌లోనే ఉండడం విశేషం. నేడు పులుల జనాభా వృద్ధి రేటు- 6.1 శాతంగా నమోదు అవుతున్నది. శతాబ్దం క్రితం ఒక లక్ష వరకు ఉన్న పులులు నేడు కేవలం 5,574 మాత్రమే ఉండడం విచారకరం. పులుల ఆవాసాలైన అడవులను నరికి వేస్తుండటంతో అవి మానవ ఆవాసాల్లోకి రావడం జరుగుతోంది.పులుల్లో చాలా అరుదైన జాతి రాయల్ బెంగాల్ -టైగర్.. దీన్ని పెద్ద పులి అంటారు. ఇది మన దేశం లో తప్ప ఇంకెక్కడా కనిపించదు. బెంగాల్ టైగర్ గాండ్రింపు సుమారు రెండు కిలోమీటర్ల వరకు వినిపిస్తుంది. ఇవి రోజుకు దాదాపు 21 కిలోల మాంసాన్ని తింటాయి. పులులు అడవిలో వాటి సరిహద్దులను అవే ఏర్పాటు- చేసుకుంటాయి. ఆ సరిహద్దులకు లోపల వున్న ప్రాంతమంతా వాటి సామ్రాజ్యమే. ఆ సరిహద్దులు దాటి ఏ ఇతర జంతువులు ప్రవేశించినా వాటికి మరణమే. ప్రతి రెండేళ్లకోసారి ఒక్కో ఆడ పులి రెండు నుంచి నాలుగు పిల్లల్ని పెడుతుంది. పులులు పుట్టిన 18 నెలల నుంచే వేటాడటం మొదలు పెడతాయి. ఇలా పులలను రక్షిస్తేనే అడవులు పెరుగుతాయి. జీవవైవిధ్యం పెరుగుతుందని గుర్తించాలి.

# సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నిషేధించాలి

మొదటిపేజీ తరువాయి..

సమీక్షించారు. విపరీతమైన కాలుష్యంతో ఢిల్లీ, ముంబయి, చెన్నై వంటి నగరాల్లో ప్రజలు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అలాంటి పరిస్థితి హైదరాబాద్ నగరంలో తలెత్తకూడదని అన్నారు. నగరాన్ని కాలుష్య రహితంగా మార్చడంతో పాటు 25 ఏళ్ల అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి గారు సూచించారు. ఆ ప్రణాళికలు రూపొందించడంలో ఆయా మహానగరాల్లో ఎదురవుతున్న సమస్యలను అధ్యయనం చేయాలని పేర్కొన్నారు."నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, అండర్ గ్రౌండ్ కేబులింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ఈ క్రమంలో అన్ని శాఖలు సమగ్ర డీపీఆర్‌లు తయారు చేయాలన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నిషేధించాలని, నిర్మాణ రంగ వ్యర్థాలను సిటీలో ఎక్కడపడితే అక్కడ డంప్ చేయకుండా చూడాలని నిఘా పెట్టాలని చెప్పారు. ఉద్దేశపూర్వకంగా అలా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.హైదరాబాద్ నగరంలో మంచినీటి సరఫరా, మురుగు నీటి పారుదల వ్యవస్థను పూర్తిగా సంస్కరించాలి. ప్రజలకు మెరుగైన సేవలు అందేలా హైదరాబాద్ నగర మంచినీటి సరఫరా, సీవరేజీ బోర్డు ప్రత్యేక శ్రద్ధ వహించాలి. బోర్డు తమకున్న వనరులను ఏవిధంగా సద్వినియోగం చేసుకోవాలనే అంశంపై ప్రత్యేక ప్రణాళిక రూపొంచుకోవాలి.ఓఆర్ఆర్ పరిధిలోని వారసత్వ కట్టడాల సంరక్షణ, వాటిని పర్యాటక ప్రదేశాలుగా తీర్చిదిద్దేలా కులీకుతుబ్ షాహీ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ మార్గదర్శకాలను సవరించి దానిని మరింత బలోపేతం చేయాలి.పాతబస్తీలో మెట్రో పనులకు అవసరమైన నిధులు ఇప్పటికే విడుదల చేసినందున అక్కడ మెట్రో పనులు వేగవంతం చేయాలి. మెట్రో ఇతర ఫేజ్‌ల అనుమతులు, తదితర విషయాల్లో ఏమాత్రం జాప్యాన్ని సహించేది లేదు. కేంద్ర పట్టణాభివృద్ధి శాఖతో సమన్వయం చేసుకుంటూ త్వరగా పనులు పట్టాలెక్కేలా చూడాలి. ప్యారడైజ్ జంక్షన్ నుంచి శామీర్ పేట ఓఆర్ఆర్ వరకు ఎలివేటెడ్ కారిడార్ పనులు వేగవంతం చేయాలి.." అని చెప్పారు.మూసీ రివర్ ఫ్రంట్‌కు సంబంధించి హిమాయత్‌సాగర్ నుంచి గాంధీ సరోవర్ వరకు పనులు వేగవంతం చేయాలని అధికారులను ముఖ్యమంత్రి గారు ఆదేశించారు. ఓఆర్ఆర్ నుంచి మూసీ వైపు వచ్చే క్రమంలో కొత్వాల్‌గూడ జంక్షన్‌లో మూసీ రివర్ ఫ్రంట్‌కు ప్రతీకగా ఇండియా గేట్, గేట్ వే ఆఫ్ ఇండియా, చార్మినార్ లాంటి ప్రత్యేకత కలిగిన ఒక ల్యాండ్ మార్క్‌ను నిర్మించాలని సూచించారు. మూసీపైన బ్రిడ్జి కం బ్యారేజీలకు ప్రణాళికలు రూపొందించాలి.నెహ్రూ జూ పార్క్, మీరాలం ట్యాంక్ అభివృద్ధి పనుల్లో పురోగతిపైనా ముఖ్యమంత్రి గారు సమీక్షించారు. జూ పార్క్, మీరాలం ట్యాంక్ సమీపంలో పర్యాటకులు బస చేసేందుకు వీలుగా అధునాతన వసతులతో టూరిజం ప్లాజా నిర్మించాలని అభిప్రాయపడ్డారు. సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి గారితో పాటు సంబంధిత శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# బుల్లెట్‌కు బుల్లెట్‌తోనే సమాధానం

మొదటిపేజీ తరువాయి..

జేడీ వాన్స్ నాతో ఫోన్‌లో మాట్లాడారు. పాక్ భారీగా దాడి చేయబోతోందని ఆయన హెచ్చరించారు. పాక్ భారీ మూల్యం చెల్లించుకుంటుందని జేడీ వాన్స్‌కు చెప్పా. పాక్‌కు ఎవరు సాయం చేసినా.. చూస్తూ ఊరుకొనేది లేదని చెప్పాం. పాక్ ఎలాంటి దాడి చేసినా మేం చూసుకుంటామని వాన్స్‌కు చెప్పాం. బుల్లెట్‌కు బుల్లెట్‌తోనే సమాధానం చెప్తామని జేడీ వాన్స్‌కు చెప్పాం. పాక్‌కు ఎవరు సహాయం చేసినా.. చూస్తూ ఊరుకునేది లేదని స్పష్టం చేశాం. పాక్‌కు చిరకాలం గుర్తుండి పోయే సమాధానం ఇచ్చాం. పాక్ డీజీఎం అర్ధరాత్రి ఫోన్ చేసి దాడులు ఆపాలని బతిమాలితేనే ఆపరేషన్ సిందూర్ నిలిపివేశామని అన్నారు. ఈ ఆపరేషన్ సందర్భంగా త్రివిధ ధళాలకు సంపూర్ణ స్వేచ్ఛ నిచ్చామని మోదీ తెలిపారు. భారత సైన్యం పాక్‌లో ఉగ్రవాద స్థావరాలను మట్టుబెట్టిందని, ఊహలకు కూడా అందని విధంగా టెర్రరిస్టులను శిక్షించామని, ఆపరేషన్ సిందూర్‌తో ఉగ్రవాదులను మట్టిలోనే కలిపేశామని అన్నారు. ఏప్రిల్ 22న కేవలం 22 నిమిషాల్లో ఆపరేషన్ పూర్తి చేశామన్నారు. మతాల మధ్య చిచ్చు పెట్టేందుకే పహల్గాం దాడులు అన్నారు. ఈ దాడి తర్వాత ఉగ్రవాదులను మట్టిలో కలుపుతామని ప్రతినబూనాం. ద్రోహులకు కలలో కూడా ఊహించని విధంగా శిక్షిస్తామని చెప్పాం. ఉగ్రవాదులకు గట్టి గుణపాఠం చెప్పాలని అఖిలపక్ష భేటీలోనూ చర్చించాం. పాక్ భూభాగంలోకి వెళ్లి ఉగ్రస్థావరాల్ని ధ్వంసం చేశాం. పాక్ ఎయిర్ బేస్‌లు ఇప్పటికీ ఐసీయూలో ఉన్నాయి. అణుబాంబులు బెదిరింపులు చెల్లవని పాక్‌ను హెచ్చరించాం. 193 దేశాల్లో 190 దేశాలు ఆపరేషన్ సిందూర్‌ని సమర్థించాయి. పాక్‌కు కేవలం మూడు దేశాలే అండగా నిలిచాయని అన్నారు. ఆపరేషన్ సిందూర్‌ను కాంగ్రెస్ మాత్రమే తప్పుపడుతోందని,స్వార్థ రాజకీయాల కోసం సైనికుల పరాక్రమాలను తక్కువ చేస్తోంది. తమ స్వార్థ రాజకీయాల కోసం కాంగ్రెస్ నేతలు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మోదీ మండిపడ్డారు.తద్వారా సైన్యం మనోస్థయిర్యాన్ని దెబ్బతీస్తున్నారు. మీడియా హెడ్‌లైన్లలో వచ్చేందుకు కొందరు నేతలు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. కాంగ్రెస్ నేతలు మీడియా హెడ్‌లైన్లలో ఉండొచ్చేమో గానీ.. ప్రజల మనస్సుల్ని గెలవలేరని అన్నారు. పాకిస్థాన్‌ను కాంగ్రెస్ వెనకేసుకురావడం దౌర్భాగ్యం. సర్జికల్ ÷-టసైక్స్ర విషయంలోనూ కాంగ్రెస్ నేతలు ఇలాగే మాట్లాడారు. పైలట్ అభినందన్ పాక్‌కు చిక్కినప్పుడూ ఇలాగే మాట్లాడారు. పాక్ నుంచి అభినందన్‌ను మోదీ ఎలా తెస్తారో చూస్తామన్నారు. మేం ఆయన్ను సురక్షితంగా భారత్‌కు తీసుకొచ్చాం. విపక్షాల తీరు చూసి దేశమంతా నవ్వుకుంటోంది. భారత రక్షణ దళాల శక్తి, సామర్థ్యాలపై పూర్తి విశ్వాసం ఉంది. భారత రక్షణ దళాలకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చాం. నేనెప్పుడూ భారత ప్రజల పక్షమే. భారతీయుల భావనలతో నా స్వరం మిళితం చేసుకొని ముందుకెళ్తున్నా. ఆపరేషన్ సిందూర్ సమయంలో నాపై నమ్మకం ఉంచినందుకు దేశ ప్రజలకు రుణపడి ఉన్నానని మోదీ అన్నారు. పాకిస్థాన్ మళ్లీ ఎలాంటి కుయుక్తులు చేసినా ఆపరేషన్ సిందూర్ కొనసాగుతుందని స్పష్టం చేశారు. పాక్ ఎలాంటి దుశ్చర్యలకు పాల్పడినా దీటుగా బదులిస్తాంఅని ప్రధాని మోదీ హెచ్చరించారు. పహల్గాం దాడి ఉగ్రవాదులను సైతం మట్టు-బెట్టామన్నారు. ఆపరేషన్ మహాదేవ్ చేపట్టి ఉగ్రవాదుల్ని ఏరివేస్తున్నట్లు- చెప్పారు.

## అఖిలపక్షంకన్నా ఎన్నికల ప్రచారమే ముఖ్యమా?

మొదటిపేజీ తరువాయి..

ఖర్గే చేసిన వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.దీంతో నడ్డా చర్యలను తీవ్రంగా తప్పుపట్టిన విపక్షాలు క్షమాపణ చెప్పాలంటూ బల్లలు చరుస్తూ ఆందోళన చేపట్టాయి. అనంతరం ఖర్గే కూడా మాట్లాడుతూ.. ఎన్డీయే ప్రభుత్వంలో తాను గౌరవించే మంత్రుల్లో నడ్డా కూడా ఒకరని, అయినప్పటికీ తనపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం శోచనీయమన్నారు. వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండు చేశారు. వెంటనే కేంద్ర మంత్రి నడ్డా స్పందిస్తూ.. ఇప్పటికే తన మాటలు వెనక్కి తీసుకున్నానని, క్షమాపణ కూడా చెప్పానని అన్నారు. నరేంద్ర మోదీ ప్రపంచంలోనే అత్యంత ఆదరణ ఉన్న నాయకుడు. అందుకు భాజపానే కాదు దేశం మొత్తం గర్విస్తోందని కేంద్ర మంత్రి నడ్డా పేర్కొన్నారు. ఖర్గే మాత్రం ఆయన స్థాయిని పట్టించుకోకుండా అభ్యంతరకరంగా మాట్లాడారని విమర్శించారు. కాంగ్రెస్ అధ్యక్షుడికి సుదీర్ఘ అనుభవం ఉన్నప్పటికీ తన పరిధిని దాటి ప్రధానిపై వ్యాఖ్యలు చేశారని ఆరోపించారు. అవి ఆయన స్థాయికి తగినట్లు- లేవని, వాటిని రికార్డుల నుంచి తొలగించాల్సిన అవసరం ఉందని జేపీ నడ్డా పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్, పహల్గాం ఉగ్రదాడిపై ఉభయసభల్లో చర్చ జరుగుతుండగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సభలో లేకపోవడాన్ని కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే తప్పుపట్టారు. తామంతా అఖిల పక్ష సమావేశంలో పాల్గొంటే ఆయన బీహార్‌లో రాజకీయ ర్యాలీలో పాల్గొన్నారని అన్నారు. ఇంతటి క్లిష్ట సమయంలో ఎన్నికల ప్రచారానికి వెళ్లడం అవసరమా అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ప్రభుత్వ రంగ సంస్థలు ఏర్పాటయ్యాయ్యాయని ఖర్గే తెలిపారు. తమరు ప్రభుత్వ రంగ కార్ఖానాలు కాదు.. అబద్ధపు కార్ఖానాలు ఏర్పాటు- చేశారని అన్నారు. కీలకమైన అంశంపై పార్లమెంటు లో చర్చ జరుగుతుంటే ప్రధాని నరేంద్రమోదీ సభలో లేరని, కీలకమైన చర్చను వదిలేసి బిహార్ ఎన్నికల ప్రచారానికి వెళ్లారని విమర్శించారు. పహల్గాం ఉగ్రదాడి ఈ ఏడాది ఏప్రిల్ నెలలో జరిగిందని తెలియజేశారు. పార్లమెంటుకు రాకుండా ఎన్నికల ప్రచారానికి వెళ్లడమే దేశభక్తి అవుతుందా? అని ప్రశ్నించారు. పార్లమెంటు- సమావేశాలు నిర్వహించాలని అడిగితే మోడీ స్పందించలేదని, ఘటన జరిగిన 3 నెలల తర్వాత పార్లమెంటులో చర్చ పెట్టారని మండిపడ్డారు. విపక్షాలు పాకిస్థాన్ కు మద్దతు ఇస్తున్నాయని అసత్య ఆరోపణలు చేస్తున్నారని, అసత్యాలతో ఎక్కువకాలం ప్రజలను మభ్య పెట్టలేరని అన్నారు. తాము ఎప్పుడూ పాకిస్థాన్ కు మద్దతు ఇవ్వలేదని, ఇవ్వబోము అని చెప్పారు. కాంగ్రెస్ దేశాన్ని నిర్మించిన పార్టీ.. కాంగ్రెస్ కు చాలా చరిత్ర ఉందని కొనియాడారు. పహల్గాం ఘటనతో సంబంధం లేని అంశాలను లేవనెత్తుతున్నారని, పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని పోషిస్తోందని ధ్వజమెత్తారు. తాము మొదట నుంచి చెబుతున్నామని, ఉగ్రవాద సమస్య బిజెపి హయాంలో మూడింతలు అయ్యిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉగ్రవాదాల మూలాలు దెబ్బతీస్తున్నట్లు- కేంద్ర హోం మంత్రి అమిత్ షా జమ్మూకశ్మీర్ పర్యటనలో చెప్పారని అన్నారు. పాక్ ఉగ్రవాదులు పహల్గాం వరకు ఎలా వచ్చారని, పహల్గాం దాడికి 3 రోజుల ముందు ప్రధాని జమ్మూ పర్యటన రద్దు చేసుకున్నారని ఎద్దేవ చేశారు. ప్రధాని పర్యటన రద్దు చేసుకుంటారని.. పర్యాటకులను ఎలా అనుమతించారని నిలదీశారు. పహల్గాం దాడి కచ్చితంగా భద్రతా వైఫల్యమని జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ అన్నారని మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు. అన్నీ తన ఘనతగా చెప్పుకునే జవాబుదారీ మోడీ.. పహల్గాం ఘటనకు ఎందుకు బాధ్యత వహించరు? అని మల్లికార్జున ఖర్గే ప్రశ్నించారు. సైనికులు సాధించిన విజయాన్ని కూడా రాజకీయం చేయడం తగదని.. ఆపరేషన్ సిందూర్ లో భారత విజయంపై కాంగ్రెస్ కూడా విజయోత్సవ ర్యాలీలు నిర్వహించిందని మల్లికార్జున ఖర్గే స్పష్టం చేశారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో మన సైనికుల చేతులు కట్టేశారని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. సాయుధ దళాలకు మద్దతుగా నిలిచే విషయంలో ప్రభుత్వానికి రాజకీయ సంకల్పం కొరవడిందని విమర్శించారు. తాము యుద్ధం కోరుకోవడం లేదని పాకిస్థాన్‌కు భారత ప్రభుత్వమే తెలియజేసిందన్నారు. 'ఆపరేషన్ సిందూర్ 'పై చర్చ సందర్భంగా లోక్‌సభలో రాహుల్ ప్రసంగిస్తూ.. పహల్గాం ఉగ్రదాడిని పాకిస్థాన్ కుట్రపన్నిన క్రూరమైన ఘటనగా పేర్కొన్నారు. సాయుధ దళాలను ఉపయోగించాలనుకుంటే.. బలమైన రాజకీయ సంకల్పం ఉండాలి. వారికి పూర్తి స్వేచ్ఛ ఇవ్వాలి. కానీ.. ఆపరేషన్ సిందూర్ విషయంలో మన సైనికుల చేతులు కట్టేశారు. ఈ ఆపరేషన్‌కు సంబంధించిన సున్నితమైన వివరాలను దాయాదికి వెల్లడించారు. అర్ధరాత్రి 1.05 గంటలకు ఆపరేషన్ ప్రారంభమైందని.. 1.35కు పాకిస్థాన్‌కు ఫోన్ చేసి సైనికేతర లక్ష్యాలను ఛేదించామని రాజ్‌నాథ్ సింగ్ తెలిపారన్నారు. ఉద్రిక్తతలు పెంచే ఆలోచన లేదని దాయాదితో చెప్పామన్నారు. అంటే.. పాక్‌తో యుద్ధం చేసే ఆలోచన లేదని ఆయన చెప్పకనే చెప్పారని రాహుల్ గాంధీ విమర్శించారు.పాక్ విజ్ఞప్తి మేరకు యుద్ధాన్ని ఆపామని ప్రభుత్వం చెబుతోంది. మరోవైపు.. భారత్-పాక్ యుద్ధాన్ని తానే ఆపానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇప్పటివరకు 29 సార్లు చెప్పుకొన్నారు. ఇందిరా గాంధీలా ధైర్యం ఉంటే.. ట్రంప్ 'అబద్ధాలకోరు' అని, భారత్ యుద్ధవిమానాలకు ఎటువంటి నష్టం వాటిల్లలేదని ప్రధాని మోదీ లోక్‌సభలో ప్రకటించాలని రాహుల్ డిమాండ్ చేశారు. 'ఆపరేషన్ సిందూర్'కు ముందు అన్ని పార్టీలు ఏకతాటిపై నిలిచాయని, తాను పహల్గాం దాడి బాధిత కుటుంబాలను పరామర్శించినట్లు- తెలిపారు. పహల్గాం ఉగ్రదాడి అమానుషమని, ఈ దాడి అనంతరం చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌కు ప్రతిపక్షాలు ముక్తకంఠంతో ప్రభుత్వానికి మద్దుతు తెలిపాయని, ఇందుకు తాము గర్విస్తున్నామని రాహుల్ గాంధీ అన్నారు.హహల్గాం ఉగ్రదాడిలో పర్యాటకులను అత్యంత కిరాతకంగా కాల్చి చంపారని రాహుల్ అన్నారు. ఉగ్రదాడిలో పిల్లలు, యువకులు, వృద్ధులు చనిపోయారని, భార్య కళ్ల ముందే భర్తను కాల్చి చంపేశారని ఆవేదన వ్యక్తం చేసారు. విపక్షాలుగా దేశ భద్రత విషయంలో తాము ప్రభుత్వానికి అండగా నిలిచామని, ఆపరేషన్ సిందూర్‌కు ముక్తకంఠంతో మద్దతు తెలిపామని చెప్పారు.

## బిసి రిజర్వేషన్ల కోసం 72 గంటల నిరాహార దీక్ష

హైదరాబాద్,జూలై29(ప్రజాజ్యోతి): బీసీ రిజర్వేషన్ల సాధన కోసం తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఆగస్టు 4, 5, 6 తేదీల్లో తాను 72 గంటల పాటు నిరాహార దీక్ష చేయబోతున్నానని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మంగళవారం ప్రకటించారు. ప్రభుత్వ అనుమతి కోరి దీక్షకు దిగుతానని ఒక వేళ అనుమతి ఇవ్వకపోతే ఎక్కడ కూర్చుంటే అక్కడే నిరాహార దీక్షకు దిగుతానని హెచ్చరించారు. ఉమ్మడి రాష్ట్రంలో అంబేద్కర్ విగ్రహ సాధన కోసం తాను 72 గంటలు దీక్ష చేస్తే నాటి కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వం దిగివచ్చిందని గుర్తు చేశారు. మంగళవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో కవిత మీడియాతో మాట్లాడుతూ .... 2018 పంచాయతీ రాజ్ సవరణ చట్టాన్ని సవరణ చేస్తూ తెలంగాణ జాగృతి చేసిన డిమాండ్ తోనే రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ చేసిందని చెప్పారు. తమిళనాడులో గవర్నర్ జాప్యం చేస్తే కోర్టుకు వెళ్లి తీర్పు తెచ్చుకున్నారని మరి తెలంగాణ ప్రభుత్వం గవర్నర్ వద్ద పెండింగ్ అంశంపై కోర్టుకు ఎందుకు వెళ్లడం లేదని ప్రశ్నించారు. గవర్నర్, రాష్ట్రపతి వద్ద ఉన్న పెండింగ్ బిల్లులపై తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్తే సానుకూల తీర్పు వచ్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే కోర్టులో కేసు వేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్, బీజేపీకి ఉన్న ఒప్పందం కారణంగానే రేవంత్ రెడ్డి ప్రభుత్వం కోర్టుకు వెళ్లడం లేదని కవిత ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలన్నా రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టులో కేసు వేయాలన్నారు. తాము ఢిల్లీలో చేసే ధర్నాకు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు రావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అంటు-న్నారు... ఇదేమైనా సత్రం భోజనమా ? అని ప్రశ్నించారు.

# యూరియాపై ప్రభుత్వం తప్పుడు లెక్కలు

మొదటిపేజీ తరువాయి..

ఉందని చెప్పుకొచ్చారు. రబీ సీజన్‌లో 9 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉందని... కానీ తెలంగాణలో 12.5 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని స్పష్టం చేశారు. ఇప్పుడు యూరియా లేదని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారని.. రబీలో అదనంగా ఉన్న యూరియా ఇప్పుడు ఎందుకు లేకుండా పోయిందని.. ఎందుకు కొరత వచ్చిందో రేవంత్ ప్రభుత్వం పరిశీలించుకోవాలని సూచించారు. యూరియా విషయంలో మంత్రి తుమ్మల నాగేశ్వరావుకి రామచంద్ర రావు సవాల్ విసిరారు. ఆర్టీఏ చట్టం ద్వారా వివరాలు సేకరిద్దాం అని, తనది తప్పైతే రాజీనామా చేస్తానంటూ సవాల్ చేశారు. యూరియా సరఫరా విషయంలో ఆర్టీఏ చట్టం ద్వారా వివరాలు తీసుకోవచ్చని, అందులో తాము చెప్పేది అబద్ధమైతే తాను రాజీనామాకు సిద్ధమని.. మరి తుమ్మల రాజీనామా చేస్తాడో చూడాలని రామచంద్ర రావు అన్నారు. మంగళవారం ఖమ్మం జిల్లాలో రామచంద్రరావు పర్యటించారు. ఖమ్మం నగరంలో రామచంద్రరావు రోడ్ షో నిర్వహించారు. నగరంలోని సప్తపది ఫంక్షన్ హాల్‌లో బీజేపీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రామచంద్రరావు మాట్లాడారు.ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నారని.. అభివృద్ధి మాత్రం లేదని రామచంద్రరావు ఆరోపించారు. కేంద్రప్రభుత్వం ఇచ్చే నిధులతో ఖమ్మం జిల్లాలో కోట్లాది రూపాయల అభివృద్ధి జరుగుతోందని ఉద్ఘాటించారు. ఖమ్మం జిల్లాలో రాబోయే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. రాబోయే ఏ ఎన్నికలైనా బీజేపీ అభ్యర్థులదే విజయమని జోస్యం చెప్పారు. ఖమ్మం జిల్లా కమ్యూనిస్టుల గడ్డ కాదని.. ఇకపై బీజేపీ అడ్డా కాబోతోందని ఉద్ఘాటించారు. ఖమ్మం జిల్లాలో చాలామంది కమ్యూనిస్టులు తనకు టచ్‌లో ఉన్నారని తెలిపారు. కమ్యూనిస్టులు బీజేపీలోకి రావాలని స్వాగతం పలికారు.

# నిమిష ప్రియ ఉరిశిక్ష రద్దు కాలేదు

మొదటిపేజీ తరువాయి..

మంగళవారం వెల్లడించాయి. నిమిష ఉరిశిక్షను రద్దు చేస్తూ యెమెన్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందంటూ భారత గ్రాండ్ ముఫ్తీ, సున్నీ మత ప్రబోధకుడు కాంతపురం ఏపీ అబూబకర్ ముస్లియార్ కార్యాలయం సోమవారం రాత్రి ప్రకటించింది. అక్కడ జరిగిన ఉన్నత స్థాయి భేటీలో ఉరిశిక్షణ రద్దు నిర్ణయం తీసుకున్నట్లు- తెలిపింది. దీనిపై భారత విదేశాంగ శాఖ వర్గాలు తాజాగా స్పందించాయి. నిమిష మరణశిక్ష రద్దు చేశారంటూ కొంత మంది వ్యక్తులు నుంచి వచ్చిన సమాచారం అవాస్తవమని వెల్లడించాయి. ఈ విషయంపై తమకు యెమెన్ నుంచి ఇప్పటి వరకూ ఎలాంటి అధికారిక సమాచారం రాలేదని పేర్కొన్నాయి.యెమెన్ జాతీయుడు మహద్ హత్యకేసులో నిమిష ప్రియకు మరణశిక్ష పడిన విషయం తెలిసిందే. మహద్‌తో కలిసి ఆమె వ్యాపారం చేసింది. అయితే ఇద్దరి మధ్య విభేదాలు రావడంతో ఆమె తన పాస్‌పోర్టు కోసం అడిగింది. కానీ పాస్‌పోర్టు ఇచ్చేందుకు మహద్ నిరాకరించడంతో అతడికి మత్తుమందు ఇచ్చి తీసుకునేందుకు నిమిష ప్రయత్నించింది. అయితే డోస్ ఎక్కువ కావడంతో మహద్ మరణించాడు.దాంతో యెమెన్ పోలీసులు నిమిషను హత్య కేసులో అరెస్ట్ చేశారు. ఆమె ముందుగా స్థానిక కోర్టు మరణశక్ష విధించింది. ఆ శిక్షను టాప్ కోర్టు సమర్థించింది. దాంతో ఈ నెల 16న నిమిషకు ఉరిశిక్ష అమలు చేయనున్నట్లు- ప్రకటించారు. నిమిషకు శిక్ష తప్పించేందుకు చివరి నిమిషం వరకు ప్రయత్నించిన భారత ప్రభుత్వం.. ఇక తాను చేసేదేమీ లేదని చేతులెత్తేసింది. జూలై 16న అమలు చేయాల్సిన మరణశిక్ష చివరి నిమిషంలో వాయిదా పడింది.

# అరుణాచల్‌లో ఆక్రమణలు అబద్ధం

మొదటిపేజీ తరువాయి..

పరిస్థితి అని మంగళవారం లోక్‌సభకు వెల్లడించారు. రికార్డులను సరిచేయడం ఎంతోముఖ్యమని ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. నా సొంతరాష్ట్రంలోకి చైనా ప్రవేశించి, ఆక్రమణలకు పాల్పడిందని ఎస్పీ చీఫ్ అఖిలేశ్ యాదవ్ అన్నారు. దీనిపై స్పష్టత ఇవ్వడం ముఖ్యమని నేను భావించాను. అరుణాచల్‌ప్రదేశ్‌లో ప్రస్తుతం చైనా అధీనంలో ఉన్న ప్రాంతం 1962 యుద్ధానికి ముందు లేదా ఆ సమయంలో ఆక్రమించారు. ఆ తర్వాత అలాంటి పరిస్థితి తలెత్తలేదు' అని వెల్లడించారు. వాస్తవాధీన రే(ఎల్‌ఏసీ) వెంబడి భారత్ భూభాగాన్ని చైనా ఆక్రమించిందని గతంలో పలు కథనాలు వెలువడ్డాయి. అరుణాచల్‌ప్రదేశ్ (ఆసషశ-రశ సశ।ర) లోని పలు ప్రాంతాల పేర్లను మార్చడానికి డ్రాగన్ యత్నించింది. దానిని పలుమార్లు భారత్ తిరస్కరించింది కూడా. అరుణాచల్‌ప్రదేశ్ భారత్‌లో అంతర్భాగమని.. అది విడదీయరాని భాగమని.. పేర్లు మార్చినంత మాత్రాన ఈ వాస్తవాన్ని మార్చలేరని స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. ఇదిలా ఉంటే.. ఇక గత ఏడాది ఈ ఆసియా దేశాల మధ్య గస్తీ దోస్తీ కుదిరింది. ఇరు దేశాల సైనికులు 2020లో గస్తీ నిర్వహించిన పెట్రోలింగ్ పాయింట్లకు ఇక స్వేచ్ఛగా వెళ్లొచ్చు. గల్వాన్ ఘర్షణ తర్వాత దెబ్బతిన్న సంబంధాలు.. ఆ ఒప్పందం తర్వాత కాస్త మెరుగయ్యాయి.

## రాష్ట్ర పౌరసరఫరాల శాఖలో
# భారీ స్కాం

మొదటిపేజీ తరువాయి..

తమ నేతలు కెటిఆర్, హరీశ్‌రావు లేవనెత్తినప్పటికీ ప్రభుత్వం నుంచి స్పందన రాలేదని అన్నారు. దీనిపై హైకోర్టును కూడా ఆశ్రయించామని తెలిపారు. రైస్ మిల్లర్ల నుంచి బిడ్డర్లు ధాన్యం టన్నుకు రూ.2230 అదనంగా వసూలు చేసి కాంగ్రెస్ పెద్దలకు పంపించారని ఆరోపించారు. అక్రమంగా డబ్బులు చేరిన 187 ఖాతాల వివరాలను సేకరించామని తెలిపారు. ఇందులో మనీలాండరింగ్ జరిగిందని పేర్కొన్నారు. తాము సేకరించిన ఆధారాలతో ఇడికి ఫిర్యాదు చేశామని చెప్పారు. ఇడితో పాటు-సిబిఐ, డైరెక్టరేట్ ఆఫ్ ఇం-టె-లిజెన్స్‌కు కూడా ఫిర్యాదు చేస్తున్నామని తెలిపారు. మొత్తం 700 పేజీలకు పైగా బుక్‌లెట్ తయారుచేసి దర్యాప్తు సంస్థలకు పంపిస్తున్నట్లు- వెల్లడించారు. ఈ కుంభకోణంలో తప్పకుండా దోషులకు శిక్ష పడుతుందని .. ఎవ్వరూ తప్పించుకోలేరని ఆశాభావం వ్యక్తం చేశారు. పౌరసరఫరాల శాఖలో జరిగిన ఈ కుంభకోణంపై బిజెపి స్పందించకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోందని అన్నారు. ఈ దోపిడీని బయటపెట్టామని అన్నారు. రూ.423 కోట్లు- వివిధ బ్యాంకు ఖాతాల్లోకి బదిలీ అయ్యాయని చెప్పారు. ఎన్నిసార్లు కౌంటర్ దాఖలు చేయాలని హైకోర్టు అడిగినప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడమే ఈ కుంభకోణం జరిగిందని అనడానికి రుజువని అన్నారు. ఈ అవినీతి ఇంకా కొనసాగుతూనే ఉందని తెలిపారు. ధాన్యం కొనుగోలు టెండర్లలో మొదటి నుంచి అవకతవకలు జరిగాయని మాజీ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. ప్రభుత్వ ఖజానాల్లోకి రావాల్సిన డబ్బులు ప్రైవేటు-వ్యక్తుల ఖాతాల్లోకి వెళ్లాయని ఆరోపించారు. ఈ స్కాంపై పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదని తెలిపారు. ఈ కుంభకోణంపై ఎసిబి ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. దర్యాప్తు సంస్థల మీద తమకు విశ్వాసం ఉందని, అందుకే రాష్ట్రంతో పాటు కేంద్రంలో దర్యాప్తు సంస్థలకు ఈ కుంభకోణంపై ఫిర్యాదు చేస్తున్నామని పేర్కొన్నారు.

**డాక్యుమెంటు పోయినది**

నేను అనగా బండమీడి మాధవి భర్త మల్లేష్, 1-49, పుప్పాలగూడ, గండిపేట మండలం, రంగారెడ్డి. నేను పుప్పాలగూడ నుండి మెయినాబాద్ మున్సిపాలిటీలో హిమాయత్‌నగర్ రెవిన్యూలోని నూతన గృహానికి మారే క్రమంలో డాక్యుమెంట్ నెం. 11759/2019 గల డాక్యుమెంట్ పోయినది. దొరికిన వారు ఈ క్రింది అడ్రస్‌కు తెలుపగలరు.

సెల్ నెం.: 9849215168

# 20 వేల మొక్కలు నాటి అరుదైన మైలురాయిని దాటిన సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్

- పర్యావరణహిత చర్యలకు పలు అవార్డులు అందుకున్న సింగరేణి ఛైర్మన్
- కార్మికులు, అధికారులు, యూనియన్ నాయకుల ప్రజాప్రతినిధుల నుండి ప్రశంసల జల్లు
- విశ్వగురు ఫౌండేషన్ ద్వారా వరల్డ్ రికార్డు నమోదు








**రామకృష్ణాపూర్, జూలై 29(ప్రజాజ్యోతి) :** సింగరేణి సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ తాను ఆరేళ్ల క్రితం చేపట్టిన మొక్కలు నాటే కార్యక్రమం కొనసాగింపుగా మంగళవారం నాడు తన పుట్టినరోజు సందర్భంగా మరో 225 మొక్కలు నాటి తానొక్కరే 20 వేల మొక్కలను నాటిన అరుదైన మైలురాయిని అధిగమించి ప్రపంచ రికార్డు సృష్టించారు. కొత్త గూడెం ఏరియాలో జీకే ఓపెన్ కాస్ట్‌కు సమీపంలో మంగళవారం (29 జులై 2025న) ఆయన ఏక బిగిన 225 మొక్కలను స్వయంగా నాటి నీరు పోశారు. పర్యావరణకు మేలు చేసే ఈ అరుదైన సందర్భాన్ని ప్రముఖ అంతర్జాతీయ సంస్థ అయిన విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ ప్రతినిధులు వీక్షించారు. అనంతరం జరిగిన సభా వేదిక పైన ఎన్.బలరామ్ కు సర్టిఫికెట్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ పత్రాన్ని అందజేశారు. పర్యావరణ హితం కోరి 20 వేల మొక్కలను స్వయంగా నాటి వాటిని మినీ వనాలుగా పెంచడం ప్రపంచంలోనే ఒక అరుదైన రికార్డుగా భావిస్తూ ఈ వరల్డ్ రికార్డ్స్ పత్రాన్ని అందజేస్తున్నట్లు విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ మేనేజింగ్ డైరెక్టర్ సత్య ఓలు రాంబాబు పేర్కొన్నారు. సివిల్ సర్వీసెస్ అధికారుల్లో ఇలాంటి ఘనతను దక్కించుకున్నది బలరామ్ అని కొనియాడారు..ఈ సందర్భంగా ఛైర్మన్ ఎన్.బలరామ్ మాట్లాడుతూ చిన్నతనం నుంచి తనకు మొక్కలు నాటడంపై ఎక్కువ ఆసక్తి ఉండేదని, సింగరేణికి వచ్చాక ఒక రెండు ఎకరాల స్థలంలో మొక్కలు నాటాలని మొదట అనుకున్నప్పటికీ, ఆ తరువాత సంస్థ చేపట్టిన పర్యావరణ కార్యక్రమాలను స్ఫూర్తిగా తీసుకొని సింగరేణిలోని అన్ని ఏరియాల్లోనూ తాను మొక్కలు నాటానని, 35 ప్రదేశాలలో తాను పెద్ద మొత్తంలో నాటిన మొక్కలు మినీ అడవులుగా రూపుదిద్దుకోవడం, అందులో పశుపక్షాదులు చేరడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ క్రమంలో తాను ఈరోజు చేరుకున్న 20వేల మొక్కల అరుదైన రికార్డును తన తల్లిదండ్రులకు, సింగరేణి కార్మికులకు అంకితం చేస్తున్నట్లు ప్రకటించారు. పర్యావరణం ప్రమాదంలో పడిన నేపథ్యంలో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, వాటిని పెంచాలని, అది బాధ్యతగా స్వీకరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వాక్ ఫర్ వాటర్ సంస్థ హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ పర్యావరణహిత స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ.. సింగరేణి సంస్థ ఛైర్మన్ ఎన్.బలరామ్ పెద్ద ఎత్తున మొక్కలు నాటడంతో పాటు సింగరేణి వ్యాప్తంగా భూగర్భ జలాలకు పెంపుదలకు చేపట్టిన నీటి బిందువు జలసింధువు కార్యక్రమంలో 62 చెరువులు నిర్మించడం కూడా ఒక గొప్ప పర్యావరణహిత చర్యగా ప్రశంసలు కురిపించారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు డి.సత్యనారాయణ రావు, ఎల్వీ సూర్యనారాయణ, కె.వెంకటేశ్వర్లు, గౌతమ్ పొట్రు, జనరల్ మేనేజర్ కో-ఆర్డినేషన్ ఎస్డీఎం సుభాని, కొత్తగూడెం జీఎం షాలెం రాజు, జీఎం(ఎన్విరాన్మెంట్) సైదులు, గుర్తింపు సంఘం నాయకులు జక్కుల గట్టయ్య, ప్రాతినిధ్య సంఘం నాయకులు ఎండీ రజాక్, అధికారుల సంఘం నాయకులు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.


**అసాధారణం..అనితర సాధ్యం ఎన్.బలరామ్ వృక్ష మహా యజ్ఞం :** మహబూబ్ నగర్ జిల్లాలో ఒక మారుమూల తిరుమల గిరి గ్రామంలో జన్మించి, చిన్నతనం నుంచి పేదరికంలో అనేక కష్టాలను ఎదుర్కొని పై స్థాయికి ఎదిగిన ఎన్.బలరామ్ పర్యావరణ పట్ల తనకు గల అభిమానంతో మొక్కలు నాటడాన్ని ఒక ఇష్టమైన కార్యక్రమంగా చేపట్టారు. 2019 జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా 108 మొక్కలను కొత్తగూడెం బంగ్లోస్ ఏరియాలో నాటి తన వృక్షమహా యజ్ఞాన్ని ప్రారంభించారు. అనంతరం సింగరేణిలోని మొత్తం 12 ఏరియాల్లో 56 ప్రదేశాలలో ఆయన విస్తృతంగా మొక్కలు నాటారు. సంస్థలో ఉన్నతాధికారిగా ఉంటూ, తన విధులలో తలమునకలై ఉన్నప్పటికీ పర్యావరణ పట్ల ప్రేమతో ఆయన మొక్కలు నాటడానికి సమయాన్ని కేటాయిస్తూ ప్రతి పర్యావరణ దినోత్సవం, పండుగలు, ముఖ్యమైన దినాలలో ఆయన మొక్కలు నాటారు. ప్రతి చోటా కనీసం 50 మొక్కలు నుండి గరిష్టంగా 1,250 మొక్కలను తాను ఒక్కడే ఏక దిగిన నాటుతుండేవారు. మొక్కలు నాటే సందర్భంలో ఆయన ఇతరుల సహకారం తీసుకునేవారు కాదు. సాధారణంగా ఉన్నత స్థాయి అధికారులు మూడు నాలుగు మొక్కలు నాటి అనంతరం సందేశాలు ఇచ్చి వెళ్లిపోవడం మనం గమనిస్తాం. కానీ ఎన్.బలరామ్ అన్ని మొక్కలు తానే నాటడం ఒక అరుదైన విశేషం. రామగుండం-3 ఏరియాలోని ఓపెన్ కాస్ట్ బర్డన్ డంపు పై 2019 సెప్టెంబర్ 15 న 1,251 మొక్కలను తాను ఒక్కడే నాటి రికార్డు సృష్టించారు. శ్రీరాంపూర్ ఓపెన్ కాస్ట్ గని బర్డన్ డంపు పై 1,237 మొక్కలను నాటి హై రేంజ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ వారి ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. శ్రీరాంపూర్ గీతా మందిర్ సమీపంలో 1,006 మొక్కలు, భూపాలపల్లిలో ఓల్డ్ నర్సరీ వద్ద 600 మొక్కలు థౌసండ్ క్వార్టర్స్ ఎదురుగా 626 మొక్కలు, మణుగూరు ఓపెన్ కాస్ట్ కు సమీపంలో 440 మొక్కలు ఇలా ప్రతి ఏరియాలో మొక్కలు నాటి వనాలను సృష్టించారు. ఆయన నాడు నాటిన మొక్కలు నేడు చిన్నపాటి అడవులుగా పెరుగుతూ పశుపక్షాదులు ఆకర్షిస్తున్నాయి. తన స్వగ్రామమైన తిరుమలగిరిలో కూడా 416 మొక్కల్ని ఆయన నాటారు. ఆదిలాబాద్ దుర్గ కాలనీలో, న్యూఢిల్లీలోని ఒక పార్కులో, ఒడిశా రాష్ట్రంలోని నైనీ బొగ్గు బ్లాక్ వద్ద, ఆస్ట్రేలియాలో ఇంకా ఇతర ప్రాంతాల్లో కూడా ఆయన మొక్కలు నాటడం జరిగింది.

**జియో ట్యాగింగ్ ద్వారా మొక్కల పెరుగుదల పర్యవేక్షణ :** ఎన్.బలరామ్ తాను మొక్కలు నాటిన 40కి పైగా ప్రదేశాలకు జియో ట్యాగింగ్ చేయడం మరో గొప్ప విశేషం. కేవలం మొక్కలు నాటి వదిలివేయడం కాకుండా తాను మొక్కలు నాటిన ప్రదేశాలను జియో జియో ట్యాగింగ్ చేయడం ద్వారా నిత్యం ఆ మొక్కలు ఏ విధంగా పెరుగుతున్నాయి అనేది ఎన్.బలరామ్ నిత్యం పర్యవేక్షిస్తుంటారు. చనిపోయిన మొక్కలు స్థానంలో కొత్త వాటిని నాటడం వల్ల ఆయన నాటిక మొక్కలు 90శాతం పాదుకొని నేడు వృక్షాలుగా ఎదుగుతున్నాయి. తన మొక్కలు నాటే కార్యక్రమాన్ని 20వేల వద్ద ముగించడం లేదని ఇకపై కూడా మొక్కలు నాటే కార్యక్రమం కొనసాగిస్తూనే ఉంటానని, ప్రతి ఒక్కరూ ఇదే తరహాలో మొక్కలు నాటుతూ పర్యావరణ. పెంపుదలకు కృషి చేయాలని బలరామ్ పిలుపునిచ్చారు.

**రాష్ట్ర మంత్రులు కోమటి రెడ్డి, కొండా సురేఖ, సీతక్క అభినందనలు :** సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ స్వయంగా 20 వేల మొక్కలు నాటి ప్రపంచ రికార్డును సృష్టించడంపై రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, కొండా సురేఖ, సీతక్క సోషల్ మీడియా వేదికగా అభినందనలు తెలిపారు. పర్యావరణ పరిరక్షణ నాయకత్వానికి గొప్ప ఉదాహరణ, అర్థవంతమైన కార్యాచరణ ద్వారా ప్రతీ ఒక్కరిలో స్ఫూర్తి నింపే ప్రయత్నమని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవ ఉద్యమంలో ఉత్సాహంగా పాల్గొంటున్న సింగరేణిని ప్రశంసించారు. అలాగే సింగరేణిలోని గుర్తింపు, ప్రాతినిధ్య, అధికారుల సంఘ నాయకులు, ఉద్యోగులంతా దీనిపై తమ హర్షం వ్యక్తం చేశారు.

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు







జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**కొమరం భీం జిల్లా ప్రతినిధి జులై 29 ప్రజాజ్యోతి :** కొమరం భీమ్ జిల్లాలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని కొమరం భీమ్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ అజయ్ కుమార్ కొమరం భీమ్ జిల్లా పర్యటనలో భాగంగా జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే 3 నెలల కాలంలో రీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నామని కొమరం భీమ్ జిల్లాలో భారీ వర్షాలు కురిసినందున రీజనల్ వ్యాధులు మలేరియా డెంగ్యూ, చికెన్ గున్యా వంటి వ్యాధులు వ్యాప్తి చెందకుండా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రభుత్వం ఆసుపత్రులలో ఖాళీలను భర్తీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ మాట్లాడుతూ కొమరం భీమ్ జిల్లా పర్యటనలో భాగంగా ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రులు సందర్శించడం జరుగుతుందని తెలిపారు.

ఆసుపత్రులలో జ్వర వార్డులలో కల్పిస్తున్న సౌకర్యాలు, అందుబాటులో ఉన్న వైద్యులు, సిబ్బంది, మందుల వివరాలు ల్యాబ్ లలో చేస్తున్న వైద్య పరీక్షలు వ్యాధిగ్రస్తులకు అందిస్తున్న పౌష్టిక ఆహారం, పారిశుధ్య నిర్వహణ, ఇప్పటి వరకు డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వంటి నమోదైన కేసుల వివరాలు, జ్వర పీడితులకు అందిస్తున్న వైద్య చికిత్సల వివరాలను పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక అందించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో కొమరం భీమ్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సీతారాం, ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకులు చెన్న కేశవ్, వైద్యులు పాల్గొన్నారు.

# ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు

జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి





**జైనూర్ జూలై 29, (ప్రజా జ్యోతి) :** జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి తెలిపారు. మంగళవారం జిల్లాలోని జైనూర్ మండలం ఉషేగాం గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆసుపత్రిలోని వార్డులు, ల్యాబ్, మందుల నిల్వలు, ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలు, పారిశుధ్య నిర్వహణ అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అవసరమైన సౌకర్యాలు కల్పించి మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు, విష జ్వరాలు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని, వ్యాధుల వ్యాప్తిని నివారించేందుకు పాటించవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజలకు వైద్య సేవలు అందించాలని, విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి విద్యార్థినులకు కల్పిస్తున్న సౌకర్యాలు, భోజన నాణ్యత, విద్యా బోధన, వసతి సదుపాయాలను పరిశీలించారు. విద్యార్థినులకు నాణ్యమైన విద్య అందించాలని, అన్ని సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యార్థినులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ అనేక కార్యక్రమాలు చేపడుతుందని, ఈ క్రమంలో విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధనతో పాటు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని, వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. 10వ తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షలలో మెరుగైన ఫలితాలు సాధించే దిశగా ఇప్పటినుండే సాధన చేసే విధంగా ఉపాధ్యాయులు కార్యచరణ ప్రకారం విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అడవి బిడ్డల విద్యాభివృద్ధికి కార్పొరేట్ స్థాయి వసతులు

- రూ.2.70 లక్షలతో భవన నిర్మాణానికి భూమి పూజ - మార్కెట్ కమిటీ ఛైర్మన్ కుడ్మెత విశ్వనాథ్ గారు





**జైనూర్ జులై 29 (ప్రజా జ్యోతి) :** సమాజంలో ఇప్పటికీ చదువులో అత్యంత వెనుక బడిన అడవి బిడ్డల (పీవీటీజీ)కు గ్రామీణ ప్రాంతాల్లో కార్పొరేట్ స్థాయి వసతులు కల్పించి ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్య బోధనకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చొరవ తీసుకుంటున్నాయని జైనూర్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కుడ్మెత విశ్వనాథ్ గారు అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం చొరవతో (దర్తీ అబ జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్) డిఏజెజియుఎస్ పథకం కింద జైనూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు మంజూరైన రూ.2 కోట్ల 70 లక్షల నిధుల ద్వారా వసతి గృహం భవనం నిర్మాణానికి మంగళ వారం మండల స్థాయి అధికారులతో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఛైర్మన్ కుడ్మెత విశ్వనాథ్ గారు మాట్లాడారు. మారుమూల ప్రాంతాల విద్యార్థులకు ఆధునాతన వసతులు కల్పించి మెరుగైన విద్యాబోధన అందించాలనే దృఢ సంకల్పంతో ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అత్యంత వెనుకబడిన ప్రాంతాల్లో విద్యారంగం మరింత బలోపేతం కోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని గుర్తు చేశారు. జైనూర్ మండల కేంద్రంలో సుమారు 3 కోట్ల విలువైన ఆధునిక సదుపాయాలతో కూడిన భవనం నిర్మాణానికి నిధులు మంజూరు చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఆడ బీర్షావు, ఎంపిడిఓ సుధాకర్ రెడ్డి, ఎంఈఓ జాదవ్ మధుకర్,పాక్స్ ఛైర్మన్ హన్నుపటెల్, మాజీ వైస్ ఎంపీపీ చిర్లె లక్ష్మణ్, ఎంపీవో మోహన్, ఏఈ శశిధర్, ఈ ఓ ఆనంద్ రావు,పార్టీ అధ్యక్షుడు అబ్దుల్ ముఖీద్, నాయకులు మెస్రం అంబాజీ, కనక గంగారం, విద్యాకమిటీ ఛైర్మన్ గుంవంత్ రావు, ఉపాధ్యాయులు సేడ్మరావు,దత్తు, తులసీరాం, గంగు, తుకారాం, రవీందర్, రాజమణిజ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నో ఏళ్ల నిరీక్షణ తర్వాత నూతన రేషన్ కార్డులు మంజూరయ్యాయి








**నిర్మల్ జిల్లా ప్రతినిధి, జులై 29, (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా మామడ మండలకేంద్రంలోని రైతువేదికలో నూతన రేషన్ కార్డులను నిర్మల్ శాసన సభ్యులు మహేశ్వర్ రెడ్డి ,జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, నూతన రేషన్ కార్డుల పంపిణీతో మరింత మంది ప్రజలు ప్రభుత్వ పథకాలను పొందగలుగుతారని అన్నారు. ఎన్నో ఏళ్ల నిరీక్షణ తర్వాత నూతన రేషన్ కార్డులు మంజూరయ్యాయని అన్నారు. పేద ప్రజలకు రేషన్ బియ్యాన్ని అందిస్తున్నందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.అలాగే జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, చాలా ఏళ్ల తర్వాత నూతన రేషన్ కార్డులు లబ్ధిదారులకు చేరడం చాలా సంతోషకరమైన విషయమని అన్నారు. ఈ రేషన్ కార్డుల ద్వారా ప్రభుత్వం అర్హులైన వారందరికీ నాణ్యమైన సన్నబియ్యాన్ని అందిస్తుందని అన్నారు. రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. ఇప్పటికినీ ఎవరైనా నూతన రేషన్ కార్డుల కొరకు దరఖాస్తులు చేసుకోవచ్చని పేర్కొన్నారు. మామడ మండలానికి సంబంధించి 660 నూతన రేషన్ కార్డులు మంజూరు కాగా, 920 రేషన్ కార్డులలో కుటుంబసభ్యుల పేర్లు అదనంగా చేర్చడం జరిగినట్లు తెలిపారు. రేషన్ కార్డులు మంజూరైన ప్రజలందరికీ వారి గ్రామపంచాయతీలలో లబ్ధిదారులకు అధికారులు అందజేస్తారని అన్నారు. ఈ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో జిల్లా ఆదనపు కలెక్టర్ రెవెన్యూ కిషోర్ కుమార్, పౌరసరఫరాల అధికారి రాజేందర్, తహసిల్దార్ శ్రీనివాస్, ఇతర అధికారులు, సిబ్బంది, రేషన్ కార్డుల లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# పులులను సంరక్షించి పర్యావరణాన్ని కాపాడాలి

అంతర్జాతీయ పుల్ల దినోత్సవం సందర్భంగా వ్యాసరచన పోటీలు



**ఖానాపూర్ జూలై 29 (ప్రజా జ్యోతి) :** పులులను సంరక్షిస్తే పర్యావరణం దానంతట అదే వృద్ధి చెందుతుందని ఖానాపూర్ ఫారెస్ట్ డివిజన్ అధికారి ఏ.శివకుమార్ అన్నారు. అంతర్జాతీయ పులుల సంరక్షణ దినోత్సవం ను పురస్కరించుకొని మంగళవారం మస్కాపూర్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అడవిలో వన్యప్రాణుల సమతౌల్యం పులులతోనే సాధ్యమవుతుందన్నారు. పులుల రక్షణకు అటవీ శాఖ నిర్దిష్ట కార్యాచరణతో ముందుకు పోతుందన్నారు. ప్రకృతి వైపరీత్యాలు సమతుల్యత లోపించడంతోనే జరుగుతున్నాయన్నారు. అనంతరం వ్యాసరచన, ఉపన్యాస, చిత్రలేఖనం పోటీల్లో గెలుపొందిన విద్యార్థులు దీక్షిత, కౌశిక్, అభినయ్, హిమనీ, అన్విక్ష, చారి,నందిని, మహేశ్వరి, శివ లకు బహుమతి ప్రధానం చేసారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ అధికారులు రత్నయ్య, సదాశివుడు, నవీన్, ప్రధానోపాధ్యాయులు బోనగిరి నరేందర్ రావు,కుర్ర శేఖర్, తొంటి శంకర్, వెన్నం అంజయ్య,షేక్ ఇమ్రాన్ లు పాల్గొన్నారు.

# ఎమ్మార్వోను మర్యాదపూర్వకంగా కలిసిన సహ చట్టం సభ్యులు....



**వాంకిడి, జులై 29 (ప్రజాజ్యోతి) :** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల తహసిల్దార్‌ను సమాచార హక్కు రక్షణ చట్టం 2005 సొసైటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. వాంకిడి మండలంలో సమాచార హక్కు చట్టం అమలు గురించి మాట్లాడారు. గ్రామస్థాయి వరకు గల ప్రతి ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార బోర్డులు ఏర్పాటు చేయాలని కోరారు. సమాచార బోర్డ్‌ల యందు అప్డేట్ సమాచారం పెట్టాలన్నారు. సమాచార హక్కు చట్టం బలోపేతం కొరకు తమ సొసైటీ నిరంతరం ప్రభుత్వ అధికారుల సమన్వయంతో కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాడి ప్రవీణ్ కుమార్ జిల్లా ఉపాధ్యక్షులు,రత్నం తిరుపతి డివిజన్ సెక్రటరీ మరియు ఆర్‌టీఐ ఆక్టివిస్ట్ మున్నా, సునీల్ పాల్గొన్నారు.

# ఘనంగా నాగుల పంచమి వేడుకలు



**దండేపల్లి, ప్రజాజ్యోతి :** మండలంలోని మంగళవారం నాగుల పంచమి సందర్భంగా గూడెం, దండేపల్లి, వెల్గనూర్ తదితర గ్రామాల భక్తులు నాగుల పుట్ట వద్ద నియమనిష్ఠలతో ప్రత్యేక పూజలు చేశారు. నాగుల పంచమి వేడుకలు మహిళలతో కిక్కిరిసింది. పసుపు, కుంకుమ, కుడుక తదితర కానుకలు సమర్పించారు. పుట్టలో పాలు, గుడ్డు, బెల్లం పానకం సమర్పించారు. నమ్మినవారికి కొంగు బంగారం మవునని ప్రగాఢ నమ్మకమని,ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఈ పూజలు చేశామని మహిళలు పేర్కొన్నారు.

# భక్తిశ్రద్ధలతో నాగ పంచమి వేడుక






**కొమరం భీం జిల్లా ప్రతినిధి జూలై 29 ప్రజాజ్యోతి :** కొమరం భీం జిల్లా కేంద్రంలోని వాంకిడి మండల కిరిడీ గ్రామంలో భక్తిశ్రద్ధలతో నాగపంచమి వేడుక పంచమి పర్వదినం సందర్భంగా నాగదేవతలకు పాలు పసుపు కుంకుమ నైవేద్యాలతో ప్రత్యేక ఆరాధన ఈ సందర్భంగా తెలంగాణ రేణుక ఎల్లమ్మ గౌడ చైతన్య ఐక్య సేవా సంఘం కొమరం భీం జిల్లా మహిళా అధ్యక్షురాలు బైరగోని రమ్యశ్రీ గౌడ్ మాట్లాడుతూ నాగ పంచమి పర్వదినాన భక్తిశ్రద్ధలతో నాగ దేవతలను పూజించడం మా పూర్వీకుల ఆచారంలో భాగంగా పూజించడం మాకు ఎంతో సంతోషంగా ఉందన్నారు కార్యక్రమంలో ఖిరిడి గ్రామ మహిళలు సుజాత లక్ష్మి తారాబాయి తదితరులు పాల్గొన్నారు.

# అడవుల, జంతువుల రక్షణ అందరి బాధ్యత



**జైనూర్,జూలై 29(ప్రజా జ్యోతి) :** కొమురం భీం అసిఫాబాద్ జిల్లా జైనూర్ మండల్ కేంద్రంలోని అడవుల, అడవి జంతువుల రక్షణ అందరి బాధ్యత అని జోడేఘాట్ రేంజ్ ఎఫ్ఆర్ఓ సి, జ్ఞానేశ్వర్, జైనూర్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కుడిమెత విశ్వనాథ్ రావు, జైనూర్ సీఐ ఏల్పుల రమేష్ అన్నారు. మంగళవారం అంతర్జాతీయ పులుల దినోత్సవం సందర్భంగా అటవీశాఖ అధికారులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మండల కేంద్రంలోని కొమరం చౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతు అడవులు అంతరించిపోకుండా అందరూ సహకరించాలని అందరి బాధ్యతగా వ్యవహరించాలని వారు కోరారు. అడవుల వల్ల మానవాళికి ఎంతో ప్రయోజనాలు ఉన్నాయని వారు పేర్కొన్నారు. అడవులకు జంతువులకు నష్టం కలిగించిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎఫ్ఆర్ఓ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జై నూర్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కుడిమేత విశ్వనాత్ రావు, ఫారెస్ట్ సెక్షన్ అధికారులు సకారం, అనూష,రాందాస్ ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు శ్రీనివాస్, రవీందర్, అనిత, సరిత, హరిత,కోమాలి, స్వప్న, నాయకులు, ప్రజలు సిబ్బంది పాల్గొన్నారు.

# కడెం పోలీసు స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ డాజి.జానకి షర్మిల






**ఖానాపూర్ జూలై 29 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల ఆకస్మికంగా కడెం పోలీస్ స్టేషను మంగళవారం ఉదయం తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా స్టేషన్ కు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా పెండింగ్ కేసులతొ పాటు కోర్టు కేసులు, ప్రస్తుతం దర్యాప్తులో వున్న కేసులపై ఎస్ఐ సాయి కిరణ్ ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిబ్బంది విధుల నిర్వహణ పట్ల ఆరా తీశారు ప్రజా సమస్యల పైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా భరోసా కల్పించాలని ఎస్పీ ఆదేశించారు నేరాల నివారనే లక్ష్యంగా పని చేయాలని సూచించారు. గంజాయి వినియోగం పై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.యువతకు ప్రత్యేకంగా సైబర్ నేరాల నివారణ పై చైతన్యాన్ని తీసుకురావాలని సూచించారు. సిబ్బంది తో మాట్లాడుతూ... పోలీస్ స్టేషన్ను పరిశుభ్రంగా గా ఉంచుకోవాలని, ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ విధి నిర్వహణలో క్రమశిక్షణతో ఉండాలని సూచించారు. సిబ్బంది కి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని, ఏమైనా ఉంటే తమ దృష్టి కి తీసుకొని రావాలన్నారు అనంతరం ఎస్ఐ సాయి కిరణ్ ను, సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

నాగరాజా మమ్ములను కాపాడవయ్యా..

## ఘనంగా నాగుల పంచమి వేడుకలు

**దేవరకద్ర జులై 29 ప్రజా జ్యోతి** నాగరాజా మమ్ములను కాపాడవయ్యా అంటూ భక్తులు మంగళవారము పుట్టకు పాలు పోసి వేడుకున్నారు. నాగుల పంచమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. స్థానిక ప్రసన్న ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణం వద్ద, శివాలయం వద్ద, గుండుబాయి శివాలయం వద్ద ఉన్న నాగుల పుట్టకు అలాగే నాగదేవత విగ్రహాలకు మహిళలు కొత్త దంపతులు పాలతో అభిషేకాలు చేసి పూలతో అలంకరణ చేశారు. తదుపరి నాగదేవత విగ్రహాల ముందు నేవిద్యాల సమర్పించారు. నాగరాజా మమ్ములను కాపాడవయ్యా అంటూ భక్తితోవేడుకున్నారు. భక్తుల సందడితో ఆలయాలు కిటకిట లాడాయి. గ్రామ గ్రామాల్లో ప్రజలు నాగుల పంచమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అలాగే ఆలయాల్లో భక్తి శ్రద్ధతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు.



## దేవరకద్ర మాజీ సర్పంచ్ కొండా సుధాకర్ రెడ్డికి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే ఆల





**దేవరకద్ర జులై 29 ప్రజాజ్యోతి** దేవరకద్ర మాజీ సర్పంచ్, సీనియర్ రాజకీయ నాయకులు, కొండా సుధాకర్ రెడ్డి సోమవారం మృతి చెందారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతు హైదరాబాద్ లో చికిత్స తీసుకుంటూ కన్నుమూశారు. విషయం తెలుసుకున్న దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి బీఆర్ఎస్ నాయకులతో కలిసి హైదరాబాద్ అత్తాపూర్ లోని సుధాకర్ రెడ్డి నివాసానికి చేరుకొని మంగళవారం ఆయన మృతదేహానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. అపార రాజకీయం అనుభవం గల వ్యక్తి సర్పంచ్ గా మరియు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గా ప్రజలకు, రైతులకు విశేష సేవల నందించరన్నారు. నేడు అనారోగ్యంతో మరణించడం చాలా బాధాకరమన్నారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాడ సానుభూతిని తెలియ జేస్తూన్నానన్నారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జెట్టి నరసింహా రెడ్డి, నాయకులు కొండా భాస్కర్ రెడ్డి, ఉస్కిల వెంకట్రాములు, బల్సుపల్లి శంకర్, బీసు శ్రీనివాస్ రెడ్డి, హస్నొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## నారాయణపేట మక్తల్ కోడంగల్ ఎత్తిపోతల పథకంలో భూములు కోల్పోతున్న రైతులకు ముఖ్యమంత్రి యిచ్చిన మాటను నిలబెట్టుకోవాలి

– రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం పశ్యపద్మ డిమాండ్

– భూ నిర్వాసితులకు న్యాయమైన పరిహారం చెల్లించాలి







**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి 29 జులై ( ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం(%టూ×ఖూ%) ఆధ్వర్యంలో నేడు నారాయణపేట మండలంలోని పేరపల్ల గ్రామంలో భూ నిర్వాసిత రైతులను కలిసి వివరాలు తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పశపద్మ గారు మక్తల్ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం కోసం భూసేకరణ చేస్తున్న ప్రభుత్వ అధికార యంత్రాంగం రైతులతో బలవంతంగా ప్రలోభాలకు గురిచేస్తూ మాయ మాటలు చెప్పి భూసేకరణ చేయవద్దని 2013 భూ సేకరణ చట్టం ప్రకారం న్యాయమైన పరిహారం ఇవ్వాలని నారాయణపేట జిల్లా ప్రగతి బాట పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవ బహిరంగ సభలో ఎత్తిపోతల పథకంలో భూములు కోల్పోతున్న రైతులకు ముఖ్యమంత్రి గారు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శ కామ్రేడ్ పశ్యపద్మ గారు డిమాండ్ చేశారు. భూములు కోల్పోతున్న రైతులు మాట్లాడుతూ ప్రాజెక్టు కోసం మేము భూములు ఇవ్వడం సంతోషమే కానీ మాకు సరైన పరిహారం అందడం లేదని భూములను సేకరించడంలో రెవెన్యూ అధికారులు గ్రామాల్లో చేసిన సర్వే తప్పులతడకగా ఉందని భూవిస్తీర్ణ వివరాలు సరిగ్గా సేకరించడం లేదని ఎకరాకు 14 లక్షల రూపాయలు నష్టపరిహారం కేటాయించడం ఎంతవరకు సమంజసం అని బహిరంగ మార్కెట్లో ఎకరాకు 40 లక్షల విలువ ఉందని తర తరాలుగా సాగు చేసుకుంటున్నా భూమిని మేము కోల్పోతే మా జీవనాధారం కష్టమవుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. పశ్యపద్మ గారు మాట్లాడుతూ:– నారాయణపేట మక్తల్ కొడంగల్ ఎత్తిపోతల ప్రాజెక్టు కోసం భూమిని కోల్పోతున్న రైతులకు రాష్ట్ర ముఖ్యమంత్రి గారు మెడికల్ కాలేజీ ఎత్తిపోతల పథకం ప్రారంభోత్సవ బహిరంగ సభలో స్వయానా ముఖ్యమంత్రి గారు ఇచ్చిన హామీ ప్రకారం ఎకరాకు 20 లక్షల రూపాయలైనా సరే రైతులకు న్యాయమైన పరిహారం అందిస్తామని అభివృద్ధికి అడ్డుపడకండి ఎవరి నా మాటలు నమ్మొద్దని భూసేకరణకు సహకరించండి రైతులకు విజ్ఞప్తి చేసిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అభివృద్ధికి మేము వ్యతిరేకం కాదు కానీ రైతులకు న్యాయం చేయండి మీరు చెప్పిన మాట ప్రకారం ఎకరాకు న్యాయమైన పరిహారం ఇవ్వాలని పశ్యపద్మ గారు డిమాండ్ చేశారు. తరతరాలుగా రైతులు సాగు చేసుకుంటున్న భూముల్లో వారి సొంత ఖర్చులతో పండ్లతోటలు చెట్లు రోడ్లు బావులు బోర్లు పశు వుల పాకలు వేసుకున్నారని వాటికి కూడా నష్టపరిహారం ఇవ్వాలని కోరారు భూనిర్వాసిత రైతులు చేస్తున్న పోరాటానికి తెలంగాణ రైతు సంఘం అండగా ఉంటుందని ఇట్టి సమగ్రమైన విషయాలను ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లి మీ సమస్యను పరిష్కరించడానికి చొరవ తీసుకుంటానని తెలిపారు రైతులకు న్యాయమైన పరిహారం అందే వరకు ఈ పోరాటంలో పాల్గొంటామని తెలిపారు ముఖ్యమంత్రి గారు నారాయణపేట జిల్లా అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టి ఈ ప్రాంత రైతాంగానికి న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అన్ని విధాలుగా వెనుకబాటుకు గురైన నారాయణపేట జిల్లాకు ప్రాజెక్టు తప్పనిసరి అవసరమని మన ప్రాంతానికి నీళ్లు అవసరమని అదే సమయంలో భూనిర్వాసితులకు కూడా సరైన న్యాయం చేయాలని కోరారు గత 14 రోజులుగా భూ నిర్వాసిత రైతులు న్యాయమైన పరిహారం కోసం ఆందోళన చేస్తున్న ప్రభుత్వ అధికారులు ఈ ప్రాంత ప్రజా ప్రతినిధులు పట్టించుకోకపోవడం బాధాకరమన్నారుభూ నిర్వాసితులకు న్యాయం జరిగే వరకూ ఉద్యమిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నారాయణపేట జిల్లా నాయకులు దాసరి చెన్నయ్య నాగరాజు సంతోష్ వెంకటేష్ నరసింహ వెంకటయ్య హనుమంతు ఆశప్ప రాములు పేరపల్ల గ్రామ భూనిర్వాసితుల సంఘం నాయకులు ఆంజనేయులు రాము గోపాల్ తదితరులు రైతులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర అభివృద్దే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుంది

– 10 కోట్ల అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన మంత్రి వాకిటి శ్రీహరి





**నర్వ జులై 30 ( ప్రజా జ్యోతి )** తెలంగాణ రాష్ట్ర అభివృదే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు,మంగళవారం నర్వ మండలం కేంద్రంతో పాటు జక్కన్న పల్లె, ఫాద ర్ చెడు గ్రామాలలో అభివృద్ధి పనులకు 10 కోట్ల నిధుల పనుల కు శంకుస్థాపన చేశారు, అనంతరం ఏర్పాటు చేసిన వేదికపై ఆయన మాట్లాడుతూ, గత పదేళ్లుగా అభివృద్ధిలో రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిన టిఆర్ఎస్ పాలకులు ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక అభివృద్ధి పనులను అడ్డుకోవడం సిగ్గుచేటు అన్నారు, చేతనైతే కేంద్ర ప్రభుత్వం నిధులు తెచ్చి గ్రామాలను అభివృద్ధి చేయాలని మండిపడ్డారు, తమ కాంగ్రెస్ ప్రభుత్వం 18 నెలల పాలనలోనే నియోజకవర్గానికి 30 కోట్ల నిధులతో అభివృద్ధి పనులకు బాటలు వేస్తున్నా మనీ ఆయన అన్నారు, ఏ ప్రభుత్వం రాష్ట్ర ప్రజానీకానికి ఏం చేస్తుందో ప్రజలకే తెలుస్తుంది అన్నారు, చేతగానితనానికి మాటలతో ప్రజలను ఆకట్టుకోవాలని చూస్తే ప్రజలు ఊరుకోరు అని ఆయన అన్నారు, ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వ పాలకులు రోజుకు 12 గంటల పాటు, నిద్రాహారాలు మానుకొని ప్రజల కోసం రాష్ట్రవ్యాపితంగా సేవలు అందిస్తున్నామన్నారు, ఉదాహరణకు నర్వ మండలంలోని రాంపూర్ గేటు నుండి నర్వా నుండి జగనపల్లి గ్రామాలకు పదేళ్లపాటు ఆ గ్రామాల ప్రజలు అప్పటి పాలకులను ప్రాధేయపడిన రోడ్డు వేయని దౌర్భాగ్యులు టిఆర్ఎస్ నేతలు అని మండిపడ్డారు, టిఆర్ఎస్ ప్రభుత్వం ఆయాములో దోచు కొని దాచుకున్నారే తప్ప అభివృద్ధి మాత్రం ఎక్కడ కూడా కానరావడం లేదని దుయ్యపట్టారు, ప్రస్తుతం తమాయణంలో నర్వ మండలంలోని, రాంపూర్ గేట్ నుండి నర్వ మండల కేంద్రానికి నాలుగున్నర కోట్ల నిధుల తో నర్వ మండల కేంద్రానికి బిటి రోడ్డు నర్వ మండల కేంద్రం నుండి జక్కన్న పల్లె రెండు కోట్ల అంచనాలతో లక్కర్ దొడ్డి గ్రామాలకు బీ టి రహదారులను మంజూరి చేశానన్నారు, ఇట్టి పనులను ప్రారంభిం చామని తెలిపారు పాతర్చేడులో 28 లక్షలతో సిసి రోడ్లు, పాత చెరువు గ్రామానికి అదనంగా మరో 20 ఇందిరమ్మ ఇండ్లను మంజూరి చేసామన్నారు, ఎస్సీ ఎస్ టి బి సి మైనార్టీలను అభివృద్ధి పరచడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు,, కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందని అర్హులైన వారిని గుర్తించి సంబంధిత శాఖ అధికారులకు దరఖాస్తులను అందజేయాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెన్నై సాగర్, పోలీస్ చంద్రశేఖర్ రెడ్డి, వీటి రోడ్ల గుత్యాదారు మాది మాదిరెడ్డి జలంధర్ రెడ్డి, పోలీస్ జగన్ మోహన్ రెడ్డి జగదభిరామరెడ్డి, కృష్ణారెడ్డి, వివేకవర్ధన్ రెడ్డి శ్రీనివాసరెడ్డి, బోలుబండ వెంకటేష్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు వెంకటయ్య, ఎల్కే మహేష్, మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల సంక్షేమమే లక్ష్యంగా అనేక పథకాలు అమలు చేస్తోంది: జిల్లా కలెక్టర్ బిఎంసంతోష్







**మల్దకల్ జూలై29(ప్రజా జ్యోతి డివిజన్):** రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమమే లక్ష్యంగా అనేక పథకాలు అమలు చేస్తుందని,ఇట్టి అవకాశాలను ప్రతి మహిళ సద్వినియోగం చేసుకుని,అభివృద్ధి చెందాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అన్నారు.మంగళవారం మల్దకల్ మండల కేంద్రంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి,రేషన్ కార్డు పంపిణీ కార్యక్రమంలో గద్వాల్ శాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థికాభివృద్ధికి పెద్దపీట వేస్తూ,వారి సాధికారత కోసం అనేక పథకాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు.మల్దకల్ మండలంలో ప్రస్తుతం 600 పైగా మహిళా సంఘాలు క్రియాశీలంగా పనిచేస్తుండగా,వాటిలో 8000 మందికిపైగా మహిళలు సభ్యులుగా ఉన్నారని, ఇంకా అనేక మంది మహిళలు ఈ సంఘాల్లో చేరాలని అన్నారు. మహిళా సంఘాల ద్వారా వడ్డీ లేని రుణాలు,ఉపాధి అవకాశాలు, వడ్ల కొనుగోలు కేంద్రాలు,యూనిఫామ్ ల తయారీ వంటి ఉపాధి ఆధారిత పథకాలు విజయవంతంగా అమలవుతున్నాయని తెలిపారు.మల్దకల్ మండలంలోని మహిళా సంఘాలకు గత ఏడాది రూ.26 కోట్లు రుణంగా మంజూరు చేయగా,ఈ ఏడాది రూ.72 లక్షల వడ్డీ మాఫీ కల్పించబడిందని తెలిపారు. యూనిఫామ్ స్టిచింగ్ కోసం మహిళా సంఘాలకు రూ.4,36,000 మంజూరు చేసినట్టు పేర్కొన్నారు.గ్రామీణ మహిళల ఉపాధి అవకాశాలను మెరుగుపరిచేందుకు రూ.15.80 కోట్ల ఎంటర్‌ప్రైజ్ గ్రౌండింగ్ అమౌంట్ ప్రభుత్వం విడుదల చేసినట్లు తెలిపారు.మహిళల కోసం పెట్రోల్ బంక్,రూ.3 కోట్ల వ్యయంతో 1మెగావాట్ సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్టు పేర్కొన్నారు.ఈ పథకాలు మహిళలు ఆదాయాన్ని పెంచుకుని ఆర్థికంగా ఎదగేలా దోహదపడతాయని అన్నారు.రేషన్ కార్డు పంపిణీ కార్యక్రమంలో భాగంగా మల్దకల్ మండలానికి 900 పైగా కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయడం జరుగుతోందని, దరఖాస్తు చేసిన ప్రతి ఒక్కరికి పరిష్కారం కల్పించేందుకు సంబంధిత శాఖలు కృషి చేస్తున్నాయని తెలిపారు.రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు ప్రభుత్వం ఉచితంగా సన్న బియ్యం అందిస్తున్నదని, ఈ లబ్ధిని బాధ్యతగా వినియోగించుకోవాలని, దీన్ని బ్లాక్ మార్కెట్‌కు మళ్లించవద్దని అన్నారు.ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజల నుండి వచ్చిన ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలించి, తగిన చర్యలు తీసుకుంటూ అమలు చేస్తోందని అన్నారు.ఇందిరమ్మ ఇల్లు,రైతు భరోసా,ఉచిత బస్సు ప్రయాణం,మహిళలకు పెట్రోల్ బంకులు,సౌర విద్యుత్ ప్లాంట్లు వంటి పథకాలు ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. మహిళలు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలనీ కోరారు. గద్వాల్ శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు.మహిళల కోసం రూపొందించిన మహా లక్ష్మీ పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ రూ.10 లక్షలకు పెంపు,రూ.500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ లాంటి ప్రయోజనాలు అందించడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇళ్లను మహిళల పేరుమీద మంజూరు చేస్తుండటంతో పాటు,మహిళా సంఘాల ద్వారా సోలార్ ప్లాంట్లు,అద్దె బస్సులు,పెట్రోల్ పంపులు,రైస్ మిల్లులు,కుట్టుమిషన్లు వంటి వ్యాపార అవకాశాలను కల్పిస్తున్నామని తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలన్న సంకల్పంతో వడ్డీ లేని రుణాలు,ఆదాయ మార్గాలు అందిస్తున్నామన్నారు.ప్రతి పేదవాడికి ఇల్లు,ప్రతి అర్హుడికి రేషన్ కార్డు అందేలా చర్యలు తీసుకుంటున్నామని,సన్న బియ్యం పథకాన్ని దేశంలోనే ప్రత్యేకంగా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు.మల్దకల్ మండలంలో సాగు నీటి కాలువలు,త్రాగునీటి సదుపాయాలు,రోడ్లు,వైద్య,విద్యా రంగ అభివృద్ధి వంటి పనులు వేగంగా జరిగేలా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ, నర్సింగ రావు, సంబంధిత అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, మహిళలు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నేర నియంత్రణకు సాధ్యమైనంతవరకు చర్యలు తీసుకోవాలి

– జిల్లాలో నెలవారీ నేర సమీక్షా సమావేశం – జిల్లా ఎస్పీ డి జానకి






**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) జూలై 29:** జిల్లా పోలీస్ కార్యాలయంలో మంగళవారం నాడు జిల్లాఎస్పీ డి.జానకి అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు.నెలవారీ నేర సమీక్షా సమావేశంలో జిల్లాలో నేరాల పరిస్థితి పెండింగ్ కేసుల పరిణామాలు విచారణలో ఉన్న కేసుల పురోగతి తదితర అంశాలపై సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నేరాల నియంత్రణకు సాంకేతిక ఆధారాలతో కూడిన ఆధునిక పద్ధతులను అమలు చేయాలని పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించేందుకు అధికారులు అందరూ చొరవ తీసుకొని చర్యలు చేపట్టాలని ఆమె తెలిపారు. నార్కోటిక్ డ్రగ్స్ సైక్రోటోఫ్ పిక్‌హౌబ్ స్టాన్స్ స్ యాక్ట్‌హౌట్టాలపై స్పష్టమైన అవగాహనతో కేసులను దర్యాప్తు చేసి నిందితులకు శిక్షలు పడేలా కృషి చేయాలన్నారు. ప్రజా అవసరాలను దృష్టిలో ఉంచుకుని పోలీస్ శాఖ ప్రజల విశ్వాసాన్ని గెలుచుకునేలా పారదర్శకంగా పనిచేయాలన్నారు.పోక్సో ఎస్సీ ఎస్టి గ్రేవ్ నాన్ గ్రేవ్ కేసుల్లో వేగవంతమైన విచారణ సిసిటీవీలను కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా మరింత విస్తరించాల్సిన అవసరం ఉంది అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నియంత్రణలో శాఖల మధ్య సమన్వయం చేసుకుంటూ పనిచేయాలన్నారు.రౌడీ షీటర్లపై ప్రత్యేక నిఘా రాత్రి పగలు పెట్రోలింగ్ బలోపేతం చేయాలి. సైబర్ నేరాలు ఆన్‌లైన్ బెట్టింగ్ లోన్ యాప్ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. గంజాయి అక్రమ రవాణా జూదం పీడీఎస్ బియ్యం అక్రమ వినియోగం ఇసుక మాఫియాలపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీహౌవిన్.బి రత్నం డి.ఎస్.పి వెంకటేశ్వర్లు డి సి ఆర్ బి డి.ఎస్.పి రమణా రెడ్డి స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ వెంకటేష్‌హౌన్ టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య రూరల్ సీఐ గాంధీ నాయక్ జడ్చర్ల టౌన్ ఇన్స్పెక్టర్ కమలాకర్ జడ్చర్ల రూరల్ సీఐ నాగార్జున గౌడ్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ భగవంత్ రెడ్డి సిసిఎస్ ఇన్స్పెక్టర్ లు రత్నం పరమేశ్వర్ గౌడ్ అల్‌హౌవిస్ ఎస్ ఓ లు. పిఎస్ఐలు ఐటీ కోర్ టీం ఇన్చార్జ్ రాఘవేందర్‌హౌ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా సలహా సంఘం సమావేశం

**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి 29 జూలై (ప్రజా జ్యోతి)** ఈరోజు నారాయణపేట జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి కార్యాలయంలో %ౄజడ్రూచీఱ% చట్టం అమలులో భాగంగా జిల్లా సలహా సంఘం సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డాక్టర్ కె జయచంద్ర మోహన్ అధ్యక్షత వహించడం జరిగినది.సమావేశంలో ప్రధానంగా క్రింది అంశాలపై చర్చించబడింది: బాలికా శిశువులను రక్షించాలి అనే దిశగా ప్రజల్లో అవగాహన పెంచడం కోసం క్షేత్ర స్థాయిలో బాలిక శిశు వులను రక్షించే కార్యక్రమాలు చేయాలని నిర్ణయం తీసుకోవడం



(%ూాఎశీటీఱశీఅం%) నివారణ గర్భసంచారణలు (%ూాఎశీటీఱశీఅం%) పిల్లల వైద్య నిపుణుల జరిగినది. గర్భసంపర్కాల నియంత్రణ మరియు అవసరంలేని గర్భసంచారణ (%ఖువసఱఖ్‌తీఱఎఱఖుఅ%) అభిప్రాయం ఆధారంగా మాత్రమే జరగాలన్న నిబంధనను ప్రతి హాస్పిటల్స్ కఠినంగా పాటించాలని తీర్మానించడం అయినది. లింగ నిర్ధారణ పరిక్షలు ఎవరైనా చేసిన మరియు సహకరించిన వారికీ %ౄజడ్రూచీఱ% ఆక్ట్ ప్రకారం చర్యలు తీసుకోబడునని చర్చించడం జరిగినది . బీదవారి మధ్య %ౄజడ్రూచీఱ% చట్టంపై అవగాహన కల్పించే కార్యక్రమాల అమలు చేయాలని ఈ యొక్క సమావేశం లో చర్చించడమైనది. ఈ సమావేశంలో జిల్లా స్థాయి ఆరోగ్య శాఖ అధికారులు, %ణతీ% శైలజ %ణఎ ణవీూ, ణతీ% అమిత గైనకాలజిస్ట్ , %ణతీ% మహేంద్ర వర్మ పీడియాట్రిక్స్, శ్రీనివాస్ ఇంచార్జి డెమో, నర్సిములు మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రతినిధులు, క్రాంతి సఖి సెంటర్ కో ఆర్డినేటర్ పాల్గొన్నారు. చట్ట అమలును మరింత బలోపేతం చేయడం కోసం సమన్వయంతో పనిచేయాలని నిర్ణయించబడింది.

## నాగ పంచమి వేడుకలలో కుడా చైర్మన్ ఇనగాల



**హనుమకొండ జిల్లా ప్రతి నిధి, జూలై 29,(ప్రజా జ్యోతి) :** ధర్మసాగర్ మండలం క్యాతం పల్లి గ్రామంలో కొలువైన ఓషధీశ్వర మానసాదేవి సహిత నవనాగ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి (నవనాగ క్షేత్రం) దేవ స్థానంలో మంగళవారం రోజు నాగ పంచమి మహోత్సవానికి వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపకులు గంటా సీతారామారావు, ఆలయ అర్చకులు, మాజీ కార్పొరేటర్ గొట్టిముక్కుల రమణా రెడ్డి లు ఘనంగా స్వాగతం పలికారు. పూజలు నిర్వహించిన అనంతరం అర్చకులు తీర్థ ప్రసాదాలు, మహదాశీర్వచనం అందచేశారు.

## కొత్త పెల్లి సోమయ్య కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్

**- 50 కిలోల బియ్యం నిత్యావసరాలు పంపినీ**



**రాయపర్తి జూలై 29 ప్రజాజ్యోతి :** రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు మంగళవారము వరంగల్ జిల్లా రాయ పర్తి మండలం కాట్రపల్లి గ్రామంలోబీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కొత్తపల్లి సోమ్మయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా మంగళవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్' ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం, ఆయిల్ క్యాన్‌ను సహాయం అందచేసిన. ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లానాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఈ సహాయంను వారి కుటుంబ సభ్యులకు అందించిన రాయపర్తి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,ఫౌండేషన్ ప్రతినిధి గజావెల్లి ప్రసాద్ మండల పార్టీ ఎస్సి సెల్ అధ్యక్షులు గారే నర్సయ్య, మండల పార్టీ ముఖ్య నాయకులు సంకినేని ఎల్లస్వామి, చందు రామ్, ఉబ్బని సింహాద్రి, పెద్దగోని జీవన్, ఐత జంపి స్థానిక నాయకులు అయిన తాజా మాజీ సర్పంచ్ బోనగిరి ఎల్లయ్య,గ్రామ పార్టీ అధ్యక్షులు మండల శ్రీధర్,గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎండీ అన్వార్, పార్టీ ముఖ్య నాయకులు గుమ్మడిరాజ్ శ్రీనివాస్, కత్తి సోమన్న, రాంపల్లి రాజాలు, చెన్నబోయిన యాకయ్య, బూడిద శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ స్కూల్ అడ్మిషన్లు ప్రారంభం

**- ప్రధానోపాధ్యాయులు గారే కృష్ణమూర్తి**

**రాయపర్తి, జులై 29, ప్రజాజ్యోతి :** రాయపర్తి మండలంలోని వివిధ గ్రామాలలో ఉన్న చదువు మధ్యలో ఆపేసి, రెగ్యులర్‌గా పాఠశాలకు వెళ్లలేని వారికోసం సార్వత్రిక విద్యా విధానం ద్వారా చదువుకునే అవకాశాన్ని తెలంగాణ ఓపెన్ స్కూల్ సోసైటీ కల్పిస్తున్నదని, అడ్మిషన్లు ప్రారంభమైనట్లు రాయపర్తి ఉన్నత పాఠశాలప్రధానో పాధ్యాయులు గారే కృష్ణమూర్తి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ కారణాలు వలన టెన్త్(ఎస్.ఎస్.సి), ఇంటర్మీడియట్లో చదువు మధ్యలో ఆపేసిన వారు మళ్లీ చదువు కొనసాగించడానికి ఇది చక్కటి అవకాశమన్నారు. జూలై 31వ తేది వరకు అడ్మిషన్? పొందవచ్చాన్నారు. పదో తరగతి చదువుకునే వారు టీసీ, బర్త్, క్యాస్ట్ , ఆధార్ సర్టిఫికెట్లు, పాస్ పోర్టు సైజ్ ఫోటో, ఇంటర్ చదువుకునేవారు పదోతరగతి మార్కుల పట్టిక, కులం, ఆధార్ సర్టిఫికెట్లు, పాస్ పోర్టు సైజ్ ఫొటోలతో రాయపర్తి ఉన్నత పాఠశాలకు రావాలన్నారు. ఓపెన్ టెన్త్, ఇంటర్ సర్టిఫికెట్లకు ప్రభుత్వం గుర్తింపుఉంటుందని, ఉన్నతచదువులు,పదోన్నతులుఉద్యోగాలకు కూడా అరత ఉంటుందని ఆయన తెలిపారు. మరిన్ని వివరాలకు రాయపర్తి సెంటర్? కో ఆర్డినేటర్? సునీత %ఇ%. సురేందర్ ఎస్.ఏ తెలుగు రాయపర్తి గ్రామ వాస్తవ్యులు 8309450962 రాయపర్తి 9059023136, 9059071106, ఫోన్ నెంబర్‌ను సంప్రదించవచ్చు అని తెలియచేడం జరిగినది.

## రాయపర్తి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో స్పాట్ కౌన్సిలింగ్ - ప్రిన్సిపాల్ ఎస్.సరిత

వరంగల్ జిల్లా రాయపర్తి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల యందు స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహిస్తునందున పదవ తరగతి పాస్ అయిన విద్యార్థులు తమ తమ విద్యార్హత సర్టిఫికెట్లతో ఈ నెల 31న హాజరు కావాల్సిందిగా కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ సరిత తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దీనికి ఈ సంవత్సరం పదవ తరగతి పాసైన అభ్యర్థులు అరులు. కౌన్సిలింగ్ నందు పాల్గొనదలచిన అభ్యర్థులు వారి టెన్త్ క్లాస్ మెమో, కుల ధృవీకరణ పత్రం, ఈ సంవత్సరం తీసిన ఆదాయ ధృవీకరణ పత్రం, ఆధార్ కార్డ్ జిరాక్స్, జనన ధృవీకరణ పత్రం ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కాగలరు.పాఠశాల యందు 4 ఎంపీసీ, 9 బైపీసీ సీట్లు ఖాళీగా కలవు.సీట్లు పదవ తరగతిలో వచ్చిన మార్కుల ఆధారంగా మెరిట్ ప్రకారం కేటాయించబడతాయి అని తెలిపారు. సీట్లు కోరే అభ్యర్థులు ఈనెల 31న ఉదయం 9 గంటలకు పాఠశాలకు వచ్చి అప్లికేషన్ సమర్పించగలరని కళాశాల ప్రిన్సిపాల్ %ఐ%. సరిత ఒక ప్రకటనలో తెలిపారు.

## జిల్లా గ్రంథాలయ చైర్మన్‌ను సన్మానించిన ఇందిరమ్మ కమిటీ సభ్యులు



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూలై 29 (ప్రజాజ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబును మహాదేవపూర్ మండల కేంద్రంలోని ఆయన నివాసంలో మహాదేవపూర్ మండల ఇందిరమ్మ కమిటీ సభ్యులు కురుతోట కృష్ణమూర్తి,ఇర్షాద్, నల్లబుగ్గ ధర్మాయ,సాదియా బేగం, గోస్కుల భాగ్యలక్ష్మి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఇటీవల మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా నియమితులైన ఇర్షాద్ ను శాలువాతో సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ కోట రాజబాబు రెండు సార్లు గ్రామ సర్పంచిగా కాలేశ్వరం దేవస్థానం చైర్మన్ గా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడుగా పదవులు కొనసాగించడంతోపాటు ఇప్పుడు జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా ఎన్నిక కావడం అభినందనీయమని వారు అన్నారు.

# జాతీయ విద్యా విధానం -2020తో విద్యా రంగం పునరుజ్జీవనం అవుతోంది

## వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు




**హసన్‌పర్తి, జూలై -29(ప్రజాజ్యోతి) :** భారత ప్రభుత్వం ప్రవేశపెట్టిన జాతీయ విద్యా విధానం-2020 విద్యారంగంలో విప్లవాత్మక మార్పులకు బాటలు వేసిందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు తెలిపారు. హసన్‌పర్తి పీఎం శ్రీ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు ఎన్నంశెట్టి సుమాదేవి అధ్యక్షతన జరిగిన జాతీయ విద్యా విధానం 5వ వార్షికోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, విద్యార్థుల సమగ్రాభివృద్ధి, నైపుణ్య పెంపు, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా విద్యా ప్రమాణాలను మెరుగుపరచడమే ఈ విధానం లక్ష్యమని అన్నారు. తాను దత్తత తీసుకున్న ఈ పాఠశాల జిల్లాలోనే అత్యుత్తమ పీఎం శ్రీ పాఠశాలగా ఎంపిక కావడం గర్వకారణమని తెలిపారు. తరువాత పాఠశాలలో కొత్తగా ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్, అటల్ టింకరింగ్ ల్యాబ్‌ను ప్రారంభించి పరిశీలించారు. ల్యాబ్‌కు ఫాల్ సీలింగ్, ఏసీల ఏర్పాటు, పాఠశాల డయాస్ పైకప్పు పనులు త్వరలో పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. గ్రామస్థులు తమ పిల్లలను ఈ పాఠశాలలో చేర్పించాలని కోరారు. అనంతరం అండర్-14 బాక్సింగ్ పోటీల్లో బ్రాంజ్ మెడల్ సాధించిన విద్యార్థిని వైష్ణవిని శాలువా కప్పి సత్కరించారు. పాఠశాల మిడ్డేల్ మీల్స్ వంటశాలను పరిశీలించి, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంఈఓ ఎ. శ్రీనివాసరెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు ఎస్. రజిత, సీఐ వి. చేరాలు, డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కె.కిరణ్, ఆత్మకూర్ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు టీ.తిరుపతి, మాజీ జడ్పీటీసీ వింజమూరి వెంకటేశ్వర్లు, పెద్దమ్మ నరసింహారాములు, వీసం సురేందర్ రెడ్డి, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పరకాల పట్టణం అభివృద్ధి చెందాలి

**- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి - నూతన జెసిబి, స్వచ్ఛ ఆటో లను ప్రారంభించిన జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే**







**పరకాల, జూలై 29, (ప్రజాజ్యోతి) :** పరకాల పట్టణం దినదినం అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. మంగళవారం పరకాల పురపాలక సంఘం కార్యాలయ ఆవర ణలో 15వ ఆర్థిక సంఘం, టైడ్ గ్రాంట్స్ ద్వారా రూ.47.74 లక్షల వ్యయంతో కొను గోలు చేసిన జెసిబి యంత్రం, అదేవిధంగా రూ. 87.55 లక్షల వ్యయంతో కొనుగోలు చేసిన ఆరు స్వచ్ఛ ఆటోలను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అధికారులు, స్థానికుల సమక్షంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ప్రారంభించారు. పారిశుద్ధ్య సిబ్బందికి ఎమ్మెల్యే, కలెక్టర్ల చేతుల మీదుగా దుస్తుల పంపిణీ చేశారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా పురపాలక సంఘం కార్యాలయ ఆవరణలో ఎమ్మెల్యే, కలెక్టర్ మొక్కలు నాటారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మెప్మా మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫుడ్ ఫెస్టివల్ స్టాల్స్ ను ఎమ్మెల్యే, కలెక్టర్ పరిశీలించారు. మహిళా సంఘాల ఉత్పత్తుల ప్రదర్శన, అమ్మకాల స్టాల్స్‌ను ఎమ్మెల్యే, కలెక్టర్ పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని ఇందిరమ్మ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లోని ప్రభుత్వం అనేక ప్రాధాన్య కార్యక్రమాలతోపాటు పరిశుభ్రత, ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలకు ప్రాధాన్యత నిస్తుందన్నారు. గ్రామాలు, పట్టణ ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం ప్రాధాన్యతని ఇస్తుందని, ప్రజా ప్రతినిధుల బాధ్యత కూడా అని పేర్కొన్నారు. ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ పరకాల పురపా లక సంఘానికి ఒక్కో స్వచ్ఛ ఆటోను 15 లక్షల వ్యయంతో కొనుగోలు చేసినట్లు తెలిపారు. ప్రజలు తడి పొడి చెత్తగా వేరు చేయాలని సూచిం చారు. ప్రతి గ్రామం, మున్సిపాలిటీలో చెత్త, వ్యర్థాల నిర్వహణ సమస్యగా మారిందన్నారు. 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మెప్మా ఆధ్వర్యంలో మహిళలకు తడి పొడి చెత్త నిర్వహణకు సంబంధించి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. వారం రోజుల్లో ఇండ్ల నిర్మాణ పనులు మొదలు పెట్టాలని, నిర్మాణ పనులు మొదలుపెట్టిన లబ్ధిదారులు త్వరగా నిర్మాణ పనులు పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి, పరకాల పురపాలక సంఘం కమిషనర్ సుష్మ, ఆర్డిఓ డాక్టర్ కే నారాయణ, తహసిల్దార్ విజయలక్ష్మి, ఎంపీడీవో ఆంజనేయులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## బేడ బుడగ జంగాల ఓట్లు కావాలి.. కానీ మా బతుకులు కానరావా..?



**- పాము, తేలు కాటుకు మా పసిపిల్లల జీవితాలు బలైపోతున్నాయి..**
**- మా కాలనీలో కనీస సౌకర్యాలు రోడ్లు, విద్యుత్ ఏర్పాటు చేసి ఆదుకోవాలి..**
**- జంగాల కాలనీ వాసుల వేడుకలు..**



**పర్వతగిరి, జులై 29 (ప్రజాజ్యోతి) :** వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రంలోని బేడ బుడగ జంగాల కాలనీలో సరైన సౌకర్యాలు రోడ్లు, విద్యుత్ స్తంభాలు, సైడ్ కాలువలు లేక విపరీతమైన గడ్డి పిచ్చి మొక్కలు మొలసి వింత రోగాలు వస్తున్నాయి. పాములు, తేలు కాటుకు గురై ప్రాణాలు పోతున్నాయని కాలనీ వాసులు ఆరోపించారు. ఈ సందర్భంగా బేడ బుడగ జంగాల కాలనీవాసులు చిరుపాటి వెంకన్న, పస్తం వీరస్వామి, ఎదురుగట్ల లక్ష్మణ్ మాట్లాడుతూ మా పిల్లలను గతంలో కాటు వేస్తే ముగ్గురు పిల్లలు ప్రాణాలు కోల్పోవడం జరిగింది. గత ప్రభుత్వంలో మాకు చేసింది ఏమీ లేదు ఈ ప్రభుత్వంలో ఇప్పటివరకు పట్టించుకున్న నాథుడే లేరు. ఎలక్షన్ సమయం వస్తే చాలు మా కాలానికి వచ్చి ప్రచారానికి రండి మాకే ఓట్లు వేయండి అంటూ రోజూ వచ్చి తిరుగుతారు ఎన్నికల తర్వాత ఏ ఒక్కరూ మా బాగోగులు చూడడానికి మా పరిస్థితులు, మా స్థితి గతులు మా నివాస గృహాలు ఎలా ఉంటున్నారు జీవనం ఎలా సాగిస్తున్నారు అని పట్టించుకోవడానికి ఇటువైపు కన్నెత్తి కూడా చూడరు అని ఆవేదన వ్యక్తం చేశారు. పక్కనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉన్న డాక్టర్లు కానీ ఆశా వర్కర్లు గాని ఏ ఒక్కరోజు మా కాలనీకి వచ్చింది లేదు చూసింది లేదు. ఈ గడ్డి పిచ్చి మొక్కల మధ్యలో 30 కుటుంబాలు జీవిస్తున్నాయి. చిన్నచిన్న పిల్లలు తెలిసి తెలియక అటు ఇటు నడుస్తుంటే తేలు పాములు ఎప్పుడు ఏ రకంగా కాటు వేస్తాయి ప్రాణాలు పోతాయో తెలియని పరిస్థితిలో భయభ్రాంతులకు గురవుతూ జీవనం సాగిస్తున్నామని రోదించారు. కనీస సౌకర్యాలు కరెంటు రోడ్లు ఏర్పాటు చేయాలని, మెయిన్ రోడ్డు నుండి సైడ్ కాలువ మురుగునీరు మా ఇండ్ల వైపే వదిలిపెట్టారు. ఆ మురుగునీరు ఇక్కడ నిల్వ ఉండి దోమలు ఈగలు అధికమై నిద్రలేని రాత్రులు గడుపుతున్నాము. కాలనీలో 18 ఫీట్ల మట్టి రోడ్డు ఉన్నప్పటికీ మురుగు నీటితో మూసుకుపోయింది. గ్రామ పంచాయతీ అధికారులు స్పందించి వర్షాకాలం వెళ్లేంతవరకైనా రోడ్డుకు మొరం పోయించి, నడవడానికి దారిని సాఫ్ చేయాలన్నారు. ఇకనైనా అధికారులు, ప్రభుత్వం, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మా కాలనీ పరిసరాలను పరిశీలించి సిసి రోడ్డు, సైడ్ కాలువలు, కరెంటు సౌకర్యాలు కల్పించాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో పస్తం వీరస్వామి, ఎదురుగట్ల రాజు, ఎదురుగట్ల లక్ష్మణ్, పస్తం రజనీకాంత్, పస్తం మహేందర్, పస్తం యాకయ్య, ఊర మల్లేష్, పత్రి రమేష్, పస్తం రాజు, ఎదురుగట్ల గుసాయి, పస్తం సారయ్య, పస్తం నితిన్, చిరుపాటి వెంకన్న, ఎదురుగట్ల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఓర్వలేకనే అసత్యపు ఆరోపణలు



**ప్రజాజ్యోతి -మొగుళ్ళపల్లి (జూలై 29) :** కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు చూసి ఓర్వలేకనే ప్రతిపక్షం నాయకులు అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని చిట్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రఫీ అన్నారు. మంగళవారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పేద ప్రజలకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులకు డబ్బులు తీసుకొని పంపిణి చేస్తున్నారని ప్రతిపక్షం నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారని తెలిపారు. ఏ గ్రామంలోనైనా లబ్ధిదారుల నుండి డబ్బులు తీసుకున్నట్లు నిరూపిస్తే ఎలాంటి శిక్షకైనా సిద్ధమని సవాల్ విసిరారు. గత పది సంవత్సరాల పాలనలో ఏ ఒక్కరికి కూడా రేషన్ కార్డు ఇవ్వలేదన్నారు. పదేండ్ల పాలనలో చేయలేని అభివృద్ధి పనులు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుంటే చూసి ఓర్వలేక ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని రానున్న ఎన్నికల్లో ప్రజలవద్దకు పోలేనిపరిస్థితి ఉన్నందున ఇలాంటి అబద్ధపు ప్రచారాలు చేస్తూ ప్రజల మెప్పు పొందాలని ఆరాటపడుతున్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు కుమారస్వామి,జిల్లా ప్రధాన కార్యదర్శి మండ రవీందర్, టౌన్ అధ్యక్షులు క్యాతరాజు రమేష్,నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి, బక్కిరెడ్డి, ప్రకాష్ రావు,లింగయ్య, రాములు, విజయ్ రావు,లింగారెడ్డి, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లను త్వరగా నిర్మించుకోవాలి..!

**- వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా**
**- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులకు సూచించిన కలెక్టర్**



**సంగెం, జూలై 29 (ప్రజాజ్యోతి) :** వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా మంగళవారం రోజున సంగెం మండలంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహిం చారు. గవిచర్ల గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని పరిశీ లించారు. త్వరితగతిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేయాలని, ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. పురోగతిలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులు త్వరగా పూర్తి చేయాలని లబ్ధిదారులతో మాట్లాడారు. ప్రభుత్వం ఇచ్చిన నిర్ణీత సమయంలో లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్లు కట్టుకోవాల న్నారు. నిరుపేదలకు సొంత ఇంటి కల నెరవేర్చాలని లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిం దన్నారు. లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిడిఓ కే.రవీందర్, ఆయా శాఖల అధికా రులు మండల నాయకులు లబ్ధిదారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ శాస్త్రవేత్తలు పంట క్షేత్రాలు సందర్శన

**పాల్గొన్న వ్యవసాయ అధికారి రాజ్ కుమార్**



**ఎల్కతుర్తి జూలై 29 (ప్రజాజ్యోతి) :** ఎల్కతుర్తి మండలంలోని పెంచికల్పేట,వల్బాపూర్ గ్రామాలలో ఏరువాక కేంద్రం వరంగల్ శాస్త్రవేత్తలు డాక్టర్ విజయభాస్కర్,నాగభూషణం, విశ్వతేజ, వ్యవసాయ అధికారి రాజ్ కుమార్ తో కలిసి పంట క్షేత్రాలను సందర్శించారు. వీరు మొక్కజొన్నలో, పత్తిలో రసం పీల్చు పురుగుల బెడద ఉందని గ్రహించారు. మొక్కజొన్నలో కొత్తగా బ్లాక్ టిప్స్ గుర్తించారు వీటి నివారణకు రైతులకు సస్యరక్షణ పద్ధతులను వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు తిరుపతి గ్రామ రైతులు పాల్గొన్నారు.

## శ్రావణ నాగపంచమి జంటనాగేంద్ర స్వామి ఆరాధన

**- సంతాన ఫలదాయకం జంటనాగేంద్ర స్వామి పూజ**
**- ఆలయ అర్చకులు శ్రీ సదానిరంజన్ సిద్ధాంతి**



**ఎల్కతుర్తి జులై 29 (ప్రజాజ్యోతి):** ఎల్కతుర్తి మండలం వల్లభాపురం గ్రామం శ్రీ పశుపతినాథ్ దేవాల యం (శివాలయంలో) శ్రీ విశ్వా వసు నామ సంవత్సరం దక్షిణాయ నం వర్షఋతువు శ్రావణమాసం ప్రథమ మంగళవారం నాగపంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ పశుపతినాథ్ దేవాలయం (శివాల యంలో) ప్రత్యేక పూజలలో కళాశ గనాధిపతి పూజ, శ్రీ పశుపతినాథ్ స్వామికి పంచామృత సహిత రుద్రా భిషేకం, జంట నాగేంద్ర స్వామివారికి అష్టోత్తర బిల్వార్చన, సాముహిక అర్చనలు నిర్వహించామని ఆలయ అర్చకులు ధూప దీప నైవేద్య అర్చక సంఘం మండల అధ్యక్షులు శ్రీ సదానిరంజన్ సిద్ధాంతి తెలియజేశారు. వల్బాపూర్,చుట్టూ పక్కన గ్రామాలలోని ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జంట నాగేంద్ర స్వామివారికి మొక్కలు చెల్లించుకున్నారు. తదనంతరము ఆలయమునకు వచ్చిన భక్తులందరికీ తీర్థ ప్రసాద వితరణ చేసి వేదఆశీర్వచనాలు అందిం చారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు శ్రీ సదానిరంజన్ సిద్ధాంతి ఆలయ కమిటీ చైర్మన్ గంజి భావనఋషి, సభ్యులు పాలనీ రామారావు,కొండ సదానందం,మహేందర్, విష్ణుమూర్తి విజయశ్రీ, రమాదేవి, కావ్య,స్వప్న, శ్రీదేవి, సుష్మిత,లయశ్రీ, వీణా,రమ, సరోజన భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆరె కులస్తులకు ఓబీసీ సాధనకు కోసం ఢిల్లీకి చేరిన నేతలు

**- ఆరె కులస్తులకు ఓబీసీ సర్టిఫికెట్ సాధనకు ఆరె కుల సంక్షేమ సంఘం నాయకులు**



**ఎల్కతుర్తి జులై 29 (ప్రజా జ్యోతి) :** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల పరిధిలోని వివిధ గ్రామాల నాయకులు దేశ రాజధాని ఢిల్లీకి వెళ్లారు. బుధవారం కాన్స్టిట్యూషన్ క్లబ్ ఆఫ్ ఇండియాలో జరగనున్న ఓబీసీ సెమినార్‌కు వారు హాజరుకానున్నారు. కేంద్ర మంత్రులకు వారు ఓబీసీ సర్టిఫికెట్ విషయమై వినతిపత్రం ఇవ్వనున్నారు. ఆరె కులస్తులు ఓబీసీ సర్టిఫికెట్ లేకపోవడం వల్ల ఇబ్బందులు పడుతున్నారని, అరులమైన తమకు ఓబీసీ ఇవ్వాలని కోరనున్నారు. కార్యక్రమంలో ఆరె కుల సంక్షేమ సంఘం నాయకులు హింగె భాస్కర్, సుకినె సుధాకర్ రావు, కుడితాడి చిరంజీవి, బుసారి శివాజీ, ఇరువాల సతీశ్, హింగె సోమాజీ, అంబీరు శ్రీనివాస్, అంబీరు చందర్‌రావు, చల్లా రవీందర్‌రెడ్డి, సుకినె గోపాలరావు, కుడితాడి రాజు, కుడితాడి సంతాజీ, కుడ్ల మనోహర్, తుమ్మనపల్లి రాజు బేంబిరి మనోహర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు అండగా ఎస్సార్ ఆర్ అధినేత శ్రీనివాస్ రెడ్డి

**జగన్నాథ పెల్లిలో మచ్చ యాకయ్య కుటుంబానికి పరామర్శ, నిత్యావసరాలు పంపిణీ**



**రాయపర్తి జూలై 29 ప్రజా జ్యోతి :** రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు మంగళవారం వరంగల్ జిల్లా రాయపర్తి మండలం జగన్నధపల్లి గ్రామంలోబీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు మచ్చ యాకయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీ ల బియ్యం, ఆయిల్ క్యాన్ ను సహాయంగా అందచేసిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఈ సహాయంను వారి కుటుంబ సభ్యులకు అందించిన రాయపర్తి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ ముఖ్య నాయకులు బద్దం వేణుగోపాల్ రెడ్డి, ఫౌండేషన్ ప్రతినిధి గజావెల్లి ప్రసాద్, మండల పార్టీ ఎస్సి సెల్ అధ్యక్షులు గారే నర్సయ్య, మండల పార్టీ ముఖ్య నాయకులు సంకినేని ఎల్లస్వామి, ఉబ్బని సింహాద్రి, స్థానిక నాయకులు అయిన గ్రామ పార్టీ అధ్యక్షులు అనంతుల కృష్ణ రెడ్డి, పార్టీ ముఖ్య నాయకులు డికొండ సంతోష్, కందుకూరి సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లకు బేస్మెంట్ లెవెల్ బిల్లు మంజూరు

**రాయపర్తి జూలై 29 ప్రజాజ్యోతి :** సీఎం రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డికి అభినందనలు తెలిపిన గ్రామస్తులు. పాలకుర్తి నియోజకవర్గంలోని రాయపర్తి మండలం కిష్టాపురం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణములో లబ్ధిదారులకు బేస్మెంట్ లేవల్ బిల్లు రావడం జరిగింది. దీంతో గ్రామస్తులు ఇందిరమ్మలబ్ధిదారులు బచ్చల యకయ్యా, కొట్టం రాంరెడ్డి, గిరి కత్తుల వెంకటమ్మ బిల్లు పాసైనందుకు రాష్ట్ర ముఖ్యమంత్ర ఏనుముల రేవంత్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే మన ప్రియతమ నాయకురాలు యశస్విని రెడ్డికి టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి కి ప్రజా ప్రభుత్వానికి అభినందనలు తెలిపారు.

## రైల్వే స్టేషన్ వద్ద గుర్తుతెలియని మృతదేహం లభ్యం

మిర్యాలగూడ, జులై 29,(ప్రజాజ్యోతి): మిర్యాలగూడ రైల్వే స్టేషన్ సమీపంలో సోమవారం రాత్రి గుర్తు తెలియని పురుషుని మృతదేహం లభ్యమైనట్లు రూరల్ ఎస్సై ఎస్. లక్ష్మయ్య తెలిపారు. స్టేషన్ పరిసరాలలోని ఆర్పిఎఫ్ కొత్త బిల్డింగ్ కు సమీపంలో వాటర్ ట్యాంక్ తండాకు వెళ్లే రోడ్డు వద్ద సుమారు 50 నుండి 55 సంవత్సరాల వయసుగల వ్యక్తి చనిపోయి ఉండటం గమనించిన రైల్వే పోలీసులు రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్న పోలీసులు ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురీ లో భద్రపరిచారు. మృతుడి ఒంటిపై బ్లూ కలర్ డ్రాయర్ తప్ప ఏ ఆచ్ఛాధనా లేదని,వారం రోజు రోజుల నుండి రైల్వే స్టేషన్ పరిసరాలలో భిక్షాటన చేస్తూ ఉండేవాడని స్థానికులు తెలిపినట్లు చెప్పారు. మృతిని ఆచూకీ తెలిసినవారు పోలీసులకు సమాచారం అందజేయాలని కోరారు. సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై లక్ష్మయ్య తెలిపారు.



## నూతన ప్రెస్ క్లబ్ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

మునగాల జులై 29 (ప్రజా జ్యోతి):



మునగాల ప్రెస్ క్లబ్ నూతన కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులు అలుగుబెల్లి వెంకటరెడ్డి , గౌరవ సలహాదారులు కాంచాని కృష్ణమూర్తి , అధ్యక్షులుగా సంగేపు ఉపేందర్, ఉపాధ్యక్షులుగా అనంతుల వెంకట్రామ నరసయ్య (కృష్ణ), ప్రధాన కార్యదర్శిగా లింగంపల్లి నాగబాబు, కోశాధికారి సుంకరి సతీష్, సహాయ కార్యదర్శిగా బంగారపు శ్రీను, పి .సందీప్, పాతకోట్ల నాగరాజు, తోకల సైదులు, కార్యవర్గ సభ్యులుగా పాముల రాఘవేందర్ ,ఎస్ కె నాగుల్ మీరా, అనంతల శ్రీను, రాయల సతీష్, ఎం. శ్రీను, ఎం. రవి లను ఎన్నుకున్నారు.

## జడ్జిని సన్మానించిన తుంగతుర్తి బార్ అసోసియేషన్ సభ్యులు

తుంగతుర్తి, జులై 29,(ప్రజా జ్యోతి): తెలంగాణ జడ్జిల అసోసియేషన్ ఎన్నికల్లో కార్యవర్గ సభ్యుని గా గెలిచిన తుంగతుర్తి జూనియర్ సివిల్ జడ్జి మహమ్మద్ గౌస్ పాషా ను తుంగతుర్తి బార్ అసోసియేషన్



సభ్యులు మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు జ్ఞాన సుందర్ మాట్లాడుతూ.. తుంగతుర్తి కోర్టుకు న్యాయమూర్తిగా గా మహమ్మద్ గౌస్ పాషా వచ్చిన తర్వాత కేసుల పరిస్కారం రాకెట్ స్పీడ్ లో జరుగుతున్నాయన్నారు.త్వరలో నూతన కోర్టు భవనానికి శంకుస్థాపన చేసి సాధ్యమైనంత మేరకు పవన నిర్మాణం పూర్తిచేసే విధంగా కృషి చేయాలని జడ్జిని కోరారు.కక్షిదారులకు న్యాయవాదులకు,ఉద్యోగ సిబ్బంది ఇబ్బంది ఇక్కట్లు తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ కారింగుల వెంకటేశ్వర్లు, జనరల్ సెక్రటరీ పర్విన్ వజీర్, జాయింట్ సెక్రటరీ రవికుమార్, సీనియర్ న్యాయవాదు టి. సత్యనాయణ, కుమారస్వామి, జిలకర చంద్రమౌళి, బి.రాజారామ్, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## బోనస్ పేరు చెప్పి బోగస్ మాటలు

మునగాల జులై 29 (ప్రజాజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం సన్న రకం ధాన్యానికి బోనస్ చెల్లిస్తామని చెప్పిందంతా బోగస్ అని



తేలిపోయిందనీ మునగాల మాజీ జెడ్పిటిసి సభ్యులు కోల ఉపేందర్ రావు అన్నారు. యాసంగి సీజన్లో ప్రభుత్వానికి విక్రయించిన ధాన్యానికి ఇప్పటివరకు బోనస్ రాకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం అని ఆయన అన్నారు. దీంతో సన్నాలు సాగు చేసిన రైతుల ఆశలు అడియాశలు అయ్యాయి. ధాన్యం కొను గోలు కేంద్రాల్లోనే అమ్మితే మద్దతు ధర రూ. 2320తో పాటు రూ. 500 బోనస్ ఇస్తామనడంతో ధాన్యాన్ని బయట అమ్మ కుండా కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించారు. క్వింటాలు ధాన్యానికి 5కిలోల తరుగుపోతున్నా బోనస్ వస్తుందనే ఆశతో కొనుగోలు కేంద్రాల్లో అమ్మితే తీరా మద్దతు ధర రూ. 2320 మాత్ర మే చెల్లిస్తోంది. మద్దతు ధర డబ్బులే ఖాతాలో పడినట్లు మెసేజ్ రావడంతో రైతులు అయోమ యంలో పడ్డారు. అధికారులను అడిగితే సమాధానం దాట వేస్తున్నారని వాపోతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆ పార్టీకి బుద్ధి చెప్పేందుకు రైతులంతా ఏకం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మాతంగి వెంకన్న, బీసీ సంఘం నాయకులు కోల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 10 జరిగే డి జె ఎఫ్ రాష్ట్ర మహాసభ ను విజయవంతం చేయాలి

### డీజే ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఓరుగంటి శ్రీనివాస్

తుంగతుర్తి, జులై 29,(ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్రంలోని జర్నలిస్టుల హక్కుల సాధన కోసం ఆగస్టు 10న పెద్దపల్లిలో జరిగే డీజే ఎఫ్ రాష్ట్ర మహాసభను విజయవంతం చేయాలని బీజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఓరుగంటి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ఎస్సై క్రాంతి కుమార్, డిసిసిబి డైరెక్టర్ సహకార సొసైటీ చైర్మన్ గుడిపాటి సైదులు, ప్రభుత్వ దవాఖాన సూపర్డెంట్ డాక్టర్ నిర్మల్ కుమార్ చేతుల



మీదుగా పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ, ఎటువంటి జీతభత్యాలు లేకుండా పనిచేస్తున్న జర్నలిస్టుల హక్కులకు ప్రభుత్వం ఆమోదం తెలపాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో డి జె ఎఫ్ మండల అధ్యక్షుడు గుండగాని రాము, జిల్లా బాధ్యులు కొండగడుపుల ఎల్లయ్య, కోశాధికారి ఇరుగు సైదులు గౌరవ సలహాదారులు షేక్ దస్తగిరి, రామకృష్ణ, ఉమేష్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు

# నాగార్జున సాగర్ క్రస్ట్ గేట్ల ద్వారా నీటిని దిగువకు విడుదల

**రాష్ట్రంలోని ప్రాజెక్టులను పూడిక తీసి ఆధునికరిస్తాం**

**రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**నాగార్జునసాగర్ ప్రాజెక్టు చరిత్రలో మొదటిసారిగా 18 సంవత్సరాల తర్వాత జూలై నెలలోనే సాగునీటి విడుదల**

**నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఒక ఆధునిక దేవాలయం**

**రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

నల్గొండ జులై 29(ప్రజాజ్యోతి ప్రతినిధి): రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టులను ఆధునికరిస్తామని, అలాగే పూడిక తీస్తామని, రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖల మంత్రి, నల్గొండ జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ల తో కలిసి నాగార్జునసాగర్ క్రస్ట్ గేట్లను ఎత్తి నీటిని దిగువకు వదిలారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ స్వర్గీయ ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ చేతుల మీదుగా శంకుస్థాపన చేయబడిన



నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఒక ఆధునిక దేవాలయం అని అన్నారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు ద్వారా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ల లోని 22 లక్షల ఎకరాలకు సాగునీరుతుందని చెప్పారు. జవహర్ కుడి కాలువ ద్వారా 11.74 లక్షల ఎకరాలు, లాల్ బహుదూర్ ఎడమ కాలువ ద్వారా 10. 38 లక్షల ఎకరాలకు నీరు అందిస్తున్నట్లు వెల్లడించారు. తెలంగాణలో మొత్తం 6 లక్షల 50వేల ఎకరాలకు సాగు నీరు



అందుతుండగా, నల్గొండ జిల్లాలో 1,50,000 ఎకరాలు, సూర్యాపేట జిల్లాలో రెండు లక్షల 30 వేల ఎకరాలు, ఖమ్మం జిల్లాలో రెండున్నర లక్ష ఎకరాలకు ఆయకట్టుకు నాగార్జునసాగర్ ప్రాజెక్టు ద్వారా సాగునీరందుతున్నదని తెలిపారు. 2005 సంవత్సరంలో నాగార్జున సాగర్ ప్రాజెక్టు స్వర్ణోత్సవాలు. నిర్వహించడం జరిగిందని చెప్పారు. తను ఆరుసార్లు శాసనసభ్యుడిగా, ఒకసారి పార్లమెంటు సభ్యునిగా ఉంటూ ఇప్పుడు ఇరిగేషన్ ప్రాజెక్టు మంత్రిగా నాగార్జున సాగర్ ద్వారా నీటిని వదలడం సంతోషంగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో తమ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత గత వానాకాలం,యాసంగి , వానాకాలం కలిసి రెండు లక్షల 81 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని. పండించడం జరిగిందని, ఇందులో నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ పాత్ర ముఖ్యమని అన్నారు. సాగునీటితో పాటు నాగార్జునసాగర్ పవర్ ప్రాజెక్ట్ ద్వారా గడచిన 4 రోజులుగా 30000 క్యూసెక్కుల నీటిని తో పూర్తిస్థాయిలో, 700 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి చేశామన్నారు. నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి, మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, రాష్ట్ర పౌరసరఫరాల ప్రిన్సిపల్ సెక్రెటరీ డిఎస్ చౌహాన్, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శరత్ చంద్ర పవర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, జిల్లా ప్రాజెక్టుల చీఫ్ ఇంజనీర్ అజయ్ కుమార్, నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఎస్ ఈ మల్లికార్జునరావు, నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారులు ఉన్నారు. కాగా నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ ద్వారా మంత్రులు 6 క్రస్ట్ గేట్ల ద్వారా నీటిని దిగువ కు వదిలిన తర్వాత అధికారులు 14 గేట్ల ద్వారా 10932 క్యూసెక్కుల నీరు వదిలారు. మంగళవారం సాయంత్రం వరకు 20 గేట్ల ద్వారా 2 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువ ప్రాంతానికి వదలనున్నట్లు ప్రాజెక్ట్ అధికారులు తెలిపారు. అనంతరం మంత్రులు,అధికారులు నాగార్జున సాగర్ ఎడమ కాలువ ను సందర్శించి కృష్ణ జలాలకు పుష్పాభిషేకం చేశారు.

## అసమానతలు లేని సమాజ నిర్మాణమే కమ్యూనిస్టు లక్ష్యం

**42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలి**

**జిల్లాలోని బునాదిగాని కాలువ, పిల్లాయిపల్లి కాలువ, గంధమల్ల రిజర్వాయర్ పూర్తి చేయుటకై ఉద్యమాలకు సిద్ధం కావాలి**

**ఆపరేషన్ కగార్ పేరుతో కమ్యూనిజాన్ని అంతం చేయలేరు..**

వలిగొండ జులై 29 (ప్రజా జ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం బీసీ బిల్లును అసెంబ్లీలో ప్రవే పెట్టద%శీ%తో అందులో అన్ని రాజకీయ పార్టీల ఆమోదం తెలిపిన కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ అధికారంలో ఉన్న పార్లమెంట్లో దాని ప్రవేశ పెట్టకుండా ఆదుకుంటుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ఆరోపించారు.

మంగళవారం రోజున సిపిఐ యాదాద్రి భువనగిరి జిల్లా 4వ మహాసభ వలిగొండ మండల కేంద్రంలోని సాయి గణేష్ ఫంక్షన్ హాల్ లో జరిగింది. మహాసభ సందర్భంగా ఏర్పాటు చేసిన సిపిఐ జెండాను లిసిపిఐ జాతీయ సమితి సభ్యులు, మాజీ ఎమ్మెల్యే, పల్లా వెంకట్ రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం మహాసభ ప్రారంభ ఉపన్యాసంలో సాంబశివ రావు మాట్లాడుతూ ప్రపంచంలో అత్యంత శ్రమజీవులు, కార్మికులు కలిగిన పెద్ద పార్టీ కమ్యూనిస్టు అని ప్రపంచంలో ఏ దేశంలోనైనా కమ్యూనిస్టులు ఉంటున్నారని గుర్తు చేశారు. కాంగ్రెస్, బిజెపి లాంటి ఇతర బూర్జువా పార్టీలు వారి ప్రాంతాలకు పరిమిత మైతారని అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాలుగా పూర్తి చేసుకుందని, పేదల పక్షాన నిలబడేది ఎర్ర జెండా పార్టీ అని ఆయన కొనియాడారు. ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టులను అమిత్ షా 2026 మార్చి వరకు అంతం చేస్తామని చెప్పడం దుర్మార్గం అన్నారు. మావోయిస్టులు అంటే ఎవరో కాదని,వారు మనవాళ్లేనని ఆపరేషన్ కగార్ పేరు తో చంపడం అటవీక న్యాయమా అని ప్రశ్నించారు. దేశంలో మావోయిస్టులను చంపుతుంటే ప్రశ్నించింది సిపిఐ మాత్రమేనని. అన్ని రాజకీయ పార్టీలను ఏకం చేసి కగార్ ఆపరేషన్ ఆపాలని నిలదీసిందన్నారు. దేశంలో దోపిడీ చేసేవారు చట్టసభలలో ఉంటే ప్రజల కోసం పనిచేసేవారు అడవులలో, రోడ్లమీద ప్రజల మధ్య ఉంటే పాలకులు వీరిపై అక్రమంగా



పెట్టిన కేసులతో, నిర్బంధంతో జైల్లో ఉన్నారని వీరిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజల పైన ఉందన్నారు. భారతదేశంలో ఎప్పుడో ఒకప్పుడు కమ్యూనిస్టుల రాజ్యం వస్తుందన్నారు. వివిధ కారణాల వల్ల విడిపోయిన కమ్యూనిస్టులంతా బేషజాలాలు వదిలేసి ఒక తాటిపై వస్తే దోపిడి వర్గాల రాజ్యాన్ని కూల్చవచ్చు అన్నారు. గత పదేళ్ల రాష్ట్రంలో నియంతృత పోకడ అవలంబించిన కేసీఆర్ ను గద్దె ఎక్కనివ్వకుండా ఓడించడంలో సిపిఐ ప్రధాన భూమిక పోషించిందన్నారు.

ఆగస్టు మాసంలో స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతున్నాయని ఈ ఎన్నికలలో కమ్యూనిస్టు అభ్యర్థులు అధిక స్థానంలో గెలుపొందాలని ప్రస్తుతం నడుస్తున్న పొత్తు ధర్మాన్ని పాటించడంతోపాటు స్థానికంగా ఉన్న రాజకీయ పరిణామాలను పరిగణలోకి తీసుకొని ఎన్నికలకు వెళ్లాలని సూచించారు. మునుగోడు ఉప ఎన్నికల్లో సిపిఐ బాలాన్ని చూపించడం జరిగిందని తెలంగాణ రాష్ట్రంలో బిజెపిని అడుగుపెట్టనివ్వకుండా ఉప ఎన్నికల్లో బిజెపి ఓడించడం జరిగిందన్నారు. ఎన్నికల పొత్తులో భాగంగా రాష్ట్రంలో కాంగ్రెస్ కి మద్దతు ఇచ్చినప్పటికీ జిల్లాలో ఉన్న ప్రధానమైన సమస్యలపై పోరాడవలసిన అవసరం కమ్యూనిస్టులకు ఉందన్నారు. ఉమ్మడి జిల్లాలో సిపిఐ అనేక సమస్యలపై రాజీ లేని పోరాటాలు నిర్వహించిన చరిత్ర ఉందని, నాడు నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నడిపిన మహోత్తరమైన చరిత్ర జిల్లాకే దక్కిందన్నారు. జిల్లాలో పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులను ప్రభుత్వం పూర్తి చేయకుంటే జిల్లాలో దిగ్బంధం చేసేందుకు పార్టీ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. డిసెంబర్ 26న ఖమ్మం జిల్లాలో జరిగే సిపిఐ 100 వసంతాల జాతీయ స్థాయి ముగింపు బహిరంగ సభకు దేశం నలుమూల నుండి లక్షలాదిమంది తరలివస్తున్నారని అన్నారు.

ఈ మహాసభకు బోడ సుదర్శన్, బండి జంగమ్మ, చేడే చంద్రయ్య, అధ్యక్ష వర్గం వహించగా మాసభలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు యానాల దామోదర్ రెడ్డి, బోలోగాని సత్యనారాయణ కార్యవర్గ సభ్యులు కల్లెం కృష్ణ, కొల్లూరి రాజయ్య, ఎండీ ఇమ్రాన్, బచ్చనగోని గాలయ్య, ఉప్పల ముత్యాలు, చెక్క వెంకటేష్, కుసుమని హరిచంద్ర, ఏశాల అశోక్, ప్రజా నాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు కురిమిద్ద శ్రీనివాస్, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పాశికంటి లక్ష్మీ నరసయ్య, స్వాతంత్ర సమరయోధులు బత్తిని యాదగిరి, వలిగొండ మండల కార్యదర్శి సలిగంజి వీరస్వామి, సహాయ కార్యదర్శి ఎల్లంకి మహేష్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఎలగందుల అంజయ్య, పోలేపాక యాదయ్య, నాయకులు పులిపలుపుల మల్లేష్, పట్టణ కార్యదర్శి సల్వార్డి రవీందర్, బాలగోని సత్యనారాయణ, అంబటి అంజయ్య, కోయగూర రా%శీ% మల్లు, సుద్దాల సాయికుమార్, బోడిగే సుదర్శన్, బోడ సునీత, మారోజు నరసింహ చారి, నార్కట్ పల్లి మచ్చగిరి, ఆంజనేయులు, బంధయ్య, యాస జనార్దన్ రెడ్డి, సలిగంజి కృష్ణ కుమార్, కట్ల యాదగిరి, చొప్పరి వెంకటేశం పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు

### అడిషనల్ కలెక్టర్ రాంబాబు

కోదాడ టౌన్, జూలై 29 (ప్రజా జ్యోతి): అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు పంపిణీ జరుగుతుందని అడిషనల్ కలెక్టర్ పి. రాంబాబు అన్నారు. మంగళవారం



మంగళవారం కోదాడ పట్టణంలోని ఆర్ఎస్పి ఫంక్షన్లో నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం పేదలను వారి కుటుంబాలను ఆదుకోవాలని సన్న బియ్యం, నూతన రేషన్ కార్డులను అందజేస్తున్నామని తెలిపారు, అందరు జాగ్రత్త గా రేషన్ కార్డును భద్రపరచుకోవాలని, ప్రతి సంక్షేమ పథకాలకు ఇది ఉపయేగంగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కోదాడ డివిజన్ రెవెన్యూ అధికారి సూర్యనారాయణ,జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు, తాసిల్దార్ వాజిద్ అలీ, మండల పార్టీ అధ్యక్షుడు తుమాటి వరప్రసాద్ రెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఈర్ల సీతారాం రెడ్డి, మాజీ ఎంపీపీ మల్లెల రాణి, పిఏసిఎస్ చైర్మన్లు, కొత్త రఘుపతి, శ్రీనివాసరావు, మందలపు శేషు, పాలకి సురేష్ లబ్ధిదారుల తదితరులు పాల్గొన్నారు.

## చేయూత పెన్షన్ దారుల జిల్లా సన్నాకసభను విజయవంతం చేయండి

**-ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధాన కార్యదర్శి పాతకోట్ల నాగరాజు మాదిగ**

మునగాల జూలై 29 (ప్రజా జ్యోతి): ఆగస్టు ఒకటో తేదీన హుజూర్నగర్ కేంద్రంలో జరిగే చేయూతపెన్షన్ దారుల జిల్లాసన్నాక సభను ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి పాతకోట్ల నాగరాజు మాదిగ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మునగాల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈసభకు ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ హాజరవుతున్నారని కావున వితంతువులు, ఒంటరి మహిళలు, ఆసరా పెన్షన్ దారులు పెద్ద ఎత్తున హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు, అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ



ప్రకారం వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలకు 4000/బి రూపాయలు, వికలాంగులకు 6000/బి రూపాయలు పూర్తిగా అంగవైకల్యం కలిగిన వారికి 15 వేల రూపాయలు పెన్షన్, పెంచాలని ఆగస్టు 13న హైదరాబాదులో జరిగే వికలాంగుల ఆసరా పింఛన్ మహా గర్జన సభను జయప్రదం చేయుట కొరకే ఆగస్టు 1న హుజూర్నగర్ లో వికలాంగుల చేయూత ఆసరా పెన్షన్ మహాసభ జరుగుతుందని వారు తెలిపారు. ఈ యొక్క సన్నాక సభను అత్యధిక జనాభా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## సీజనల్ వ్యాధుల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి

తుంగతుర్తి, జులై 29,(ప్రజా జ్యోతి): వర్షాకాలంలో వ్యాప్ చెందే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ బైన రమ్య సూచించారు. మండల పరిధిలోని అన్నారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ బైన రమ్య మాట్లాడుతూ.. సిజనల్ వ్యాధుల ప్రబలే అవకాశం ఉన్నందున విద్యార్థులందరూ అప్రమత్తంగా ఉండాలని, మీకు సీజనల్ వ్యాధులపై అవగాహన ఉంటే మీ కుటుంబాలు, బందువు లతో పాటు మీ గ్రామాలలో



మీరు అవహగహన కల్పించగలరనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామనీ తెలియజేశారు. ఈ సందర్భంగా సీజనల్ వ్యాధుల నియంత్రణ కోసం తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. కాచి చల్లార్చిన నీటినే త్రాగాలని, త్రాగు నీటి వనరులన్నింటికి తప్పక క్లోరినేషన్ చేయాలని,పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని,నిలువ ఆహార పదార్థాలను కుళ్లిపోయిన పండ్లు, కూరగాయలు తినకూడదని, వేడి వేడి ఆహారపదార్థాలను మాత్రమే తినాలని అన్నారు.ఆహారం తీసుకునే ముందు, మల విసర్జన తర్వాత చేతులను శుభ్రంగా కడుక్కోవాలని,దోమలు పుట్టకుండా, కుట్టకుండా నీరు నిల్వ లేకుండా చూడాలని, ప్రతి కుటుంబం వారంలో ఒకరోజు డ్రై డే ని పాటించాలని,ఏ విధమైన అనారోగ్యం అనిపించిన సమీపం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని లేదా ఆరోగ్య కార్యకర్తను సంప్రదించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి కె రవికుమార్,హెల్త్ అసిస్టెంట్స్ గాజుల సోమన్న ,ఆశాలు చిత్తలూరి రమ, బైరు లీలమ్మ, వడ్లకొండ మేరమ్మ, బుర్ర పద్మ, ప్రధానోపాధ్యాయురాలు సునీత రాణి,విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాల వసతి గృహాన్ని సందర్శించిన మండల పరిషత్ అభివృద్ధి అధికారి జలంధర్ రెడ్డి

వలిగొండ జులై 29( ప్రజా జ్యోతి) మండల పరిధిలోని లోతుకుంట గ్రామంలోని ఆదర్శ పాఠశాల వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆదేశాల మేరకు సోమవారం రాత్రి మండల పరిషత్ అభివృద్ధి అధికారి జలంధర్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా హాస్టల్లో పైప్ లైన్ రిపేరు, లైట్లు ఫ్యాన్లు కిటికీలకు జాలి, డ్రైనేజీ సమస్యలు, మంచినీటి సమస్య, స్నానానికి వేడి నీళ్లు రాకపోవడం బాత్రూం



ఏర్పాటు చేయడం, వంట చేసే మనుషులు తక్కువ ఉండడం చేతులు శుభ్రం చేసుకోవడానికి నల్లాలు ఏర్పాటు చేయడం వంటి సమస్యలు గుర్తించినట్లు ఆయన తెలిపారు. అనంతరం ఫుడ్ కమిటీ తో మాట్లాడి ప్రతిరోజు వారికి అందుతున్న మెనూ వివరాలను తెలుసుకొని, విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ పర్యవేక్షకులు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సాంబశివరావుకు వినతి పత్రం అందజేసిన ఉద్యమకారుల ఫోరం నాయకులు

వలిగొండ జులై 29 ( ప్రజా జ్యోతి) సిపిఐ రాష్ట్ర కార్యదర్శి శాసనసభ పక్ష నేత శాసనసభ్యులు కూనమనేని సాంబశివరావు కు ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఉద్యమకారులకు ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని అమలు చేయించి ఉద్యమకారుల ఆకాంక్షను నెరవేర్చే దిశగా ప్రయత్నం చేయాలని ఆయను ఈ సందర్భంగా కోరారు. అనంతరం ఉ ద్య మ కా ర ు ల క ు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని అమలు చేయాలని గత



అసెంబ్లీలో ప్రస్తావించినందుకు ఆయనకు శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగు అంజన్న, ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు శీలం స్వామి, ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్, ఉద్యమ కళాకారుల జిల్లా అధ్యక్షుడు మల్లం వెంకటేశం గౌడ్, బత్తి రవీందర్ గౌడ్, ఐటి పాముల పుష్ప,ఎక్కల దేవి శ్రీనివాస్ ,కదిరేని స్వామి, కన్నె కంటి శ్రీనివాసచారి, కొండూరు శ్రీరాములు, దండ మల్లికార్జున్, బొడిగెసుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలోని ప్రతి మహిళను ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం చేయాలనేదే ప్రభుత్వ లక్ష్యం

– రాష్ట్ర పంచాయితీరాజ్, మహిళా శిశుసంక్షేమ శాఖ జిల్లా ఇంచార్జిమంత్రి ధనసరి అనసూయ (సీతక్క)






**కామారెడ్డి ప్రతినిధి జూలై 29. (ప్రజాజ్యోతి)** మంగళవారం కామారెడ్డి జిల్లా దోమకొండ గ్రామంలోని శ్రీ వనదుర్గ పెద్దమ్మతల్లి కళ్యాణ మండపంలో దోమకొండ, బీబీపెట్ మండలాల్లోని లబ్ధిదారులకు నూతన ఆహార భద్రత కార్డుల పంపిణీ మరియు అదనపు సభ్యుల చేర్పు లేఖలను రాష్ట్ర పంచాయితీరాజ్, మహిళా శిశుసంక్షేమ శాఖ మరియు జిల్లా ఇంచార్జి మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) మరియు ప్రభుత్వ సలహాదారు ( ఎస్సీ, ఎస్టీ, ఒబిసి, మైనారిటీ సంక్షేమం) షబ్బీర్ అలీ లబ్ధిదారులకు అందచేశారు. ఈ సందర్భంగా దోమకొండ మండలంలోని 352 మంది లబ్ధిదారులకు, బీబీపేట్ మండంలోని 555 మంది లబ్ధిదారులకు నూతన ఆహార భద్రత కార్డుల పంపిణీ మరియు అదనపు సభ్యుల చేర్పు లేఖల పంపిణీ చేశారు. జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క మాట్లాడుతూ 2004 నుండి 2014 వరకు పేద వారికి ప్రభుత్వం రేషన్ కార్డులను అందించిందని, తిరిగి మంగళవారం పంపిణీ చేసుకోవడం జరుగుతుందని అన్నారు. రేషన్ కార్డు ద్వారా ఇంట్లో ప్రతి ఒక్కరికి 6 కిలోల బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని, దీని ద్వారా ఒక్క బియ్యం కొరకు పెట్టే ఖర్చు ఎంత తగ్గుతుందో ఒక సారి ఆలోచించుకోవాలని అన్నారు. పేదల కడుపు నింపడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని. మూడు నెలలకు సరిపడా సరుకులు ముందస్తు గానే ఇవ్వడం జరుగుతుందని తెలిపారు, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, వడ్డీలేని రుణాలు అన్ని కేవలం మహిళల పేరిట మాత్రమే ఇవ్వడం జరుగుతుందని. మహిళలు సంతోషంగా ఉంటేనే సమాజం, కుటుంబం బాగుంటుందని భావించి ప్రభుత్వం ఏర్పడ్డ మొదటగా చేతిలో చిల్లీ గవ్వ లేక పోయిన చదువుకోడానికి, పనులకు వెళ్లే అడ కూతుళ్ళకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామనీ, దేశంలో ఎక్కడ లేని విధంగా పేదింటి బిడ్డల కోసం 500 లకే గ్యాస్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, ప్రస్తుతం మహిళా సంఘ సభ్యులకు వడ్డీ భారం పడకుండా 26 వేల కోట్ల రూపాయలు ఇస్తున్నామని, కోటి రూపాయలు స్త్రీ నిధి అందిస్తున్నామని, ఈ డబ్బులను వృధా చేసుకోరాదని అన్నారు. మహిళా సంఘంలో ఎవరైన ఆపతిలో ఉంటే వారికి ఆ సమయంలో వడ్డీ లేని రుణాలు ఇవ్వడంతో పాటు , ప్రదవశాత్తు మహిళ చనిపోయే వారికి 10 లక్షల ప్రమాద బీమా ఇవ్వడం జరుగుతుందని, ఇప్పటి వరకూ చనిపోయిన వారికి 40 కోట్ల రూపాయలను, ప్రతిఒక్కరికి 10 లక్షల చొప్పున ఇవ్వడం జరిగిందని స్పష్టం చేశారు. మహిళా సంఘంలో రుణం తీసుకున్న తర్వాత అనుకొని కారణాలతో మహిళా చనిపోతే ఆ రుణభారం వారి కుటుంబాలపై పడకుండా 2 లక్షల రూపాయలు ప్రభుత్వం మాఫీ చేస్తుందని, అదేవిధంగా 60 ఏండ్లు దాటిన మహిళకు, 15 సంవత్సరాలు దాటిని బాలికలకు మహిళా సంఘంలో సభ్యులుగా ప్రభుత్వం అవకాశం కల్పిస్తుందని తెలిపారు. ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని. ఇళ్లు కట్టుకునే ఆర్థిక స్థోమత లేని వారికి మహిళా సంఘాల ద్వారా రుణం కూడా ఇప్పిస్తామని, రాష్ట్ర వ్యాప్తంగా మహిళా సంఘాల మహిళలకు ప్రతి నెల అద్దె బస్సుల రాబడిని అందించడం జరిగిందని అంతేకాకుండా కుట్టు మిషన్ పై ఆధారపడిన వారికి స్కూల్ యూనిఫామ్ పని అప్పగించడం, పెట్రోల్ బ్యాంకులు ఇప్పించడం జరుగుతుందని, ప్రభుత్వం ఏదైనా పేదలకు రేషన్ కార్డు ద్వారా బియ్యం పంపిణీ చేయడం ఆగకూడదని గతంలోనే చట్టం తీసుకురావడం జరిగిందని తెలిపారు. తల్లి దండ్రుల లేని పిల్లకు మిషన్ వాత్స్యాల కార్యక్రమం కింద నెలకు సబ్సిడీ అందిస్తున్నామని, ఆరోగ్య శ్రీ అవకాశం కూడా కల్పించడం జరుగుతుందని అన్నారు. షబీర్ అలీ లబ్ధిదారులను ఉద్దేశించి మాట్లాడుతూ దాదాపు 13 సంవత్సరాల తరువాత నూతన రేషన్ కార్డులు దాదాపు 4 వేల పైన పంపిణీ చేయడం జరిగిందని, కొత్తగా పిల్లల పేర్లు రేషన్ కార్డులలో జమ చేయడం జరిగిందని, ఇది నిరంతర ప్రక్రియ అని, ఎప్పటికప్పుడు నూతన రేషన్ కార్డులు పంపిణీ చేస్తామని తెలిపారు, ఇది ఇందిరమ్మ రాజ్యమని అందరి సంక్షేమం కొరకు పని చేస్తుందని అన్నారు. లబ్ధిదారులందరికీ సన్న బియ్యం అందిస్తున్నామని, భారత దేశంలో ఏ రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ లేదని ఒక్క తెలంగాణ లోనే సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు, ప్రభుత్వం ఏర్పడ్డ కొంత కాలంలోనే అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందని, మహిళలు కోటీశ్వరులను చేయాలని పెట్రోల్ పంపులు, ఉచిత రవాణా సదుపాయం



కల్పించామని, 5 లక్షలు ఇంటి నిర్మాణం కొరకు ఇస్తున్నామని, ఇళ్ల మంజూరులో చిన్న చిన్న సమస్యలతో కొందరు లబ్ధిదారులు ఇబ్బందులకు గురవుతున్నారని వారి పట్ల సానుకూలంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. మండలం ఆర్థికంగా వెనుకబడి ఉందని 85 శాతం మహిళలు బీడీ కార్మికులకు ఉన్నారని, వారి అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని, ప్రతి ఒక్కరికి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమలో చివరిగా అనాథ పిల్లలకు ఆరోగ్య శ్రీ కార్డులను, నూతన లబ్ధిదారులకు రేషన్ కార్డులను, బ్యాంకు లింకేజి 45 సంఘాలకు 5 కోట్లు, స్త్రీనిధి ఒక కోటి రూపాయల చెక్కులను పంపిణీ చేసి వనమహోత్సవం కార్యక్రమలో భాగంగా మంత్రి, కలెక్టర్ మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, అదనపు కలెక్టర్ రెవెన్యూ విక్టర్, మార్కెట్ కమిటీ చైర్మన్, ఇందిరమ్మ ఇళ్ల కమిటీ చైర్మన్, డిఆర్డిఓ, జిల్లా సంక్షేమ అధికారి, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## నాగుల పంచమి ప్రత్యేక పూజలు



**భిక్కనూరు జూలై 29 (ప్రజా జ్యోతి)** భిక్కనూరు మండలం రామేశ్వరపల్లి గ్రామంలో నాగుల పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహిళలు నాగదేవతకు ప్రత్యేక పూజలు జరిపారు. పుట్టల దగ్గర పండ్లు ఫలహారాలు, నైవేద్యాలు సమర్పించి పూజలు చేశారు.

### నేషనల్ హైవే అథారిటీ
## ఆధ్వర్యంలో బస్సు షెల్టర్ నిర్మాణం



**బిక్కనూరు జూలై 29 (ప్రజా జ్యోతి)** బిక్కనూరు మండలం 44వ జాతీయ రహదారి పక్కన ఉన్న శ్రీ సిద్ధ రామేశ్వర నగర్ గ్రామ శివారులలో నూతనంగా బస్సు షెల్టర్ నిర్మాణ పనులను నేషనల్ హైవే అథారిటీ పీడీ శ్రీనివాస్ సోమవారం పరిశీలించారు .నిర్మాణ పనులను మరింత వేగవంతం చేయాలని సిబ్బందికి సూచించారు. ప్రయాణికుల ఇబ్బందులను గమనించి వారి సౌకర్యార్థం నేషనల్ హైవే అథారిటీ ఆధ్వర్యంలో బస్సు షెల్టర్ నిర్మాణం జరుగుతుంది అన్నారు.

## ఘనంగా నాగుల పంచమి వేడుకలు



**సదాశివనగర్ జులై 29 (ప్రజాజ్యోతి)** సదాశివనగర్ మండలంలోని గ్రామాలలో నాగుల పంచమి వేడుకలను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. మహిళలు ఆలయాల్లో పూజలు నిర్వహించారు. నాగదేవతకు పూజలు నిర్వహించి పుట్టల వద్ద పాలు పోసి ఫలహారంతో నైవేద్యం సమర్పించారు. అన్నదమ్ములకు అక్క చెల్లెలు కండ్లు కడిగి హారతి ఇచ్చారు. ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో ఉచిత ఆవుపాల పంపిణీ



**ఎడపల్లి జూలై 29 (ప్రజాజ్యోతి)** నాగుల పంచమి పురస్కరించుకొని భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో ఆడపడుచులకు ఉచితంగా ఆవు పాలను పంపిణీ చేశారు. నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం రాణాకలాన్ గ్రామంలో మంగళవారం ఉదయం హనుమాన్ ఆలయం వద్ద భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో ఆడపడుచులకు ఉచితంగా ఆవు పాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి నాగుల పంచమి రోజున ఉచితంగా ఆవు పాలను పంపిణీ చేస్తున్నామని అన్నారు. కొందరి గ్రామస్థులు మరియు దాతల సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. 25 లీటర్ల వరకు పాలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. అందరికి నాగుల పంచమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అవినాష్, శ్రీకాంత్, భరత్ యాదవ్, మహేష్, హరీష్, భాను, మల్లేష్, గంగాధర్, మురళీధర్, అనిల్ యాదవ్, సూర యోగేష్, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సీతక్కని కలిసిన సిపిఎం పార్టీ నేతలు



**భిక్కనూరు జులై 29( ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా పర్యటనలో భాగంగా పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క ను సిపిఎం పార్టీ నాయకులు కస్తూర్బా గార్డెన్లో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం సమర్పించారు. అందులో ముఖ్యంగా సిద్ధ రామేశ్వర స్వామి ఆలయానికి సంబంధించిన 1000 ఎకరాల భూమి, మరియు తిప్పాపూర్ వెంకటేశ్వర స్వామి ఆలయానికి సంబంధించిన 100 ఎకరాల భూమి మరియు జంగంపల్లిలోని 1200 ఎకరాల అసైన్మెంట్ భూమిని ప్రైవేటు వ్యక్తుల పరం కాకుండా రక్షించాలని....అదేవిధంగా లక్ష్మీదేవినిపల్లి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని ....మాచారెడ్డి, పాల్వంచ లోని స్వతంత్ర ఉద్యమకారులకు కేటాయించిన భూమిని కొందరు ప్రైవేట్ వ్యక్తులు వెంచర్లను చేసి అమ్ముకుంటున్నారని....ఇప్పటివరకు రెవెన్యూ రికార్డుల లో స్పష్టత లేదని వీటి పైన తగిన చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేకూర్చాలని వారు విజ్ఞప్తి చేశారు. బదులుగా మంత్రి కలెక్టర్ తో మాట్లాడి రికార్డులు సరి చేస్తామని, బాధితులకు న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ కార్యదర్శి చంద్రశేఖర్, జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకట్ గౌడ్, మోతీ రామ్ నాయక్, కొత్త నరసింహులు జిల్లా కమిటీ సభ్యులు అరుణ్ పాల్గొన్నారు

## ఘనంగా నాగుల పంచమి వేడుకలు

**సదాశివనగర్ జులై 29 (ప్రజాజ్యోతి)** సదాశివనగర్ మండలంలోని గ్రామాలలో నాగుల పంచమి వేడుకలను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. మహిళలు ఆలయాల్లో పూజలు నిర్వ హించారు. నాగదేవతకు పూజలు నిర్వహించి పుట్టల వద్ద పాలు పోసి ఫలహారంతో నైవేద్యం సమర్పించారు. అన్నదమ్ములకు అక్క చెల్లెలు కండ్లు కడిగి హారతి ఇచ్చారు. ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.



# ఇసన్నపల్లిలో రాపిడ్ టెస్టల నిర్వహణ




**భిక్కనూరు జూలై 29( ప్రజా జ్యోతి)** అసంక్రమిత వ్యాధుల నివారణ జిల్లా కార్యక్రమాల అధికారి (%ూాచీజణ%) డాక్టర్ శిరీష ఆదేశాల మేరకు... భిక్కనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ యమీమా పర్యవేక్షణలో..ఇస్సన్నపల్లి సబ్ సెంటర్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రతి ఇంటికి వెళ్లి 30 సంవత్సరాలు పైబడిన వారందరికీ రక్తపోటు మరియు మధుమేహం మరియు జ్వర పరీక్షలు, మలేరియా, డెంగ్యూ రాపిడ్ టెస్ట్ ల ద్వారా రక్త పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి మందుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల విస్తరణ అధికారి వెంకటరమణ మరియు ప్రశాంత్, యశోద, ఆశ సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఇస్సన్నపల్లి గ్రామస్తులు ఖర్చుతో కూడుకున్న ఈ రక్త పరీక్ష లు మరియు మందుల పంపిణీ ద్వారా గ్రామీణ పేద ప్రజలు ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించాల్సిన పరిస్థితి లేకుండా చేసిన డాక్టర్ యమీమా మరియు పర్యవేక్షణ అధికారి వెంకటరమణ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# పొగాకుపై విద్యార్థులచే అవగాహన ర్యాలీ





**కమ్మర్ పల్లి జులై.29 ప్రజా జ్యోతి** కమ్మర్పల్లి మండలంలోని కోనసముందర్ గ్రామంలో పొగాకు వాడకానికి వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు బి. మధుపాల్ ఆధ్వర్యంలో విద్యార్థులు పాల్గొని విద్యార్థులు జిల్లా పరిషత్ హై స్కూల్ పాఠశాల నుండి ర్యాలీగా బయలుదేరి గ్రామంలోని ప్రధాన విధుల్లో తిరుగుతూ పొగాకు పై నినాదాలు చేస్తూ గ్రామ ప్రజలకు పొగాకు వల్ల కలిగే క్యాన్సర్ అనారోగ్య నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. పొగాకు తినడం. పొగాకు త్రాగడం వల్ల వచ్చే ఆరోగ్య సమస్యలు క్యాన్సర్ గుండె సంబంధిత వ్యాధులు వంటి ఆరోగ్య సమస్యలు ఏర్పడతాయని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు సామాజిక బాధ్యత పెంపొందించడమే కాకుండా గ్రామస్తులకు ఆరోగ్యం పై అవగాహన కల్పించడం విద్యార్థులు ఒక లక్ష్యంగా తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నర్సారెడ్డి, నర్సయ్య, రాజగోపాల్, రమేష్ బాబు, భూమయ్య,రమేష్ గౌడ్, విద్యార్థులు జిల్లా పరిషత్ హై స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నాగుల పంచమి వేడుకలు




**ఎడపల్లి జూలై 29 (ప్రజాజ్యోతి)** హిందూ మత సంప్రదాయంలో అనాదిగా వస్తున్నా ఆచారంలో ముఖ్యమైన ఘట్టం ప్రకృతి మరియు జీవరాసులను ఆరాధించే పండుగలలో ఒక్కటి నాగపంచమి. నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలోని ఆయా గ్రామాలలో నాగుల పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఠానాకలాన్ గ్రామంలో భజరంగ్దల్ ఆధ్వర్యంలో, కుర్నపల్లి గ్రామంలో సద్గురు సేవ సమాఖ్య ఆధ్వర్యంలో ఆవు పాలను ఉచితంగా పంపిణీ చేశారు. గ్రామంలోని మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొని ఆవు పాలను సేకరించారు. అనంతరం ఆడపడుచులు నాగ సమేత ఆలయాల్లో పూజలు చేసి పుట్టలో పాలు పోసి నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకుని ప్రకృతి వైపరీత్యాలు తలెత్తకుండా సకల జనులు సంతోషంగా ఉండాలని నాగ దేవతలను వేడుకున్నారు. ఆడపడుచులు ఒకరికొకరు వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. ఈ సందర్భంగా మాజీ జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు రజిత యాదవ్ మాట్లాడుతూ శ్రావణమాసంలో శుక్ల పంచమి రోజున నాగపంచమి వేడుకలను నిర్వహిస్తారని పేర్కొన్నారు. నాగపంచమి రోజున నాగ దేవతలను పూజిస్తే వంశాభివృద్ధి,సంతాన ఫలం లభిస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరిపై నాగదేవత ల కటాక్షం కలిగి ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని కోరారు

## ఘనంగా నాగుల పంచ నిర్వహించిన ఇందల్వాయి మండల ప్రజలు




**ఇందల్వాయి మండల ప్రజా జ్యోతి న్యూస్** ఇందల్వాయి మండల కేంద్రంలోని హిందూ మత సంప్రదాయంలో అనాదిగా వస్తున్నా ఆచారంలో ముఖ్యమైన ఘట్టం ప్రకృతి జీవరాసులను ఆరాధించే పండుగలలో ఒక్కటి నాగపంచమి. ఆయా గ్రామాలలో నాగుల పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా తిరుమన్ పల్లి గ్రామంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు మద్రి రామచందర్ ఆధ్వర్యంలో, ఆవు పాలను ఉచితంగా పంపిణీ చేశారు. గ్రామంలోని మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొని ఆవు పాలను సేకరించారు. అనంతరం ఆడపడుచులు నాగ సమేత ఆలయాల్లో పూజలు చేసి పుట్టలో పాలు పోసి నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకుని ప్రకృతి వైపరీత్యాలు తలెత్తకుండా సకల జనులు సంతోషంగా ఉండాలని నాగ దేవతలను వేడుకున్నారు. ఆడపడుచులు ఒకరికొకరు వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. అనంతరం మోహన్ స్వామి మాట్లాడుతూ శ్రావణమాసంలో శుక్ల పంచమి రోజున నాగపంచమి వేడుకలను నిర్వహిస్తారని పేర్కొన్నారు. నాగపంచమి రోజున నాగ దేవతలను పూజిస్తే వంశాభివృద్ధి,సంతాన ఫలం లభిస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరిపై నాగదేవత ల కటాక్షం కలిగి ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని కోరారుద.

## వన మహోత్సవానికి మొక్కలు సిద్ధం చేయాలి

- నాటిన మొక్కలను రక్షించుకోవాలి
- ఎంపీడీవో సత్తయ్య



**కొండాపూర్ ప్రజా జ్యోతి** వన మహోత్సవానికి మొక్కలు సిద్ధం చేయాలని ఎంపీడీవో సత్తయ్య అన్నారు. ఆ తర్వాత రోడ్డుకు ఇరువైపుల పెడుతున్న మొక్కలను చూసి ఎంపీడీవో సత్తయ్య మొక్కలు నాటారు. కొండాపూర్ మండలం తెర్పోల్ గ్రామంలో మంగళవారం ఎంపీడీవో సత్తయ్య పర్యటించారు. మొక్కలు నాటేందుకు ఉపాధి కూలీలు తవ్వుతున్న గుంతలను పరిశీలించి వర్షాలు కురుస్తున్నందుకు మొక్కలు నాటి నాటిన మొక్కలకు ట్రీ గార్డ్స్ వేసి మొక్కలను రక్షించాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, ఉపాధి కూలీలు మండల సిబ్బంది పాల్గొన్నారు.

### అందోలులో మీనాక్షి నటరాజన్
## పర్యటనను విజయవంతం చేయాలి

- ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి
- మీనాక్షి నటరాజన్ చేపట్టిన పాదయాత్రలో స్వచ్ఛందంగా కార్యకర్తలు వేలాదిగా పాల్గొనాలి
- అందోల్ నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో మంత్రి దామోదర






**అందోలు, జూలై29, (ప్రజాజ్యోతి):** అందోలులో జరిగే మీనాక్షి నటరాజన్ పర్యటన ను విజయవంతం చేయాలని మంత్రి దామోదర రాజనర్సింహ నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో పిలుపునిచ్చారు. మంగళవారం రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అధ్యక్షతన సంగారెడ్డి లోని తన నివాసంలో నియోజక వర్గ స్థాయి ముఖ్య కార్యకర్తలతో ఆత్మీయ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ ఏఐసిసి తెలంగాణ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ ఆగస్టు 1న సాయంత్రం 5 గంటలకు అందోల్ నియోజక వర్గంలో చేపట్టిన పాదయాత్ర తో పాటు ఆగస్టు 2న జరిగే శ్రమదానం, పార్టీ కార్యకర్తల తో జరిగే సమావేశం ను విజయవంతం చేయటానికి కాంగ్రెస్ పార్టీ లో ఉన్న అన్ని విభాగాల శ్రేణులు స్వచ్ఛందంగా వేలాదిగా తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి పార్టీ ముఖ్య నాయకులకు దిశానిర్దేశం చేశారు. అనంతరం ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేలా కార్యకర్తలు కృషి చేయాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ కోరారు. ఈ ఆత్మీయ సమన్వయ సమావేశంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంజయ్య , అందోల్ నియోజక వర్గం లోని కాంగ్రెస్ పార్టీ 9 మండలాల అధ్యక్షులు, ఆత్మ కమిటీ ల అధ్యక్షులు, మార్కెట్ కమిటీ చైర్మన్ లు, మాజీ జడ్పీటీసీ లు, మాజీ ఎంపీపీ లు, మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీ లు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ గ్రామాల అధ్యక్షులు, యూత్ విభాగం నియోజక వర్గ ముఖ్య నేతలు, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

### వ్యవసాయ శాఖ సలహాతో
## రైతులు అధిక దిగుబడి పొందాలి

- ఏడిఏ వెంకటలక్ష్మి



**కొండాపూర్ ప్రజా జ్యోతి** పత్తి సాగులో వ్యవసాయ శాఖ సలహాలతో మందులను పిచికారి చేసి పత్తి సాగులో వ్యవసాయ శాఖ సలహాలతో మందులను పిచికారి చేసి అధిక దిగుబడులు పొందాలని ఏడీఏ వెంకటలక్ష్మి అధిక దిగుబడులు పొందాలని ఏడిఏ వెంకటలక్ష్మి కోరారు. మంగళవారం కొండాపూర్ మండల పరిధిలోని సిహెచ్ కోనాపూర్ లో పత్తి పంటను ఏ డి ఎ వెంకట లక్ష్మి పరిశీలించి రైతులకు పలు సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఓ గణేష్, రైతు శ్రీనివాస్‌లు న్నారు.

# ఎరువుల యాజమాన్యంపై అవగాహన



**తొగుట జూలై 29 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం మరియు వ్యవసాయ పరిశోధన స్థానం, తోర్నల వారి ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా తోగుట మండలం గుడికందుల గ్రామంలో వరి, మొక్కజొన్న మరియు ప్రత్తి పంటల్లో నేల ఆధారిత ఎరువుల యాజమాన్యం పై శిక్షణ మరియు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా డా. సి.హెచ్.పల్లవి, రైతు విజ్ఞాన కేంద్రం, తోర్నాల శాస్త్రవేత్త మాట్లాడుతూ వరికి మొదటి దశలో నాటేటపుడు ఒక ఎకరాకు ఒక బ్యాగ్ డి.ఎ.పి. ం 15 కిలోల పోటాష్, నాటిన 30 రోజులకు ఒక బ్యాగ్ యూరియా, 55 రోజులకు ఒక బ్యాగ్ యూరియా ం 15 కిలోల పోటాష్, ప్రత్తిలో విత్తినపుడు ఒక బ్యాగ్ డి.ఎ.పి., 20,40,60 రోజులకు 25 కిలోల యూరియా ం 10 కిలోల పోటాష్, మొక్కజోన్న పంటలో విత్తినపుడు ఒక బ్యాగ్ డి.ఎ.పి. ం 15 కిలోల పోటాష్, 30 (మోకాలు ఎత్తు దశ) రోజులకు బస్తాన్నర యూరియా, 55 రోజులకు (పూత దశ) బస్తాన్నర యూరియా ం 15 కిలోల పోటాష్ వేసుకుంటే సరిపోతుందని దిగుబడిలో ఎలాంటి నష్టం లేకుండా ఖర్చు తగ్గుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధన స్థానం, తోర్నాల సైంటిస్ట్ అండ్ హెడ్ డా. జి. సంతోష్ కుమార్ గారు మాట్లాడుతూ రైతులు వేయాల్సిన మోతాదు కాకుండా ఎక్కువ యూరియా మరియు డి. ఎ. పి. వేసినప్పటికీ మొక్క తిసుకునేన్తనే తీసుకుంటుంది, మిగితాది వృధా అవుతుందని వివరించారు. తర్వాత డా. ఎ. రమాదేవి గారు మాట్లాడుతూ వివిధ పంటలలో పురుగు, తెగుళ్ల యాజమాన్యంపై వివరించారు. కోరమాండల్ సంస్థ నుండి జోనల్ మేనేజర్ ప్రసాద్ మాట్లాడుతూ నానో యూరియ మరియు నానో డి. ఎ. పి. వాడకం పై అవగాహనా కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా కోరమాండల్ వారు నానో డి. ఎ. పి. అర లీటరు ఒక ఎకరాకు బీరయ్య అనే రైతు ప్రత్తి పొలంలో డ్రోన్ తో పిచికారిపై ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మోహన్, వ్యవసాయ విస్తరణ అధికారులు దేవేందర్ మరియు నవ్య, బుస్సాపూర్, గుడికందుల మరియు ఘనపూర్ గ్రామ రైతులు, గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా పసిహేను మంది బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల సిరిసిల్ల విద్యార్థినీలు పాల్గొన్నారు.

## నూతన రేషన్ కార్డులు కళ్యాణ లక్ష్మీ చెక్కులు పంపిణీ చేసిన మంత్రి వివేక్



**ఉమ్మడి మెదక్ జిల్లా జూలై 29 (ప్రజా జ్యోతి) :** మండల కేంద్రంలో శ్రీ పెద్దమ్మ దేవాలయం ఫంక్షన్ హాల్లో నిర్వహించిన కార్యక్రమానికి ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జి గనుల కార్మిక మంత్రి వివేక్ వెంకటస్వామి హాజరై లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు గత పదేండ్ల పాలనలో పేదలకు ఏమి చేయలేదన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అంటే పేదల ప్రభుత్వమని కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత బస్సు, ఉచిత కరెంటు, ఇందిరమ్మ ఇల్లు వ్యవసాయ రుణమాఫీ, రైతుబంధు ఇచ్చినమని అన్నారు పేదల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రిగారు అన్నారు పేదలకు కడుపునిండా తినేందుకు సన్న బియ్యం అందిస్తున్నాం ఈ కార్యక్రమంలో కలెక్టర్ హైమావతి, అడిషనల్ కలెక్టర్ గరీమా అగర్వాల్, ఆర్డీవో సదానందం, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్ చార్జి పూజల హరికృష్ణ, ఎమ్మార్వో ఎంపీడీవో కాంగ్రెస్ నాయకులు మీసం నాగరాజు, మహేందర్, గణేష్ గౌడ్ మల్లేశం, పార్టీ కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఓవైపు నోటీసులో మరోవైపు అక్రమ నిర్మాణాలు

- శ్రీరిధి రఘునాథ్ డెవలపర్స్ వెంచర్ పై ఇరిగేషన్ అధికారుల మౌనమేల
- నోటీసులు జారీ చేసిన ఆగని పనులు
- చట్టానికి వ్యతిరేకంగా పనులు చేస్తున్న శ్రీరిది రఘునాథ్ డెవలపర్స్ వెంచర్





**కొండాపూర్ ప్రజా జ్యోతి** పంచాయతీ అధికారులు అక్రమ నిర్మాణాలు ఆపాలని ఓ వైపు నోటీసులు జారీచేస్తే మరోవైపు అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. మండల పరిధిలోని మునిదేవుని పల్లి గ్రామ శ్రీరిది రఘునాథ్ డెవలపర్స్ వెంచర్లో అనుమతులు లేకుండా అక్రమంగా భారీ ప్రహరీ గోడ నిర్మించినందుకు వార్తాపత్రికలలో ప్రచురించిన తర్వాత పంచాయతీ అధికారులు అక్రమ నిర్మాణ పనులు ఆపేయాలని నోటీసులు జారీ చేసిన పంచాయతీ అధికారులతో, నోటీసు మాకేం పని అన్నట్లు మొండి వైఖరితో అక్రమ నిర్మాణాలు చేపట్టి వెంచర్ పూర్తి నిర్మాణాలు, అనుమతులు రాకముందే రంగురంగుల బ్రోచర్లు తయారుచేసి కొనుగోలుదారులకు అమ్మచూపుతున్నారు.

**ఇరిగేషన్ అధికారుల మౌనం ఎందుకు**

కళ్ళకు కట్టినట్టు మనసాన్పల్లి గ్రామం నుండి పెద్దవాగులోకి వెళ్లే నాలా సంవత్సరం క్రితం 12 ఫీట్లు ఉండగా దానిని మింగి ఇప్పుడు కేవలం నాలుగు ఫీట్లకు కుదుర్చారు. అనేక వార్తా పత్రికల్లో మండలంలోని అనేక వెంచర్లలో నాళాలు కబ్జాకు గురైతే ఇరిగేషన్ అధికారులు మాత్రం మాకేం సంబంధం లేనట్టు మౌనంగా ఉన్నారు. వివరణ కోసం ఫోన్ చేస్తే ఫోన్ ఎత్తని పరిస్థితి.

**నిర్లక్ష్యం వహిస్తున్న వారిపై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాల్**

నామమాత్రంగా పనిచేస్తున్న పంచాయతీ అధికారులపై, ఇరిగేషన్ అధికారులపై తగు చర్యలు తీసుకోవాలని గ్రామాల రైతులు, ప్రజలు కోరుతున్నారు.

# అర్హులందరికీ రేషన్ కార్డులు పంపిణీ

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి - రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ - 2096 లబ్ధిదారులకు తొలివిడతలో కార్డులు పంపిణీ



**పటాన్‌చెరు/ప్రజాజ్యోతి** "అర్హతలున్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందజేయడం ప్రభుత్వ ధ్యేయం" అని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి (జీఎంఆర్) పేర్కొన్నారు. మంగళవారం పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని ఎంపీడీవో కార్యాలయం సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన నూతన రేషన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మొదటి విడతగా నియోజకవర్గం అంతటా 2,096 మంది లబ్ధిదారులకు కార్డులు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ %-% రాష్ట్ర ప్రభుత్వం సామాజిక న్యాయం, పేదరిక నిర్మూలనకు కట్టుబడి పని చేస్తోందన్నారు. కోట్లాది రూపాయల వ్యయంతో ప్రతి నెలా సబ్సిడీ ధరలకు సన్న బియ్యాన్ని సరఫరా చేస్తోందని తెలిపారు. ముఖ్యంగా పేద, మధ్యతరగతి వర్గాలకు ఇది పెద్ద భరోసా అని పేర్కొన్నారు.

**విక్రయం చేస్తే కఠిన చర్యలు**

"డబ్బు కోసం రేషన్ బియ్యాన్ని అమ్మకూడదని ఎవరి వద్దనైనా బియ్యం విక్రయిస్తే, వారి రేషన్ కార్డులు శాశ్వతంగా రద్దు చేస్తాం," అని ఎమ్మెల్యే గట్టి హెచ్చరిక చేశారు. ప్రజలకే కేటాయించిన నాణ్యమైన బియ్యం, సరుకులను మార్కెట్‌లో విక్రయించడాన్ని ప్రభుత్వం సహించదన్నారు. అధికారులకూ కొన్ని సూచనలు చేస్తూ ం చిన్నచిన్న కారణాలతో రేషన్ దరఖాస్తులను తిరస్కరించవద్దని, ప్రతి అర్హుడు లబ్ధిదారుగా మారేలా చూడాలని ఆదేశించారు.

**ఎవరైనా మీసేవ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు**

రేషన్ కార్డుల జారీ ఒక నిరంతర ప్రక్రియ అని పేర్కొన్న ఎమ్మెల్యే, మీసేవ కేంద్రాల ద్వారా ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఆన్‌లైన్ ఆధారిత విధానంలో పారదర్శకంగా పరిశీలించి, అర్హులైన వారికి త్వరితగతిన కార్డులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికే నూతనంగా అర్హతను సాధించిన కుటుంబాలకు కార్డులు అందించడం కొనసాగుతోందన్నారు.

**అధికారులు, ప్రజాప్రతినిధుల సమూహ హాజరు**

ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి స్వరూప, నియోజకవర్గ ప్రత్యేక అధికారి దేవుజా, రామచంద్రపురం కార్పొరేటర్ పుష్ప నగేష్, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ దేవానందం, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, వెంకట్ రెడ్డి, దశరథ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నరసింహారెడ్డి, రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాజు, ఆయా మండలాల తహశీల్దారులు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో నాగుల పంచమి వేడుకలు



**కౌడిపల్లి ప్రజా జ్యోతి జులై 29** మండల కేంద్రమైన కౌడిపల్లి తో పాటు అన్ని గ్రామాలలో మంగళవారం నాగుల పంచమి వేడుకలు ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు మండల కేంద్రం కౌడిపల్లి లో ఉదయం నుండి గ్రామ దేవతల ఎల్లమ్మ పోచమ్మ దేవి ఆలయాలు భక్తులతో సందడి నెలకొంది ఆలయాల వద్ద గల పుట్టలో మహిళా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి పాలు పోసి నైవేద్యం సమర్పించారు. నాగదేవత ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని వేడుకున్నారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా నాగుల చవితి పండుగ



**ప్రజాజ్యోతి చిన్నకోడూరు 29** మండల కేంద్రంలో శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నాగుల చవితి పండుగ నిర్వహించారు మహిళలు.పిల్లలు ఎల్లమ్మ తల్లిని దర్శించుకుని పుట్టలో పాలు పోసి తీర్థప్రసాదాలు స్వీకరించారు ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు కాశి ఉపాధ్యక్షుడు మనోహర్ కార్యదర్శి రవి, లింగం నారాయణ, రంగ రాజ%శీ%. సంఘ సభ్యులు గ్రామ మహిళలందరూ పాల్గొన్నారు

## పాఠశాలలో ఇబ్బందిగా ఉన్న కరెంటు స్థంభం తొలగింపు

- ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదుతో
- 24 గంటల్లో సమస్య పరిష్కరించిన తాసిల్దార్ అశోక్



**కొండాపూర్ ప్రజా జ్యోతి** కొండాపూర్ మండల పరిధిలోని మారేపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నూతన భవనాన్ని గత సంవత్సరం నిర్మించారు. అయితే భవన నిర్మాణ సమయంలో విద్యుత్ కరెంటు స్తంభాన్ని స్లాబ్లోనే కలిపి కాంట్రాక్టర్ నిర్మాణం పూర్తిచేశాడు. స్కూల్ ప్రాంగణంలో విద్యార్థుల రాకపోకల మధ్య స్తంభం ఉండటం ప్రమాదకరమని గుర్తించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇటీవల సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో తహసీల్దార్ అశోక్కు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదును 24 గంటల లోపే స్పందించిన తహసీల్దార్, విద్యుత్ శాఖ సిబ్బందితో కలిసి స్కూల్ ప్రాంగణంలో ఉన్న ప్రమాదకర స్తంభాన్ని పూర్తిగా తొలగించారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఈ వేగవంతమైన చర్యపై సంతోషం వ్యక్తం చేస్తూ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. తహసీల్దార్ అశోక్ తీసుకున్న తొందరగా నిర్ణయం తీసుకోవడం ప్రశంసనీయం అని అభిప్రాయపడ్డారు.

## ఆలయంలో ప్రత్యేక పూజలు



**చిన్నశంకరంపేట(ప్రజా జ్యోతి)** మత సామరస్యానికి ఆదర్శంగా నాగుల పంచమి నిలిచింది.. దేవుడి పూజకు మతాలు కాదు.. పవిత్ర మనస్సు ఉండాలి అన్నట్లు బావించి పవిత్ర నాగుల పంచమి నాడు చిన్నశంకరం పేట మండలంలో చోటుచేసుకుంది. నాగదేవతకు పాలు పోసి సరస్వతి ఆలయంలో ప్రత్యేక పూజలు ఆలయాలలో మంగళ వారం నెలకొంది. నాగుల పంచమి సందర్భంగా పాలు పోసేందుకు వచ్చారు. ప్రతి ఒక్కరిలో సర్వమత సౌభ్రాతృత్వత్వం పొందాలని కోరుతున్నారు. ఈ ఆలయంలో నాగుల పంచమి రోజు గరుడ నాగ పంచమి సందర్భంగా నాగదేవతకు వివాహం కాని వారు, సంతానం లేని వారు, కాలసర్ప దోషం ఉన్నవారు, సర్ప స్వప్న దోషములు కలిగిన వారు నాగ దోషమున్న వారు నాగపూజ నిర్వహించాలని భక్తుల కోరిక.

## ఘనంగా నాగుల పంచమి పండుగ వేడుకలు



**ప్రజా జ్యోతి రేగోడు: జులై ( 29):** మండలంలోని అన్ని గ్రామాల ప్రధాన ఆలయాలలో నాగుల పంచమి పండుగ ఘనంగా జరుపుకున్నారు మండల కేంద్రమైన రేగోడ్ లో సంగమేశ్వర ఆలయం, శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి మఠం ల వద్ద సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో భక్తుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నాగదేవత అమ్మవారి దయతో ప్రజలంతా సంతోషంగా ఉండాలి

- బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ జులై 29(ప్రజా జ్యోతి) :** 127 – రంగారెడ్డి నగర్ డివిజన్ గిరి నగర్ "నాగ దేవత ఆలయం"లో నిర్వహించిన నాగదేవత కళ్యాణ మహోత్సవానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అత్యంత శుభదినమైన నాగుల పంచమి పర్వదినాన నిర్వహిస్తున్న ఈ కళ్యాణ వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని, నాగదేవత అమ్మవారి దయతో ప్రజలంతా సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు శంకరయ్య, ఖాదర్, ఓంకార్ రెడ్డి, జల్దా లక్ష్మీనాథ్, క్రాంతి యాదవ్, బంటి (సాయి కిరణ్), రమ్మీ, అల్లావుద్దీన్, మహిళా అధ్యక్షురాలు తారక రాణి, భారతి, ఈశ్వరి, ఆలయ కమిటీ సభ్యులు అమరేందర్ చారి, ఉదయ్ గంజి, సురేష్.ఎ, వరలక్ష్మి, శ్రీకాంత్, వినోద్, జయంత్, శ్రీకాంత్.కె, నాగరాజు, బస్తీ వాసులు కొండ శ్రీకాంత్, యశ్వంత్, నవీన్, సాయి తదితరులు పాల్గొన్నారు

## స్టేట్ టైక్వాండో ఛాంపియన్షిప్ జూనియర్‌లో ఆర్యన్‌కు గోల్డ్ మెడల్





**పరిగి, జూలై 29 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ స్టేట్ టైక్వాండో ఛాంపియన్షిప్ 2025 జూనియర్ విభాగంలో పరిగి పట్టణానికి చెందిన విద్యార్థి గోల్డ్ మెడల్ సాధించాడు. హైదరాబాద్ నగరంలోని సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో ఆదివారం జరిగిన తెలంగాణ స్టేట్ టైక్వాండో ఛాంపియన్షిప్ 2025 జూనియర్ విభాగంలో పరిగి పట్టణంలోని న్యూ హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ ఫస్ట్ స్టాండర్డ్ విద్యార్థి ఆర్యన్ "గోల్డ్ మెడల్ "సాధించాడు. రాష్ట్ర స్థాయి పోటీలలో పరిగి ప్రాంత విద్యార్థి ఆర్యన్ గోల్డ్ మెడల్ సాధించడం గర్వకారణం అని టైక్వాండో అకాడమీ మాస్టర్ రాజు, అలాగే న్యూ హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ యాజమాన్యం ఆకారపు రాజు, ఉపాధ్యాయుల తోపాటు పలువురు అభినందించారు.

## సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు

- ప్రిన్సిపాల్ రమాదేవి



**వికారాబాద్ ప్రతినిధి, జూలై 29 (ప్రజాజ్యోతి) :** వికారాబాద్ అనంతగిరి సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల కళాశాలలో ప్రస్తుత విద్యాసంవత్స రానికి ఇంటర్మీడియట్‌లో తక్షణ ప్రవేశాలు చేపడుతున్నట్లు ప్రిన్సిపల్ డి.రమాదేవి ఒక ప్రకటనలో తెలిపారు. ఖాళీగా ఉన్న బైపిసి, ఎంపిసి గ్రూపుల్లో ఎంపికైన వారికి సీట్లు కేటాయిస్తామని తెలిపారు. బైపీసీలో 28 సీట్లు ఖాళీలు ఉండగా ఎస్సీ–18, బిసి–5, ఓసి'– 2, ఎస్టి రెండు మైనారిటీ 1, ఎంపీసీలో 24 ఖాళీలు ఉండగా, 16 బీసీ 4, ఓసి ఒకటి, ఎస్ టి 1, మైనారిటీ ఒకటి ఖాళీలు ఉన్నాయని తెలిపారు. విద్యార్థులు ఈ నెల 31వ తేదీన ఉదయం 9:00 గంటలకు నిర్వహించే స్పాట్ అడ్మిషన్లకు అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లు (కులం,ఆదాయం,పదవ తరగతి మెమో మొదటిసారి పాసైన మెమో) 3 పాస్ పోర్టుసైజ్ ఫోటోలు, 3 సెట్ల జీరాక్స్ కాపీలు తీసుకొని హాజరుకావాలని వివరించారు అభ్యర్థుల నుండి అప్లికేషన్లు మధ్యాహ్నం 1:00 గంటల వరకే తీసుకోబడునని అదేరోజు సాయంత్రం. 4:00 గంటలకు అర్హుల జాబితాను ప్రదర్శిస్తామని ప్రకటనలో పేర్కొన్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం





**యాలాల్ జూలై 29 ప్రజాజ్యోతి :** తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సి ఎం బట్టి విక్రమార్క చీఫ్ వీఫ్ పట్నం మహేందర్ రెడ్డి, తాండూర్ శాసనసభ్యులు బుయ్యని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మనోహర్ రెడ్డితో కలసి తాండూర్ నియోజకవర్గం యాలాల మండలం జంటుపల్లి శ్రీ సీతా రామస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. దేవాలయ వేద పండితులు పూర్ణ కుంభం తో స్వాగతం పలికి, వేద ఆశీర్వాదము అందించారు. అనంతరం దేవాలయ ఆవరణలో వన మహోత్సవ కార్యక్రమం లో భాగంగా మొక్కలు నాటి నీళ్లు పోశారు. యాలాల మండలం దౌలాపూర్‌లో రూ. 200 కోట్లతో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల భవనానికి శంకుస్థాపన, 6 విద్యుత్ సబ్ స్టేషన్ లకు శంకుస్థాపన చేశారు. తాండూరు పర్యటనలో ఉన్న డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కకు చేదు అనుభవం బిజెపి శ్రేణులు, ఇటీవల కాగ్నా నది బ్రిడ్జిపై పడ్డ రంధ్రం వద్ద డిప్యూటీ సీఎం కాన్వాయిని అడ్డుకునే ప్రయత్నం చేయగా బిజెపి నేతలను పోలీసులు అరెస్టు చేశారు ఈ కార్యక్రమంలో పిఐసిఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్రెడ్డి డైరెక్టర్లు మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

## లిఫ్ట్ ప్రమాదానికి గురైన 9 మంది మహిళలను పరామర్శించిన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్







**కూకట్ పల్లి, జులై 29 (ప్రజాజ్యోతి) :** బీరంగుడాలోని దుస్తుల దుకాణంలో ట్యాగులు తొలగించే పనికి వెళ్లి వస్త్ర దుకాణంలో లిఫ్ట్ ప్రమాదానికి గురై మెరిడియాన్ హాస్పిటల్లో చికిత్స పొంది డిశ్చార్జ్ అయ్యి ఇంటికి వచ్చిన ఆల్విన్ కాలనీ డివిజన్ కు సంబంధించిన తొమ్మిది మంది మహిళలను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఇంటి టింకి వెళ్లి బాధితులను పరామర్శించి, వారికి నిత్యావసర సరుకులు అందించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గుడ్ల వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ లిఫ్ట్ ప్రమాదానికి గురైన వారందరూ త్వరగా కోలుకోవాలని అన్నారు. ప్రమాదానికి గురైన వారంతా పేద కుటుంబాలకు చెందిన వారని, వారికి అన్ని విధాలా సాయం అందిస్తామని అన్నారు. కార్యక్రమంలో సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, మల్లేష్, షౌకత్ అలీ మున్నా, వాలి నాగేశ్వర రావు, ఫజల్, గౌస్, శేరిలింగంపల్లి కాన్స్టెన్సీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చంద్రిక, రాజ్యలక్ష్మి, సౌందర్య, అరుణ, కృష్ణవేణి, రమాదేవి, పుట్టం దేవి, బి.సుజాత, సుజాత, నిక్కత్ ఫాతిమా, నస్రీన్ తదితరులు పాల్గొన్నారు.

## కూల్చిన పెద్దమ్మ తల్లి ఆలయాన్ని పునర్ నిర్మించడమే లక్ష్యం

జనసేన పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గం ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్



**కూకట్ పల్లి, జులై 29 (ప్రజాజ్యోతి) :** బంజార హిల్స్ రోడ్ నెంబర్–12 ఎమ్మెల్యే కాలనీలోని పెద్దమ్మ ఆలయాన్ని ఇటీవల రెవెన్యూ అధికారులు కూల్చివేసిన సంగతి తెలిసిందే. వరుసగా ఈ ఆలయానికి గడిచిన మూడు రోజుల నుంచి వివిధ హిందూ సంఘాలు హాజరై ఆలయ నిర్మాణానికి కదలి రావాలని పిలుపునిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జ్ నేమూరి శంకర్ గౌడ్, మహిళా అధ్యక్షురాలు కావ్య, హైదరాబాద్ నగర అధ్యక్షులు రాజలింగం, కరీంనగర్ జిల్లా ఇన్చార్జ్ సాగర్, జనసేన పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గం ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ లతో కలిసి మంగళవారం కూల్చివేసిన ఆలయాన్ని సందర్శించి అనంతరం మీడియాతో మాట్లాడారు. భారతదేశం భిన్నత్వంలో ఏకత్వం అంటూ ప్రతి ఒక్కరూ మాట్లాడుకుంటారని అన్నారు. కానీ 30–40 సంవత్సరాల పైచిలుకు పూజలు అందుకుంటున్న ఓ ఆలయాన్ని పూర్తిగా కూల్చివేయడంతోపాటు విగ్రహాన్ని మాయం చేయడం ఎంతవరకు సమంజసం కాదని అన్నారు. తమ పార్టీ సిద్ధాంతాలపై కట్టుబడి నాయకుని ఆదేశాల మేరకు శాంతియుతంగా ఆలయాన్ని సందర్శించి వెళ్లడానికి తాము వచ్చామని తమకు న్యాయవ్యవస్థపై పూర్తి నమ్మకం ఉందని న్యాయపరమైన పోరాటంలో తాము ముందుకు సాగుతామని ఆలయ నిర్మాణానికి తమ వంతు సహకారం ఉంటుందని త్వరలోనే జిల్లా కలెక్టర్‌ను కలవనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు సురేష్ రెడ్డి, వేముల మహేష్, ఎన్. నాగేంద్ర, గడ్డం వీర, పులగం సుబ్బు, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక వసతులు కల్పనలో ఎల్లప్పుడూ ముందుంటా

హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు



**కూకట్ పల్లి, జులై 29 (ప్రజాజ్యోతి) :** ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంలో ఎల్లప్పుడూ ముందుంటానని హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు అన్నారు. శేరిలింగంపల్లి నియోజక వర్గం, హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని భాగ్య నగర్ ఫేస్ 1 కాలనీ లో గల పలు సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం, శానిటేషన్ విభాగం, హార్టికల్చర్ విభాగం, స్ట్రీట్ లైట్ అధికారులతో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ వాసులతో, కాలనీ వాసులతో కలిసి కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీ వారి విజ్ఞప్తి మేరకు అన్ని విభాగాలతో కలసి కాలనీ లో పర్యటించి ప్రతి చిన్న సమస్య గురించి చర్చించి, వెంటనే సమస్యలు పరిష్కారం జరిగేలా చూడాలని అధికారులకు సూచించారు. అలానే పలు కాలనీ లలో ప్రజల నుండి వచ్చిన వినతి మేరకు మా దృష్టికి వచ్చిన సమస్యలను పరిగణలోకి తీసుకొని ప్రత్యేక చొరవ తో డివిజన్ లో అత్యవసరం ఉన్న చోట, నిత్యం సమస్యలతో ఉన్న ప్రాంతలలో ప్రథమ ప్రాధాన్యత గా పనులు పూర్తి చేస్తామని ఆయన తెలియచేశారు. ఏ చిన్న సమస్య అయిన నా దృష్టికి వచ్చిన తప్పకుండా పరిష్కరిస్తామని, కాలనీ లలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ కాలనీలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళుతు సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీ లు గా తీర్చిదిద్దడమే నా ప్రథమ లక్ష్యం అని, ప్రజలకు స్వచ్ఛమైన, చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని అన్నారు. అలానే అన్నివేళలా ప్రజలకు అందుబాటులోకి ఉంటానని, మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని, అదే విధంగా హైదర్ నగర్ డివిజన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి డివిజన్గా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి వర్క్ ఇన్స్పెక్టర్ మహదేవ్, ఎస్ ఎఫ్ ఐ వెంకట రమణ, స్ట్రీట్ లైట్ సుధాకర్, నరేష్, హార్టికల్చర్ దాసు, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## జహీరాబాద్ పార్లమెంట్ నామినేటెడ్ పోస్టులు, కార్పొరేషన్ చైర్మన్‌ల జాబితాలను మీనాక్షి నటరాజనుకు అందజేసిన బండి రమేష్



**కూకట్ పల్లి, జులై 29 (ప్రజాజ్యోతి) :** జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని ఉమ్మడి నిజామాబాద్ ఉమ్మడి మెదక్ జిల్లాలకు సంబంధించి గ్రామ మండల జిల్లా స్థాయి కమిటీలో ఏర్పాటుకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం కసరత్తు పూర్తి చేసింది. పార్టీ నామినేటెడ్ పోస్టులు, వివిధ కార్పొరేషన్ చైర్మన్ లతో కూడిన జాబితాను జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ బండి రమేష్ సిద్ధం చేశారు. మంగళవారం గాంధీభవన్ లో ఎసిసి పరిశీలకురాలు రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నంప్రభాకర్ గౌడ్ ల సమక్షంలో జరిగిన సమావేశంలో బండి రమేష్ ఈ జాబితాను వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ గుప్తా, ధారాసింగ్ తదితరులు పాల్గొన్నారు.

## నిధులు కేటాయించినా పనుల్లో ఎందుకు అలసత్వం

అధికారులపై అసహనం వ్యక్తం చేసిన ఏమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**కూకట్ పల్లి, జులై 29 (ప్రజాజ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలో నిధులు కేటాయించిన పనులలో ఎందుకు జాప్యం జరుగుతుందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కూకట్ పల్లి మెట్రో పార్క్ వద్ద ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఇంజినీరింగ్, వాటర్ వర్క్స్, ఎస్ఎన్డిపి, జిహెచ్ఎంసి అధికారులతో నియోజకవర్గంలోని సమస్యల పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇందులో ప్రధానంగా నియోజకవర్గంలోని నాలాలు, డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి కొరకై గతంలోని 103 కోట్లు నిధులు కేటాయించామని, కానీ పనుల్లో ఎందుకు అలసత్వం చూపుతున్నారని అధికారులపై అసహన వ్యక్తం చేశారు. ముఖ్యంగా రామారావు నగర్ నాల అభివృద్ధి విషయంలో అలాగే భరత్ నగర్ వద్ద నాల నిర్మాణంలో మైసమ్మ చెరువు నుంచి పనులు చేపట్టకపోవడంపై అధికారులను ప్రశ్నించారు. ఫతేనగర్ లోని దీన్ దయాల్ నగర్, జింకలవాడ నాలా అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని, కేపిహెచ్బి డివిజన్ కల్వరి టెంపుల్ వద్ద పైప్లైన్ నిర్మాణం డ్రైనేజ్ అభివృద్ధి కొరకు కూడా నిధులు కేటాయించినా పనుల్లో అలసత్వం వహిస్తున్నారని అన్నారు. కేపిహెచ్బి డివిజన్లో పెరుగుతున్న హాస్టల్స్ వల్ల ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారవుతుందని, కెపిహెచ్బి లో ముఖ్యంగా హాస్టల్స్ వల్ల సమస్య తలెత్తుతుంది,1800 హాస్టల్స్ ఉన్నాయి. ఎలాంటి పర్మిషన్ లేవు, టౌన్ ప్లానింగ్ వాళ్ళు విచ్చల విడిగా పర్మిషన్లు ఇస్తున్నారు. కాంట్రాక్టర్ లు జాప్యం వహిస్తున్నారు వారికి నోటీసులు ఇచ్చి వదిలేస్తున్నారు. బ్లాక్ లిస్ట్ లో పెట్టండి, అధికారులు ఏదైనా వర్క్ స్టార్ట్ అయ్యే ముందు సమాచారం ఉండదు.

**కార్పొరేటర్లకు గౌరవం లేదు :** కూకట్ పల్లి కి ఫండ్ విషయంలో అన్యాయం జరింగింది. పక్క నియోజక వర్గంలో మంచి రోడ్లు తవ్వి రోడ్లు వేస్తున్నారు అని ఆరోపించారు. బాలానగర్ డివిజన్ ఇందిరానగర్, శ్రీశ్రీ నగర్ లో రోడ్లు, డ్రైనేజ్ వ్యవస్థను త్వరగా పూర్తి చేయాలని అన్నారు. ఎక్కడికక్కడ వీధి దీపాలు పునరుద్ధరించాలని తెలిపారు. గత ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో కూకట్ పల్లి నియోజకవర్గంలో డ్రైనేజ్ వ్యవస్థ దాదాపు 80% పూర్తి చేసుకున్నామని అలాగే వాటర్ వర్క్స్ పనులు 90% పూర్తి చేసుకున్నామని ఆనాడు త్వరితగతిన పనులు పూర్తి చేసుకోబట్టే ఈరోజు నాడు నియోజకవర్గంలో కొంత మేర అయిన ఊపిరి పీల్చుకోగలుగుతున్నామని అన్నారు. ఎక్కడైనా నిధులు ఇబ్బంది ఉంటే తమకు తెలియజేయాలని నిధులు విడుదలైనా కూడా పనులు చేపట్టకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎట్టి పరిస్థితుల్లో నియోజకవర్గంలో రోడ్లు, డ్రైనేజ్ ,నాలాల విషయంలో అలసత్వం వహించవద్దని..అలాగే నూతనంగా మంజూరు అయిన పనులకు త్వరగా టెండర్లు పూర్తి చేసి పనులు ప్రారంభం అయ్యేలా వెంటనే చర్యలు తీసుకోవాలని పనులు త్వరగా పూర్తిచేసి తదుపరి సమావేశానికి సిద్ధంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ముద్దాం నరసింహ యాదవ్, ఆవుల రవీందర్ రెడ్డి, సభిహా గౌసుద్దీన్, మందడి శ్రీనివాసరావు, పగుడాల శిరీష బాబురావు, మేడ్చల్ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ గౌసుద్దీన్, మాజీ కార్పొరేటర్ తూము శ్రవణ్ కుమార్, పగడాల బాబురావు, ఇంజనీరింగ్, వాటర్ వర్క్స్, హెచ్ఎండిఏ, ఎస్ ఎన్ డి పి, జిహెచ్ఎంసి అధికారులు పాల్గొన్నారు.

## మురుగు, వ్యర్థ జలాల నుండి ఈతవనాన్ని రక్షించండి



**జవహర్ నగర్ జులై 29 (ప్రజాజ్యోతి) :** గీతా పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో డబుల్ బెడ్ రూమ్ ల నుండి వచ్చే మురుగు, వ్యర్థ జలాల నుండి ఈతవనము రక్షించాలని జేఎంసి కమిషన్ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా గీతా పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు కారింగుల రాజు గౌడ్ మాట్లాడుతూ డంపింగ్ యార్డ్ నుండి వచ్చే మురుగు,వ్యర్థ జలాలతో చుట్టు ప్రక్కల ఉన్న ఈత, తాటి చెట్లు చనిపోయి గీత కార్మికుల కుటుంబాలు ఆర్థికంగా చితికిపోయిన సమయంలో 8 సంవత్సరాల క్రితం అప్పటి కలెక్టర్ గీత పారిశ్రామిక సహకార సంఘానికి 5 ఎకరాల స్థలాన్ని కేటాయించి మొక్కలు నాటడానికి సహాయ సహకారాలు అందించారు.ఆ స్థలంలో గీత పారిశ్రామిక సహకార సంఘ సభ్యులు ఈత మొక్కలు నాటి బోరు వేసి వేసవికాలంలో మొక్కలకు నీళ్లు అందిస్తూ ఎనిమిది సంవత్సరాల నుండి సాకుతూ వచ్చాము. ఇప్పుడిప్పుడే కల్లు తీసి అమ్ముతున్న సమయంలో డబుల్ బెడ్ రూమ్ ల నుండి వచ్చే మురుగు జలాల వల్ల ముక్కుపుటలు అదిరే దుర్గంధం వలన కల్లు సేవించడానికి ఈతవనానికి ఎవరు రావడం లేదని,ఆ జలాలతో ఇన్ని సంవత్సరాల నుండి కష్టపడి పెంచిన చెట్లు కూడా చనిపోయే అవకాశం ఉందని ఈత వనమును నమ్ముకుని 350 కుటుంబాలు జవహర్ నగర్‌లో నివసిస్తున్నారని ఆ వ్యర్థ జలాలను మళ్లించి ఈ 350 కుటుంబాలకు ఆధారమైన ఈత వనాన్ని రక్షించాలని కమిషనర్ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నామని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం మాజీ అధ్యక్షులు కారింగుల శంకర్ గౌడ్, డైరెక్టర్స్, టాపర్స్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పామ్ ఆయిల్ పంటల సాగుతో ఆర్థికంగా బలపడాలి

- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తుంది

- శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్







**వికారాబాద్ ప్రతినిధి, జూలై 29(ప్రజాజ్యోతి) :** పామ్ ఆయిల్ పంటలు సాగు చేస్తూ అధిక దిగుబడులతో ఆర్థికంగా బలపడాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులకు సూచించారు. మంగళవారం వికారాబాద్ పరిసర ప్రాంతంలోని కొత్రేపల్లిలోని కాసాని జ్ఞానేశ్వర్ వ్యవసాయ క్షేత్రంలో చేపట్టిన మెగా ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ డ్రైవ్ లో భాగంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, శాసన సభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో వ్యవసాయ శాఖ మంత్రి నాగేశ్వరావు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి రైతులను ఆదుకునే దిశగా పని చేస్తుందన్నారు. పామ్ ఆయిల్ పంట సాగుతో అధిక లాభాలు ఆర్జించడంతో పాటు మూడు సంవత్సరాల పాటు అంతర్గత కూరగాయ పంటలతో వ్యవసాయం సాగు చేయవచ్చునని మంత్రి తెలిపారు. ఆయిల్ ఫామ్ పంటకు ప్రభుత్వం సబ్సిడీని అందిస్తూ రైతులను ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. రైతులకు మొక్కలు ఇవ్వడంతో పాటు డ్రిప్ పరికరాలను అందించే విధంగా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఆయిల్ ఫామ్ పంటలను సాగు చేసుకునే విధంగా రైతులను ప్రోత్సహించాలని అదేవిధంగా మార్కెట్‌లో డిమాండ్ ఉన్న పంటలు వేసుకునే విధంగా అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. అధిక దిగుబడి వచ్చే విత్తనాలను రైతులకు అందించాలని మంత్రి సూచించారు. జిల్లాలో పెద్ద మొత్తంలో ఆయిల్ ఫామ్ పంటలను సాగు చేసినట్లయితే రైతులకు అందుబాటులో ఉండే విధంగా ఫ్యాక్టరీని శంకుస్థాపన చేసుకుందామని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకునే దిశగా రైతు భరోసా, రైతు బీమా పథకాలను అమలుపరుస్తున్నామని, త్వరలోనే పంటల బీమా ను కూడా వర్తింప చేస్తామని మంత్రి తెలిపారు.

శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అత్యధికంగా ప్రాముఖ్యత నిస్తూ రైతుల సంక్షేమం కోసం పనిచేస్తుందన్నారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన ఏడాదిన్నర లోనే వ్యవసాయ రంగం కోసం లక్ష కోట్లకు పైగా ఖర్చు చేసిందని, రైతులను రుణ బారం నుండి విముక్తులను చేయడానికి 25 లక్షల మంది రైతులకు చెందిన 21 వేల కోట్ల రుణాలను మాఫీ చేయడం జరిగిందని సభాపతి తెలిపారు. రైతు భరోసా ను ఏడాదికి ఎకరాకు 12 వేలకు పెంచి కేవలం తొమ్మిది రోజులలో తొమ్మిది వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాలలో వేయడం జరిగిందని ఆయన అన్నారు. రైతు బీమా, సన్న రకాల వడ్లకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్, వ్యవసాయ రంగానికి ఉచితంగా విద్యుత్తు సరఫరా చేస్తున్నట్లు ఆయన తెలిపారు. రైతుల కష్టాలు తీర్చడానికి భూ భారతి తీసుకువచ్చని ఆయన అన్నారు. మన వికారాబాద్ జిల్లాలో మంచి సారవంతమైన భూములు ఉన్నాయని, ఆయిల్ ఫాం పంటకు అనుకూలంగా ఉంటాయని ఆయన తెలిపారు. వరి పంటకు అవసరమైన ఒక్క ఎకరం నీటితో నాలుగు ఎకరాల ఆయిల్ ఫాం తోటలను సాగు చేయవచ్చని, నాటిన మొదటి నాలుగు సంవత్సరాలు 50 వేల 918 రూపాయలను ప్రభుత్వం సబ్సిడీగా ఇస్తుందని ఆయన తెలిపారు. ఆయిల్ ఫాం మొక్కలను ఒకసారి నాటితే 40 సంవత్సరాల వరకు దిగుబడి ఇస్తుందని ఆయన అన్నారు. దొంగల భయం, కోతుల బెడద, చీడపీడలు బాధ ఉండదని ఆయన అన్నారు. ఆయిల్ ఫాం గెలలను ఫ్యాక్టరీ వాళ్ళే డైరెక్ట్ గా కొనుగోలు చేస్తారు కాబట్టి మార్కెటింగ్ ఇబ్బందులు కూడా ఉండవని సభాపతి తెలిపారు. మన దేశం ఏడాదికి లక్ష కోట్ల విలువైన ఆయిల్ ఫాం ను విదేశాల నుండి దిగుమతి చేసుకుంటుందని కాబట్టి మన దగ్గర ఎప్పటికీ డిమాండ్ ఉంటుందని ఆయన అన్నారు. ఆయిల్ ఫాం తోటల పెంపకానికి రైతులు ముందుకు రావాలని, ఆయిల్ ఫాం తోటల సాగుకు ఆసక్తి ఉన్న రైతులకు అన్ని విధాలుగా ప్రోత్సాహం అందిస్తామని సభాపతి అన్నారు.గత ప్రభుత్వం పదేళ్ళ పాలనలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు సాగునీరు అందించే పథకాలను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని, ప్రాణహిత– చేవెళ్ల, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాల పనులకు నిధులు ఇవ్వలేదని అన్నారు. ప్రాణహిత చేవెళ్ల పథకం ద్వారా వచ్చే అయిదేళ్ళలో మన ప్రాంతానికి సాగు నీరు తెస్తానని సభాపతి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టు పరిశ్రమల శాఖ డైరెక్టర్ హష్మీన్ భాష, డిప్యూటీ డైరెక్టర్ నీరజ గాంధీ, జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, జిల్లా ఉద్యానవన, పట్టు పరిశ్రమ అధికారి సత్తార్, వ్యవసాయ శాఖ అధికారి రాజా రత్నం, ఆర్డీఓ వాసుచంద్ర, తహసీల్దార్ లక్ష్మీనారాయణ, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లు, అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే

- ఏయంసి ఛైర్మెన్ కొత్తూరి మహేష్ చొరవతో అంబేడ్కర్ సంఘ భవనానికి నిధులు మంజూరు
- పాలాభిషేకం చేసిన కాలనీ వాసులు

కొడిమ్యాల,జూలై 29,(ప్రజాజ్యోతి):
మండల కేంద్రంలోని అసంపూర్తిగా ఉన్న అంబేడ్కర్ సంఘ భవనాన్ని పదిరోజుల క్రితం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సందర్శించి అవసరమైన నిధులు మంజూరు చేస్తామన్న మాట ప్రకారం పది రోజులు కాకుండానే చొప్పదండి



ఏయంసి ఛైర్మెన్ కొత్తూరి మహేష్ ప్రత్యేక చొరవతో భవన నిర్మాణం పూర్తి చేయడానికి 9.50లక్షలు మంజూరు చేయడం జరిగింది.ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం,చొప్పదండి ఏయంసి ఛైర్మెన్ కొత్తూరి మహేష్ కు అంబేడ్కర్ కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ పర్లపెల్లి ప్రసాద్,లింగాల అజయ్,నెరెళ్ల మోహన్,పర్లపల్లి శ్రవణ్,లింగంపెల్లి మహేష్,కట్ల చిరంజీవి,కల్లెపెల్లి మోహన్,కొత్తూరి శంకర్,చిలుముల శ్రీనివాస్,లింగాల అజయ్,అక్కెనపెల్లి సురేష్,కుల సంఘం సభ్యులు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

## సౌత్ జోన్ ఖేల్ ఇండియా కిక్ బాక్సింగ్ పోటీలకు జ్యోతి స్కూల్ విద్యార్థులు

జగిత్యాల రూరల్, జులై 29, ప్రజాజ్యోతి
జగిత్యాల పట్టణం లోనీ జ్యోతి హైస్కూల్ ఐఐటీ అకాడమీ కి చెందిన 8 వ తరగతి విద్యార్థిని వినీత, సహస్ర , 6 వ తరగతి విద్యార్థిని ప్రజ్వల అస్మిత ఖేలో ఇండియా వారు జులై 26 మరియు 27 తేదీలలో ఎల్ బి స్టేడియం హైదరాబాద్ లో నిర్వహించిన విమెన్స్ కిక్ బాక్సింగ్ యూ- 15 లో ప్రతిభ




చూపించి సౌత్ జోన్ ఖేల్ ఇండియా పోటీలకు ఎంపిక కావడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ శ్రీ బియ్యాల హరి చరణ్ రావు విద్యార్థులను అభినందించి జాతీయ స్థాయిలో సత్తా చాటలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ బియ్యాల హరి చరణ్ రావు, శ్రీధర్ రావు, మౌనిక రావు, అజిత , మాస్టర్ రామాంజనేయులు ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

కొడిమ్యాల,జూలై 29,(ప్రజాజ్యోతి):
మండల కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గాలిపెల్లి లింగమూర్తి ఇటీవల గుండెపోటుతో మృతిచెందాడు.వారి కుటుంబాన్ని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మంగళవారం పరామర్శించారు.అదే గ్రామానికి చెందిన పూట్కూరి మునిరెడ్డి,దుబ్బాక పోసవ్వ మృతిచెందగా వారి





కుటుంబాలను సైతం పరామర్శించారు.ఆయన వెంట ప్యాక్స్ ఛైర్మెన్ మేనేని రాజనర్సింగరావు,ఏయంసి వైస్ చైర్మన్ గడ్డం జీవన్ రెడ్డి,మండల అధ్యక్షుడు చిలివేరి నారాయణ,మాజీ వైస్ఎంపీపీ పర్లపల్లి ప్రసాద్,లింగాల అజయ్,మల్లారెడ్డి తదితరులున్నారు.

## నారాయణ హైస్కూల్‌లో విద్యార్థి క్యాబినెట్ ఎన్నికలు..

కరీంనగర్ బ్యూరో జూలై 29, (ప్రజాజ్యోతి)
నారాయణ హై స్కూల్లో విద్యార్థి నేతృత్వ లక్ష్యాన్ని గుర్తించి,పాఠశాలలో డెమోక్రటిక్ విలువలను పెంపొందించేందుకు క్యాబినెట్ ఎన్నికలు ఎంతో ఉత్సాహభరితంగా నిర్వహించబడ్డాయి.విద్యార్థుల ఓట్ల ద్వారా కొత్త క్యాబినెట్ సభ్యులు ఎన్నికయ్యారు.అనంతరం కొత్తగా ఎన్నుకోబడిన సభ్యులతో ఇన్వెస్టిచర్ కార్యక్రమం పాఠశాల ప్రిన్సిపాల్ భాస్కర్ రెడ్డిచే ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎన్నికైన నూతన ప్రతినిధులు తమ బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తించనున్నట్లు ప్రతిజ్ఞ చేశారు.ఇట్టి కార్యక్రమంలో నారాయణ పాఠశాల జిఎం గోపాల్ రెడ్డి,డీజీఎం వెంకటరమణారెడ్డి ఏజీఎం చైతన్య రావు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేశారు.




# ఘనంగా నాగ పంచమి వేడుకలు

జగిత్యాల,జులై 29, (ప్రజాజ్యోతి)

శ్రావణ మాసంలో శుక్ల పక్ష పంచమిని నాగ పంచమి లేదా నాగులు పంచమిగా హిందువులు జరుపుకుంటారు. ప్రకృతిని ఆరాధించడమనే సంప్రదాయాన్ని భారతీయులు పురాణ కాలం నుంచి అనుసరిస్తున్నారు. శ్రావణ మాసంలో శుక్ల పక్ష పంచమిని నాగ పంచమి లేదా నాగులు పంచమిగా హిందువులు జరుపుకుంటారు.
స్కంద పురాణంలో నాగ పంచమి విశిష్టతను సాక్షాత్తు ఆ పరమ శివుడే వివరించాడు. ఆదిశేషుని సేవకు సంతోషించిన శ్రీమహావిష్ణువు ఓ వరం కోరుకోమంటే అందుకు శేషుడు తాము ఉద్భవించిన పంచమి రోజు నాడు సృష్టిలోని మానవాళి అంతా సర్ప పూజలు చేయాలని ప్రార్థించాడు. ఆదిశేషుని కోరికని మన్నించిన శ్రీహరి శ్రావణ శుద్ధ పంచమి రోజున సర్ప పూజలు చేస్తారని అనుగ్రహించారు శివ లింగానికి, బిల్వ పత్రాలకు ఉన్న అవినాభావ సంబంధము
సంతాన భాగ్యం కోసం.ఈ పంచమి రోజు నాగులను పూజించి, గోధుమలతో చేసిన పాయసాన్ని నైవేద్యంగా సమర్పిస్తారు. పగలంతా ఉపవాసం ఉండి, రాత్రికి ఆహారం తీసుకుంటారు. నాగ పంచమి రోజున నాగులను పూజించినవారికి విష బాధలు ఉండవు. పవిత్రమైన ఈ రోజున సర్పస్తోత్రాన్ని పారాయణం చేసిన వారికి ఇంద్రియాల వల్ల ఏర్పడే రోగాలు బాధించవు. సంతానం లేని దంపతులు నాగపూజ చేస్తే వంశాభివృద్ధి, కార్యసిద్ధి కలుగుతుంది. కాలసర్ప, నాగదోషాలు తొలగిపోతాయి.
నాగ పంచమిరాహు కేతు దోషాల నివారణకు.నాగ పంచమిని బ్రహ్మదేవుడు, ఆదిశేషుని అనుగ్రహించిన రోజుగా పరిగణిస్తారు. నాగుల చవితి మాదిరిగానే నాగ పంచమి నాడు నాగ దేవతను పూజించి, పుట్టలో పాలు పోస్తారు. సర్పపూజతో సంతాన ప్రాప్తి, రాహు-కేతు దోషాలు తొలగిపోతాయి. నాగపంచమి రోజున శ్రీకాళహస్తీశ్వరునికి అభిషేకం చేసిన వారికి సకలసంపదలు కలిగి, రాహు, కేతు, సర్ప, కాలసర్ప దోషాలు తొలగిపోతాయి. నాగ పంచమి రోజు అనంత పద్మనాభ స్వామికి అభిషేకం, అలంకారాలు చేయించిన వారికి ఈతి బాధలు తొలగి, ఆర్థిక ఇబ్బందులు సమసిపోతాయిఈ పనులు చేయకండి.త్రేతాయుగంలో లక్ష్మణుడిగా, ద్వాపరయుగంలో బలరాముడిగా ఆదిశేషుడు అవతరించాడు. యమునా నదిలో శ్రీకృష్ణుడు కాళీయ మర్దనం చేసిన రోజునే నాగపంచమిగానూ, గరుడ పంచమిగానూ జరుపుకుంటారని ఆధ్యాత్మిక వేత్తలు పేర్కొన్నారు. నాగ పంచమి రోజున పుట్టకు పూజలుచేసి పాలు పోస్తారు. నాగదేవతలకు



నీరు, పాలు, పసుపు, కుంకుమతో అభిషేకం చేస్తారు. పసుపు రంగు దారాలను చేతికి కట్టుకుంటారు. కొందరు నాగదేవత బొమ్మలను తయారు చేసి పూజలు చేస్తారు. ఈ రోజున మట్టి తవ్వడం, చెట్లను నరకడం చేయకూడదని పెద్దలు సూచించారు.ఈ వ్రతాన్ని ఎవరు చేయాలంటే.కశ్యప ప్రజాపతి ఆయన భార్యలు వినత, కద్రువల సంతానమే గరుత్మంతుడు, నాగులు. శ్రావణ పంచమి రోజే వినతకు గరుత్మంతుడు, కద్రువకు నాగులు జన్మించారు. కాబట్టి నాగ పంచమి, గరుడ పంచమి పేర్లతో పిలుస్తారు. అలాగే గరుత్మంతుడు లాంటి మాతృభక్తి కలిగిన సంతానం కలగాలని స్త్రీలు గరుడ పంచమి వ్రతం చేస్తారు. అయితే ఈ వ్రతం కేవలం సోదరులున్న స్త్రీలు మాత్రమే చేయాలనే నియమం ఉంది.

## సిపిఎస్ రద్దు చేసేంతవరకు ఉద్యమిస్తాము

### పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ

జగిత్యాల అర్బన్,జులై29, ప్రజాజ్యోతి
గత ఎన్నికల మేనిఫెస్టోలో ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా సిపిఎస్ ను రద్దుచేసి ఓపిఎస్ ను అమలు చేయాలని పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిన్ పెల్లి ఆనంద్ రావు యాల్ల అమర్నాథ్ రెడ్డి అన్నారు.
స్థానిక ప్రభుత్వ న్యూ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు బందం బాపురెడ్డి గారి ఉద్యోగ విరమణ సన్మాన మహోత్సవానికి ముఖ్యఅతిథిలు గా హాజరై వారు మాట్లాడుతూ సెప్టెంబర్ 1 వరకు సిపిఎస్ రద్దు చేయని పక్షంలో 10000 మంది ఉపాధ్యాయులతో హైదరాబాద్ లో ని ఇందిరా పార్కు వద్ద ధర్నా చేస్తాం అని వారన్నారు.
బాపురెడ్డి క్రమశిక్షణ గల వ్యక్తి అని మూడు దశాబ్దాలపైగా ఉపాధ్యాయ వృత్తి లో పనిచేసి ఎంతోమంది విద్యార్థులను



ఉత్తములుగా తయారు చేసిన ఘనత బాపురెడ్డి గారిదే అని అన్నారు.
అనంతరం బాపురెడ్డి గారిని ఘనంగా సన్మానించారు.
ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు ఎనుగంటి వేణు గోపాల్ ఉపాధ్యాయులు ప్రభాకర్ పద్మారాణి ఉస్మాన్ శ్రీలత సుధారాణి సరిత యమున తిరుపతి రాజుకుమార్ తదితరులు పాల్గొన్నారు

## పేదరికం అంటే నీ దగ్గర డబ్బులు లేకపోవడం కాదు –నీలో ఆత్మవిశ్వాసం లేకపోవడం


జగిత్యాల, జులై29, ప్రజాజ్యోతి
పేదరికంగురించిమాట్లాడినప్పుడల్లా మనమందరం డబ్బుల దృష్టిలో ఆలోచిస్తాం. బ్యాంకు ఖాతాలో డబ్బు లేదంటే పేదవాడినే అనుకుంటాం. కష్టాల మధ్య జీవితం సాగిస్తేనే పేదరికమని భావిస్తాం. కానీ వాస్తవికంగా చూస్తే, పేదరికానికి ఆర్థిక స్థితిగతులు మాత్రమే ప్రాతినిధ్యం వహించవు. నిజమైన పేదరికం అనేది మన ఆత్మవిశ్వాసం లోపించినప్పుడు మొదలవుతుంది. మనల్ని మనం నమ్మకపోవడమే నిజమైన పేదరికం. ఇది రూపాయి రూపాయిగా కాకుండా, ప్రతి నిమిషాన్ని తిరస్కరించే భావనగా, మన జీవన నైపుణ్యాలను దెబ్బతీసే విధంగా, మన ఆశయాలను మింగేసే ఆకలి లేని స్థితిగా ఉంటుంది.
ఒకప్పుడు జీవితంలో ఏదైనా సాధించాలనుకునే వ్యక్తి, తనకు అవకాశాలు లేవని, స్థితిగతులు అనుకూలించవని నిరుత్సాహంతో కూర్చుంటే అది దారిద్ర్యం కాదు, దారిద్ర్యాన్ని సృష్టించే మనస్సు. నిన్ను నువ్వే తక్కువగా భావించడం, నీ బలాలను గుర్తించకపోవడం, ప్రతికూలతల ముందే చేతులు ఎత్తేయడం %–% ఇవే నిజమైన పేదరికం లక్షణాలు.
మన దేశంలో ఎందరో ప్రేరణాత్మక వ్యక్తులు పేదరికాన్ని అధిగమించి మహోన్నత శిఖరాలను అధిరోహించారు. డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం చిన్న మత్స్యకార కుటుంబం నుంచి, భారతరత్న శిఖరాన్ని చేరుకున్నారా లేదా? సూపర్ స్టార్ రజనీకాంత్ బస్ కండక్టర్‌గా పని చేసి, ప్రపంచ వ్యాప్తంగా అభిమానులను సంపాదించారా లేదా? వారిని ఆ శిఖరాలకు చేర్చింది డబ్బు కాదు %–% నమ్మకం, పట్టుదల, శ్రమ, ఆత్మవిశ్వాసం.పేదరికాన్ని రూపాయలతో కొలవకండి. ఒకవ్యక్తి దగ్గర కోటీ



రూపాయలు ఉన్నా, అతను ఏ నిర్ణయం తీసుకోలేక పోతే, ఎదుగుదల కోసం అడుగు వేయలేక పోతే, తనను తాను నమ్మకపోతే %–% అతడు పేదవాడే. అటు మరోవైపు, ఒక రైతు చిన్న పొలం మీద కుటుంబాన్ని పోషిస్తూ, మట్టి నమ్మకంతో, తన తల మీద ఆకాశం ఉంది అన్న విశ్వాసంతో బ్రతుకుతుంటే %–% అతడు ధనికుడు. ఎందుకంటే అతనికి ఆశ ఉంది, విశ్వాసం ఉంది, ముందుకు నడిచే నైపుణ్యం ఉంది.మన దేశ యువత, విద్యార్థులు ఈ సందేశాన్ని లోతుగా అర్థం చేసుకోవాలి. చదువు పూర్తయిన వెంటనే ఉద్యోగం రావాల్సిందే అన్న ఒత్తిడితో, ఆత్మన్యూనతతో, నిరాశతో బ్రతకడం మంచిది కాదు. దారులు ఎన్నో ఉంటాయి. వాటిని వెతకాలి. అవకాశాలు తలుపు తట్టకపోతే తానే తలుపు తయారు చేసుకోవాలి. ఈ సమాజంలో మార్పు తెచ్చే నాయకులు కావాలంటే, ముందుగా మనలో మార్పు రావాలి. ఆ మార్పు ఆత్మవిశ్వాసంతో మొదలవుతుంది.
ఇవాళ మనం ఒక వాస్తవాన్ని అర్థం చేసుకోవాలి %–% పేదరికం అనేది శారీరక అంగవైకల్యం కాదు, మానసిక అవరోధం. ఇది మనల్ని మనం చిన్నవాళ్లమని నమ్మించే ఒక దుష్టమైన భావన. ఈ భావనను తొలగించాలి. మన ప్రతిభను మనమే గుర్తించాలి. ఎప్పుడూ శ్రమిస్తే, లక్ష్యంపై దృష్టి పెడితే, మన ఆత్మవిశ్వాసం మనిషిని చరిత్రలో చిరస్థాయిగా నిలిపే శక్తివంతమైన ఆయుధంగా మారుతుంది.
పేదరికం అనేది బయట ఉండదు %–% అది మన మనస్సులో ఉంటుంది. మనం దాన్ని మన తలచొచ్చినట్టు పోషిస్తే అది పరిపుష్టి చెంది మన జీవితాన్ని నియంత్రిస్తుంది. కానీ దాన్ని తుడిచిపెట్టేసే శక్తి మనలోనే ఉంది. ఆత్మవిశ్వాసాన్ని పెంచుకోండి. మీ మీద మీకు నమ్మకం పెంచుకోండి. కష్టాలు వస్తాయి, అవి ఒక పరీక్ష మాత్రమే. జీవితంలో పరీక్షలు వస్తాయి గానీ, అవి మన అసలైన విలువను పెంచే అవకాశాలు కూడా కావచ్చు. సమాజానికి అవసరమైనవారు డబ్బున్నవాళ్లు కాదు %–% ధైర్యమున్నవాళ్లు. లక్ష్యాన్ని చూసి వెళ్తే దారి కనపడుతుంది. మనలోని ధైర్యమే మన సంపద. మన ఆత్మవిశ్వాసమే మన రాజధాని. మీరు మీ జీవితాన్ని ఎలా నిర్మించుకోవాలో నిర్ణయించేది డబ్బు కాదు %–% మీ దృక్పథం, మీ ఆత్మవిశ్వాసం.

## బాధిత కుటుంబానికి ప్రమాద బీమా చెక్కు

ఎల్లారెడ్డిపేట,జులై :29 (ప్రజా జ్యోతి)
ఎల్లారెడ్డి పేట మండల కేంద్రానికి చెందిన ఎడ్ల నర్సయ్య గత సంవత్సరం డిసెంబర్ 28 వ తేదీన పొలం పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ గాతంతో మృతిచెందారు. దీనితో అందుకు సంబంధించిన సమాచారాన్ని సెస్ సిబ్బంది అధికారులకు ప్రమాదభీమా కోసం నివేదించారు. అందుకు సంబంధించిన ప్రమాదభీమా చెక్కు మృతుడి కుటుంబానికి మంజూరు కాగా భాధిత కుటుంబానికి మంజురైన 5 లక్షల రూపాయల చెక్కును ఈ రోజు మండల సెస్ డైరెక్టర్ వరుస కృష్ణహరి చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ చీటి లక్ష్మణ రావు అందె సుభాష్ ఎలగందుల నర్సింలు మండల పార్టీ ఉప అధ్యక్షులు ఆకుల మురళీమోహన్ గౌడ్ మీసం రాజం



బందారపు బాల్రెడ్డి వెంకట్ రెడ్డి సీత్యానాయక్ దేవరాజు పర్శరాంరెడ్డి అంజిరెడ్డి సత్తయ్య బంటి ప్రమోద్ ఆశిర్వాద్ అజ్జు దర్వేష్ తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ కనుసన్నల్లోనే కుట్ర రాజకీయాలు

- .పది సంవత్సరాలు ప్రతిపక్షంలో ఉండి ప్రజల పక్షాన పోరాటం చేసిన ఘనత మాది
- సంక్షేమం అభివృద్ధి ప్రజా పాలన లక్ష్యం : కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్

తంగళ్ళపల్లి, జులైబి 29 (ప్రజా జ్యోతి)

తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించిన నాయకులు ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్ మాట్లాడుతూ నిన్నటి రోజు బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య మాట్లాడిన మాటలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు, పది ఏండ్లు అధికారంలో ఉండి దోపిడి పాలన కొనసాగించింది మి బి ఆర్ ఎస్ నాయకులే, ప్రజలు అనుకుంటేనే మీరు పామ్ హౌస్ లో ఉన్నారన్నారు.




ప్రజలకు అన్యాయం జరగద్దని ప్రతి విషయంలో బాధ్యతాయుతంగా పనిచేసే కలెక్టర్ పై ఆరోపణలు చేయడం సరికాదన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకోమని హెచ్చరిస్తున్నామన్నారు.
ఈ పాత్రికేయ సమావేశం లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ తో కలిసి పార్టీ నాయకులు నేరెళ్ల నరసింగం గౌడ్,లింగాల భూపతి,కట్కం రాజు,శ్రీకాంత్ గౌడ్,బైరినేని రాము,పొన్నాల పరుశురాం,మునిగల రాజు, కావట మల్లేశం,ఆరేపల్లి బాలు, గనది కిషన్,హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## నానో యూరియా డెమోనిస్ట్రేషన్

**ప్రకృతిని రక్షించే వ్యవసాయం వైపు అడుగులు వేద్దాం.**

**మండల వ్యవసాయ అధికారి సందీప్**

కోనరావుపేట:జూలై. 29(ప్రజా జ్యోతి

)తక్కువ పరిమాణంలో అధిక ఫలితాన్ని ఇచ్చే నానో యూరియా వాడకం వలన రైతుల వ్యయం తగ్గడమే కాక భూమి, నీరు, గాలి కాలుష్యం నివారించబడి, మట్టి సారాన్ని పరిరక్షించుకొని భవిష్యత్ తరాలకు నాణ్యమైన నేలను అందిచవచ్చని మండల వ్యవసాయ అధికారులు తెలిపారు కోనరావుపేట మండలం మర్తన్నపేట గ్రామంలో రైతులలో సుస్థిర సాగుపై అవగాహన పెంపొందించడమే ఉద్దేశంగా భారతీయ రైతాంగ సహకార సంస్థ( ఇఫ్కో)వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నానో యూరియా (ద్రవ రూపం) డెమోనిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహించరూ ఈ కార్యక్రమంలో భాగంగా రైతులకు నానో యూరియాను డ్రోన్ స్ప్రే ద్వారా ప్రదర్శించారు. నానో యూరియా ఐదు వందల మిల్లీలీటరు బాటిల్, సంప్రదాయ యూరియా నలబై ఐదు కిలోల ఎరువుతో సమానంగా పంటలకు అవసరమైన నైట్రోజన్‌ను సమర్థవంతంగా అందిస్తుందని ఈ కొత్త విధానాన్ని రైతులు వినియోగించుకోవాలని ప్రకృతిని రక్షించే వ్యవసాయం వైపు అడుగులు వేయాలనీ తక్కువ వ్యయంతో ఎక్కువ దిగుబడిని పొందవచ్చని అన్నారు ఈ ప్రదర్శనలో పాల్గొన్న రైతులు తమ అనుభవాలను పంచుకుంటూ, ఈ విధానం పంటల పెరుగుదలలో ప్రయోజనకరంగా ఉందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారులు, ఇఫ్కో ఫీల్డ్ అసిస్టెంట్ రాజు, రైతులు పాల్గొన్నారు.



# డెంగ్యూ నిర్మూలన దిశగా పటిష్టమైన చర్యలు చేపట్టాలి.

## డెంగ్యూ ప్రభావిత ప్రాంతాలను ఆకస్మిక తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ శ్రీజ

తిరుమలాయపాలెం, జూలై 29, ప్రజా జ్యోతి :

డెంగ్యూ నిర్మూలన దిశగా పటిష్టమైన చర్యలు చేపట్టాలని ఖమ్మం జిల్లా అదనపు కలెక్టర్ శ్రీజ అన్నారు. మంగళవారం ఉదయం తిరుమలాయపాలెం మండలంలో డెంగ్యూ ప్రభావిత ప్రాంతాలైన చంద్రుతండా, మహ్మదాపురం, సుబ్లేడు గ్రామాలను అదనపు కలెక్టర్ శ్రీజ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. పలు సూచనలు జారీ చేశారు. చంద్రుతండా గ్రామంలో డెంగ్యూ కేసులు నమోదు అయిన ప్రదేశాల్లో ప్రత్యేక హెల్త్ క్యాంపులు నిర్వహించాలని, గ్రామపంచాయతీలలో ప్రత్యేక పారిశుధ్య పనులు చేపట్టాలలని, డెంగ్యూ కేసులు నమోదు అయిన ఇండ్లలో మీరు నిల్వ ఉ ఒడకుండా చేయాలి, ఆశా వర్కర్లు, పంచాయతీ కార్యదర్శులు ప్రజలకు సీజనల్ వ్యాధులపై



అవగాహన కల్పించాలి, గ్రామంలో పెద్దలను, యువత ను టీమ్ గా ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించాలని తెలియజేశారు.

అనంతరం మహ్మదాపురం గ్రామపంచాయతీ పరిధిలోని ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలలో వసతులు, పిల్లల ఆరోగ్యం పై ఆరా తీశారు, పాఠశాలలో డ్రైనేజీ సమస్య కొరకు ఇంకుడు గుంత మంజూరు చేయాలని యం.పి.డి.ఓ. కు ఆదేశించారు, సుబ్లేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ల్యాబ్, ఫార్మసిని సందర్శించి స్టాక్ వివరములను అడిగి తెలుసుకున్నారు, ప్రతి ఏ.యన్.యం, ఆశా వర్కర్ల వద్ద ర్యాపిడ్ టెస్ట్ కిట్లు అందుబాటులో ఉండాలని, జ్వర తీవ్రత ఉంటే సి.హెచ్.సి. లేదా జిల్లా ఆసుపత్రికి తరలించాలి, మురుగు కాలువలో ధీమొఫాస్ స్ప్రే చేయాలి, ప్రతి గ్రామపంచాయతీలో హెల్త్ క్యాంపులు నిర్వహించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారి టి.రాంబాబు, జిల్లా వైద్యాధికారి వి.సుబ్బారావు, యం.పి.డి.ఓ. యస్.కె. సిలార్ సాహెబ్, యం.పి.ఓ. పి. సూర్యనారాయణ, పి.హెచ్.సి. డాక్టర్ వసుంధర, పంచాయతీ కార్యదర్శులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# నానో యూరియా డెమోనిస్ట్రేషన్

## ప్రకృతిని రక్షించే వ్యవసాయం వైపు అడుగులు వేద్దాం.

## మండల వ్యవసాయ అధికారి సందీప్

కోనరావుపేట:జూలై. 29(ప్రజా జ్యోతి)

తక్కువ పరిమాణంలో అధిక ఫలితాన్ని ఇచ్చే నానో యూరియా వాడకం వలన రైతుల వ్యయం తగ్గడమే కాక భూమి, నీరు, గాలి కాలుష్యం నివారించబడి, మట్టి సారాన్ని పరిరక్షించుకొని భవిష్యత్ తరాలకు నాణ్యమైన నేలను అందిచవచ్చని మండల వ్యవసాయ అధికారులు



తెలిపారు కోనరావుపేట మండలం మర్తన్నపేట గ్రామంలో రైతులలో సుస్థిర సాగుపై అవగాహన పెంపొందించడమే ఉద్దేశంగా భారతీయ రైతాంగ సహకార సంస్థ( ఇఫ్కో)వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నానో యూరియా (ద్రవ రూపం) డెమోనిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహించరూ ఈ కార్యక్రమంలో భాగంగా రైతులకు నానో యూరియాను డ్రోన్ స్ప్రే ద్వారా ప్రదర్శించారు. నానో యూరియా ఐదు వందల మిల్లీలీటరు బాటిల్, సంప్రదాయ యూరియా నలభై ఐదు కిలోల ఎరువుతో సమానంగా పంటలకు అవసరమైన నైట్రోజన్‌ను సమర్థవంతంగా అందిస్తుందని ఈ కొత్త విధానాన్ని రైతులు వినియోగించుకోవాలని ప్రకృతిని రక్షించే వ్యవసాయం వైపు అడుగులు వేయాలనీ తక్కువ వ్యయంతో ఎక్కువ దిగుబడిని పొందవచ్చని అన్నారు ఈ ప్రదర్శనలో పాల్గొన్న రైతులు తమ అనుభవాలను పంచుకుంటూ, ఈ విధానం పంటల పెరుగుదలలో ప్రయోజనకరంగా ఉందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారులు, ఇఫ్కో ఫీల్డ్ అసిస్టెంట్ రాజు, రైతులు పాల్గొన్నారు.

# డోలమైట్ మైన్ కార్మిక సంఘం ఏఐటియుసి అధ్యక్షుడిగా శివాజీ.

కారేపల్లి, జూలై 29, ప్రజా జ్యోతి:
విశాఖ స్టీల్ ప్లాంట్ అనుబంధ సంస్థ సింగరేణి మండల పరిధిలోని మాదారం డోలమైట్ మైన్ కార్మిక సంఘం ఏఐటీయూసీ అధ్యక్షుడిగా శివాజీ, ప్రధాన కార్యదర్శిగా బి. వీరు ను ఏకగ్రీవంగా మంగళవారం ఎన్నుకున్నట్లు యూనియన్ నాయకులు రామకృష్ణ తెలిపారు. సింగరేణి మండలం మాదారం డోలమైట్ యూనియన్ కార్యాలయం నందు రామకృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో నూతన కమిటీని



ఎన్నుకున్నారు. ఏఐటియుసి అధ్యక్షుడిగా కొల్లి శివాజీ, గౌరవ అధ్యక్షులుగా కొల్లి వీరయ్య,వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎం. శివ లాల్, వైస్ ప్రెసిడెంట్ గా కె వి ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా బి.ఈరు,అదనపు కార్యదర్శిగా బి.చందు, కోశాధికారిగా సిహెచ్ గోపాల్ రావు, ఉప కోశాధికారిగా అబ్దుల్ అజీజ్, బి. రాందాస్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా బి. మోహన్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులైన శివాజీ,ఈరు లు మాట్లాడుతూ కార్మికుల సమస్యలు యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లేందుకు తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. పెండింగ్ లో ఉన్న కార్మికుల సమస్యలు పరిష్కరించేంతవరకు యూనియన్ తరపున నిరంతర పోరాటం కొనసాగిస్తామన్నారు. డోలమైట్ మైన్ లో ఖాళీ అయిన ఉ ద్యోగాలు యాజమాన్యం తక్షణమే భర్తీ చేయాలని కోరారు. ప్రభావిత గ్రామాల్లో అభివృద్ధి పనులకు యాజమాన్యం నిధులు మంజూరు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఓసి బ్లాస్టింగ్ వల్ల ఇండ్ల గోడలు పగిలి పోతున్నా

## బాధితా గిరిజనులకు నష్టపరిహారం ఇవ్వాలి.

## బొగ్గు డంపింగ్ దుమ్ము ప్రజల ఇబ్బందులు ఎప్పుడు తీరేను.?

## సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రేపాకుల శ్రీనివాస్

టేకులపల్లి,జూలై 29,ప్రజాజ్యోతి:

ఇల్లందు ఏరియా కెఓసిలో జరిపే బ్లాస్టింగ్ వల్ల,బొగ్గు డంపింగ్ వల్ల కిష్టారం గ్రామంలో ఆదివాసీల ఇండ్లు బీటలు వారి ప్రమాదకరంగా మారిందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రేపాకుల శ్రీనివాస్ ఆరోపించారు.మంగళవారం కిష్టారం గ్రామంలో సిపిఎం నాయకులు పర్యటించి,ఈ సందర్భంగా గ్రామంలో సమస్యలు తెలుసుకున్నారు.అనంతరం జరిగిన జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ బొగ్గు మసి దుమ్ము తో పంటలు నాశనం అవుతున్నాయని వారు ఆరోపించారు. ప్రజలు అనేక అనారోగ్య సమస్యల బారిన పడుతున్నారని ఆయన విమర్శించారు. సింగరేణి సంస్థ కోసం సాగు భూములతో పాటు ఆదివాసీల ప్రాణాలు కోల్పోతున్నారన్నారు అని వారు ఆరోపించారు. సింగరేణి సంస్థ మాత్రం భూసేకరణ సందర్భంగా మాయమాటలతో గిరిజనులను మోసం చేశారని ఆయన విమర్శించారు.కిష్టారం గ్రామంలో ఆసుపత్రి నిర్మించాలని అయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. దుమ్ము, ధూళి వల్ల వరి పొలాలు,పత్తి, మిర్చి పంటలు మసిబారిపోతున్నాయని వారు



ఆరోపించారు. పంటలు నష్టపోతున్న వారికి నష్టపరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ దుమ్ము ధూళి ప్రజల ఆరోగ్య కష్టాలు తీరేది ఎప్పుడని సింగరేణి యాజమాన్యాన్ని వారు ప్రశ్నిస్తున్నారు. అదేవిధంగా గ్రామంలో చదువుకున్న యువకులకు, భూముల కోల్పోయిన వారికి ఉపాధి అవకాశాలు కల్పించాలని వారు కోరారు. సాగు భూములు కోల్పోయిన వారికి కొందరికి ఇంకా నష్టపరిహారం,పునరావాసం అందలేదని వారికి వేంటనే నష్టపరిహారం, పునరావాసం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు.రాబోయే కాలంలో ఈ సమస్యల పరిష్కారానికి పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఈసం నర్సింహారావు, మండల కమిటీ సభ్యులు కడుదుల వీరన్న,జోగ దశరథ్,చింత రమేష్ బాబు,జబ్బ రామకృష్ణ, కన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.3

# భూభారతిలో సాదాబైనామ దరఖాస్తుదారులకు పట్టా పాస్ పుస్తకాలు వెంటనే అందించాలి

## సిపిఐఎంల్ న్యూడెమోక్రసీ నేత గొర్రెపాటి రమేష్

తిరుమలాయపాలెం, జూలై 29, ప్రజాజ్యోతి :

తిరుమలాయపాలెం మండల కేంద్రంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల ముఖ్య కార్యకర్తల జనరల్ బాడీ సమావేశం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఐఎంల్ న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్ పాల్గొని మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ



రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత భూముల క్రమబద్ధీకరణ పేరుతో సాదాబైనామలో లక్షల దరఖాస్తులు మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకున్నారని ఆ దరఖాస్తులను గత ప్రభుత్వం పరిశీలన చేయటం లో ఫెయిల్ అయింది. నేడు కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వం ధరణి పోర్టల్ పేరు మార్చిభూభారతి పేరుతో భూములను క్రమబద్ధీకరిస్తామని చెప్పి మాటలకే పరిమితం అయ్యారు తప్ప దరఖాస్తుదారుల ను పరిశీలించడం లేదు అని వారు అన్నారు. అనేక వందల కొలది మండలంలో సదాబినామిలో దరఖాస్తులు చేసుకొని రైతాంగం ప్రభుత్వ ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నారని ఎప్పుడు క్రమబద్ధీకరణ జరుగుతుందో తెలియని ఆందోళనలో రైతులు ఉన్నారని తక్షణమే ఆ దరఖాస్తులను పరిశీలించి క్షేత్రస్థాయిలో అందరికీ పట్టా పాస్ పుస్తకాలు అందించాలని వారు కోరారు.

# కాంగ్రెస్ లో చేరిన శివయ్య

ఇల్లందు, జులై 29, ప్రజాజ్యోతి:
నియోజకవర్గంలోని కామేపల్లి మండలానికి చెందిన సీనియర్ టిడిపి నాయకుడు తోటకూరి శివయ్య మంగళవారం ఎమ్మెల్యే కోరం కనకయ్య, మాజీ ఎమ్మెల్సీ పొట్ల నాగేశ్వరరావు ల ఆధ్వర్యంలో హైదరాబాద్ లో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, టిపిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేశారు. ముందుగా ఎమ్మెల్యే కోరం కనకయ్య రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, టిపిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ లకు శాలువా, పూల బొకేతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కామేపల్లి



సొసైటీ వైస్ చైర్మన్ గుజ్జర్లపూడి రాంబాబు, జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ ఫతే మహమ్మద్, ఏపూరి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# స్పాట్ కౌన్సిలింగ్ ను వినియోగించుకోగలరు.

కారేపల్లి, జూలై 29, ప్రజా జ్యోతి : సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి లో గల శ్రీ కవిత ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్నటువంటి తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాల నందు ప్రథమ సంవత్సరంలో ఖాళీగా ఉన్న సీట్ల



కొరకు జరుపు స్పాట్ కౌన్సిలింగ్ లకు అర్హులైన విద్యార్థులు హాజరై సీట్లు పొందగలరని మంగళవారం కళాశాల ప్రిన్సిపాల్ కందాల లిల్లీ ఒక ప్రకటన తెలిపారు. ఆమె మాట్లాడుతూ ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంపీసీ గ్రూపులో 8 ఖాళీలు బైపిసి గ్రూపులో 23 సీట్లు ఖాళీలు కలవు. అందుకొరకు ఈనెల 31 వ తారీకు నాడు నిర్వహించు స్పాట్ కౌన్సిలింగ్ కి అర్హులైన విద్యార్థులు ఉదయం 9 గంటల వరకు కాలేజీకి చేరుకొని స్పాట్ అడ్మిషన్ లో పాల్గొని సీట్లు పొందగలరని, అర్హులైన విద్యార్థులకు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆమె పేర్కొన్నారు.

# సీ అండ్ యండి, డైరెక్టర్ ను కలిసిన నేతలు

ఇల్లందు, జులై 29, ప్రజాజ్యోతి:
సింగరేణి సంస్థ సీ అండ్ యండి ఎన్. బలరాం, డైరెక్టర్ గౌతమ్ పోట్రును మంగళవారం కొత్తగూడెంలో మాజీ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్, టిబిజికెఎస్ సెంట్రల్ కమిటీ నాయకుడు



ఎస్. రంగనాథ్ లు మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అదేవిదంగా సింగరేణి సంస్థ సీ అండ్ యండి ఎన్. బలరాంకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సింగరేణికి పుట్టినిల్లయిన ఇల్లందు భవిష్యత్తు కోసం సహకరించాలని కోరారు. జెకె ఓసి పొడగింపు ప్రాజెక్టు త్వరితగతిన ప్రారంభించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకుడు ఘాజీ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు పట్టాలు ఇవ్వకుండా అన్యాయం చేస్తున్న అధికారులు

## సంవత్సరాలుగా సాగు చేస్తున్న భూమి పట్టాలు ఇవ్వరా.

## సర్వే నెంబర్ 630, 650,660 పట్టాలు ఇవ్వకుండా నిరాకరణ

టేకులపల్లి,జూలై29,ప్రజాజ్యోతి:

మండలంలోని మూడు తండా గ్రామానికి చెందిన లంబాడి గిరిజన రైతులు సంవత్సరాలుగా 30 ఎకరాలకు పట్టాలు మంజూరు చేయక ఇబ్బంది పడుతున్నామని మూడుతండా గ్రామస్తులు తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వం ఎరువులు తీసుకోవాలన్న, సొసైటీలలో లోన్లు తీసుకోవాలన్న పట్టా ఆన్లైన్ పానీలు అడుగుతున్నారు అవి లేక మాకు వ్యవసాయానికి పెట్టుబడును లేక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నామని వారు ఆరోపించారు. దశాబ్దాలుగా తాము సాగు చేసుకుంటున్న భూమికి రెవెన్యూ శాఖ అధికారులు ఎందుకు ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వారు ప్రశ్నిస్తున్నారు.గత ప్రభుత్వం హయాంలో కొంతమందికి సాగు పట్టాలిచ్చినప్పటికీ అది సంపూర్ణం కాకపోవడంతో అర్హులైన గిరిజనులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. దశాబ్దాల తరబడి రెవెన్యూ పట్టాల కోసం గిరిజన లంబాడి జాతి బిడ్డలు కళ్లు కాయలు కాసేలా ఎదురు



చూస్తున్నారు. భూములపై ఆధారపడి జీవనం సాగిస్తున్న వారికి రెవెన్యూ హక్కు పత్రాలు అందజేయడం ద్వారా శాశ్వత పరిష్కారం లభించనుందని ఆశపడ్డ మూడు తండ రైతులకు ఆశనిపాతమే మిగిలింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి మూడు తండా గ్రామస్తులు చెందిన సర్వేనెంబర్లు 630, 650, 660 గల సర్వే నెంబర్లు రైతులకు పట్టాలు మంజూరు చేయాలని గ్రామస్తుల సమక్షంలో టేకులపల్లి తాసిల్దార్ వీరభద్రానికి మంగళవారం వినతి పత్రం అందజేయడం జరిగింది.

తాసిల్దార్ వివరణ

దశాబ్దాలుగా సాగు చేస్తున్న వ్యవసాయ భూమి పట్టాలు రాకపోవడంతో మంగళవారం రైతులు వినతి పత్రం ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు.వారికి న్యాయం చేయడం కోసం క్షేత్రస్థాయిలో ఫీల్డ్ సర్వే నిర్వహించి అర్హులైన గిరిజన లంబాడి బిడ్డలకు న్యాయం చేసేలా చూస్తామని వారు తెలిపారు.

# జూలై 31న జాబ్ మేళా నిర్వహణ

## జిల్లా ఉపాధి అధికారిణి మాధవి

## ప్రైవేట్ కంపెనీల్లో ఉద్యోగాలకై జాబ్ మేళా నిర్వహణ

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు కల్పించుటకు జూలై 31న గురువారం ఉదయం 10.00 గంటలకు మోడల్ కెరీర్ సెంటర్ (ప్రభుత్వ ఐటిఐ.,టేకులపల్లి) ఖమ్మం నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారిణి ఎన్. మాధవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఓయాసిస్ ఫర్టిలిటి కంపెనీ,హైదరాబాద్ లో ఒక ఫ్లోర్ కోఆర్డినేటర్ పోస్ట్, ఆర్ట్ కోఆర్డినేటర్ ఒక పోస్ట్, పేషెంట్ రిలేషన్ ఎగ్జిక్యూటివ్ 2 పోస్ట్ లు (మహిళలు), బిజినెస్ డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్ (మేల్ ) 2 పోస్ట్ లు,అడ్మిన్ ఎగ్జిక్యూటివ్ (మేల్) ఒక పోస్ట్, ఒక పేషెంట్ కౌన్సిలర్ (మహిళలు) ఏదైనా డిగ్రీ విద్యార్హతతో, 2 స్టాఫ్ నర్స్ పోస్టులు ఏ.ఎన్.ఎం,జి.ఎన్.ఎం,బి.ఎస్సి నర్సింగ్ విద్యార్హతతో, 2 ఫార్మాసిస్టు పోస్ట్ లు డిప్లొమా లేదా డిగ్రీ ఇన్ ఫార్మసీ విద్యార్హత ఉండాలని అన్నారు. ఎంపికైన వారికి వేతనం 25 వేల నుండి 30 వేల వరకు ఉ ంటుందని అన్నారు.మధుకాన్ షుగర్, పవర్ ఇండస్ట్రీలో ట్రైనీ అసిస్టెంట్ (బి.ఏ/ బికాం), ట్రైనీ ( ఐటిఐ ఫిట్టర్),ట్రైనీ కెమిస్ట్ (బి.ఎస్సి కెమిస్ట్రీ),జిఈటి (బీటెక్) విద్యార్హతతో 24 పోస్ట్ లు ఖాళీగా ఉ న్నాయని,వీటికి దరఖాస్తు చేసుకునేందుకు అభ్యర్థులకు 18 నుంచి 30 సంవత్సరాల వయస్సు ఉండాలని,ప్రభుత్వ నిబంధనల ప్రకారం వేతనం ఉంటుందని తెలిపారు.శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థలో 50 బిజినెస్ డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్ పోస్ట్ ఖాళీగా ఉన్నాయని వీటికి 20 నుంచి 35 సంవత్సరాలు గల పురుషులు మాత్రమే దరఖాస్తు చేసుకోవచ్చని,ఏదైనా డిగ్రీ విద్యార్హత సరిపోతుందని, వేతనం 20 వేల 688 రూపాయలతో పాటు పి.ఎఫ్.,ఈ.ఎస్.ఐ లభిస్తాయని అన్నారు.ఖమ్మం జిల్లాలో ఖాళీగా ఉన్న మొత్తం 86 ఉద్యోగాల భర్తీకి గాను జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు,విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో జాబ్ మేళాకు హాజరు కావాలని జిల్లా ఉపాధి అధికారిణి ఆ ప్రకటనలో తెలిపారు.

## ఈనెల 31న మిర్యాలగూడలో జిల్లాస్థాయి సబ్ జూనియర్, క్రెడిట్ జూడో పోటీలు

మిర్యాలగూడ, జులై 29,(ప్రజాజ్యోతి):

ఈనెల 31న మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక బీసీ భవన్ లో జిల్లా స్థాయి సబ్ జూనియర్, క్రెడిట్ జూడో పోటీలు నిర్వహిస్తున్నట్లు మిర్యాలగూడ జూడు అసోసియేషన్ ప్రెసిడెంట్, కోచ్ కె. శ్రీధర్



తెలిపారు. మంగళవారం స్థానికంగా మాట్లాడుతూ జిల్లా జూడో అసోసియేషన్ ప్రెసిడెంట్ కె. ఆంజనేయులు, సెక్రెటరీ ఎస్.కె. ఫర్వేజ్ ఆదేశాల మేరకు ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లావ్యాప్తంగా విద్యార్థులందరూ ఈ పోటీలో పాల్గొనాలని, ప్రతిభ చూపాలని కోరారు. పోటీలకు వచ్చే విద్యార్థులు తప్పనిసరిగా ఆధార్ కార్డు, బర్త్ సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో హాజరుకావాలని కోరారు. మరిన్ని వివరాలకు 9912352301 నెంబర్ లో సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు క్రీడాకారులు ఉన్నారు.

## సెల్ఫోన్ సిగ్నల్స్ రాక పలు గ్రామ ప్రజల నిరసన

ఖానాపూర్ రూరల్ జూలై 29 (ప్రజా జ్యోతి )

ఖానాపూర్ మండలం లోనిరాజురా, బావాపూర్( ఆర్) చందు నాయక్ తండా, దాసు నాయక్ తండా, సింగాపూర్ గ్రామాల్లో సెల్ఫోన్ సిగ్నల్స్




రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మంగళవారం గ్రామాల ప్రజలు రాజుర కేంద్రంలో నిరసన వ్యక్తం చేశారు సిగ్నల్ సమస్య పరిష్కరించాలని గ్రామస్థులు అన్నారు విద్యార్థుల చదువులకు పెన్షన్లు తీసుకోవడం, అత్యవసర సమయాల్లో ఫోన్లకు ఇబ్బంది తోపాటు పెన్షన్లు తీసుకునేందుకు ఫోన్లు మాట్లాడేందుకు బంగాళాపైకి ఎక్కాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేసారు సిగ్నల్ సమస్య వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను కోరుతున్నారు.

## ప్రభుత్వ ఉపాధ్యాయుడు మున్సిపల్ 20 మంది కార్మికులకు రేన్ కోట్లు పంపిణీ

ఖానాపూర్ జూలై 29 (ప్రజాజ్యోతి )

స్థానిక మున్సిపల్ 20 మంది కార్మికులకు ఖానాపూర్ పట్టణానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులు వాల్గోట్ కిషన్ మంగళవారం రేన్



కొట్ లను అందజేశారు. ప్రతి రోజు తెల్లవారక ముందే పట్టణాన్ని శుభ్రపరుస్తున్న కార్మికులకు వర్షతాకిడి ఆపేందుకు వాల్ల శ్రమను గుర్తించి అందజేయడం పట్ల ప్రభుత్వ ఉపాధ్యాయుడు కిషన్ను మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్ అభినందించారు ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ సిబ్బంది సురేందర్,ఫిరోజ్,శంకర్, చేతన్ కార్మికులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం రూరల్ సబ్ రిజిస్టర్ గా నూతన పదవీ బాధ్యతలు చేపట్టిన యామిని

ఖమ్మంజూలై 29 (ప్రజాజ్యోతి ):

మంగళవారం ఖమ్మం రూరల్ మండల సబ రిజిస్టర్ గా పదవి బాధ్యతలు చేపట్టిన యామిని. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రూరల్ మండల పరిధిలో ప్రజలకు రిజిస్ట్రేషన్ ఆఫీస్ కు వచ్చే



ప్రజలకు ఆఫీస్ పనివేళలో అందరికీ అందుబాటులో ఉంటూ రిజిస్ట్రేషన్ పనుల్లో అవుతవుకలు లేకుండా,ఎవరికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రిజిస్ట్రేషన్ నిమిత్తము ప్రజల కోసం ప్రజాసేవ చేయడమే నా మార్గమని ఖమ్మం రూరల్ ప్రజలకు నా హృదయపూర్వక ధన్యవాదములు అన్నారు.

## రేవంత్ రెడ్డికి ఊరట

మొదటిపేజీ తరువాయి..

తెలంగాణ హైకోర్టు క్వాష్ చేసింది.అయితే హైకోర్టు ఆదేశాలపై ఎన్ పెద్దిరాజు సుప్రీంకోర్టులో సవాలు వేశారు. ఈ కేసును వేరే రాష్ట్రానికి బదిలీ చేయాలంటూ సుప్రీంను ఆశ్రయించారు. ఆ పిటిషన్‌లో హైకోర్టు తీర్పునకు సంబంధింన అంశాలతో పాటూ జడ్జి పైన అభ్యంతరకర వ్యాఖ్యలు చేసినట్లు- సమాచారం. ఎన్ పెద్దిరాజు వేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ ధర్మాసనం డిస్మిస్ చేసింది. అలాగే ఎన్ పెద్దిరాజుతో పాటు-, ఆయన అడ్వకేట్ రితేష్ పాటిల్‌కు కోర్టు ధిక్కరణ నోటీసులు జారీ చేసింది. పిటిషనర్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన సీజేఐ బీఆర్ గవాయి తదుపరి విచారణకు పిటిషనర్ అండ్ పెద్దిరాజు వ్యక్తిగతంగా కోర్టుకు హాజరుకావాలని ఆదేశించారు. భూ వివాదం వ్యవహారంలో సొసైటీ- స్థలాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నించారని 2016లో రేవంత్‌రెడ్డి, ఆయన సోదరుడు కొండల్ రెడ్డి, లక్ష్మయ్య పై పెద్దిరాజు ఫిర్యాదు మేరకు గచ్చిబౌలి పీఎస్‌లో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు. తనపై కేసును కొట్టివేయాలని సీఎం రేవంత్‌రెడ్డి 2020లో దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన ఉన్నత న్యాయస్థానం.. ఫిర్యాదు దారు ఆరోపణల్లో సరైన సాక్ష్యాధారాలు లేవని పేర్కొంది. రేవంత్‌పై నమోదైన కేసును కొట్టివేసింది. తెలంగాణ హైకోర్టు తీర్పు అనంతరం.. కేసు విచారణను మరో రాష్ట్రానికి బదిలీ చేయాలని కోరుతూ పెద్దిరాజు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఆ పిటిషన్‌ను మంగళవారం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిష్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం డిస్మిస్ చేసింది.పిటిషన్‌లో.. ఉత్తర్వులు ఇచ్చిన హైకోర్టు న్యాయమూర్తిపై అభ్యంతరకర వ్యాఖ్యలు ఉన్నాయని సీజేఐ జస్టిస్ గవాయ్ తెలిపారు.

## నారాయణపేట మక్తల్ కోడంగల్ ఎత్తిపోతల పథకంలో భూములు కోల్పోతున్న రైతులకు ముఖ్యమంత్రి యిచ్చిన మాటను నిలబెట్టుకోవాలి!

### భూ నిర్వాసితులకు న్యాయమైన పరిహారం చెల్లించాలి

నారాయణపేట ప్రతినిధి 29 జులై ( ప్రజా జ్యోతి):

తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం(%ూ×ఖూ%) ఆధ్వర్యంలో నేడు నారాయణపేట మండలంలోని పేరపల్ల గ్రామంలో భూ నిర్వాసిత రైతులను కలిసి వివరాలు తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పశపద్మ గారు మక్తల్ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం కోసం భూసేకరణ చేస్తున్న ప్రభుత్వ అధికార యంత్రాంగం రైతులతో బలవంతంగా ప్రలోభాలకు గురిచేస్తూ మాయ మాటలు చెప్పి భూసేకరణ చేయవద్దని 2013 భూ సేకరణ చట్టం ప్రకారం న్యాయమైన పరిహారం ఇవ్వాలని నారాయణపేట జిల్లా ప్రగతి బాట పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవ బహిరంగ సభలో ఎత్తిపోతల పథకంలో భూములు కోల్పోతున్న రైతులకు ముఖ్యమంత్రి గారు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శ కామ్రేడ్ పశ్యపద్మ గారు డిమాండ్ చేశారు. భూములు కోల్పోతున్న



రైతులు మాట్లాడుతూ ప్రాజెక్టు కోసం మేము భూములు ఇవ్వడం సంతోషమే కానీ మాకు సరైన పరిహారం అందడం లేదని భూములను సేకరించడంలో రెవెన్యూ అధికారులు గ్రామాల్లో చేసిన సర్వే తప్పులతడకగా ఉందని భూవిస్తీర్ణ వివరాలు సరిగ్గా సేకరించడం లేదని ఎకరాకు 14 లక్షల రూపాయలు నష్టపరిహారం కేటాయించడం ఎంతవరకు సమంజసం అని బహిరంగ మార్కెట్లో ఎకరాకు 40 లక్షల విలువ ఉందని తర తరాలుగా సాగు చేసుకుంటున్నా భూమిని మేము కోల్పోతే మా జీవనాధారం కష్టమవుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. పశ్యపద్మ గారు మాట్లాడుతూ:- నారాయణపేట మక్తల్ కొడంగల్ ఎత్తిపోతల ప్రాజెక్టు కోసం భూమిని కోల్పోతున్న రైతులకు రాష్ట్ర ముఖ్యమంత్రి గారు మెడికల్ కాలేజీ ఎత్తిపోతల పథకం ప్రారంభోత్సవ బహిరంగ సభలో స్వయానా ముఖ్యమంత్రి గారు ఇచ్చిన హామీ ప్రకారం ఎకరాకు 20 లక్షల రూపాయలైనా సరే రైతులకు న్యాయమైన పరిహారం అందిస్తామని అభివృద్ధికి అడ్డుపడకండి ఎవరి నా మాటలు నమ్మొద్దని భూసేకరణకు సహకరించండి రైతులకు విజ్ఞప్తి చేసిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అభివృద్ధికి మేము వ్యతిరేకం కాదు కానీ రైతులకు న్యాయం చేయండి మీరు చెప్పిన మాట ప్రకారం ఎకరాకు న్యాయమైన పరిహారం ఇవ్వాలని పశ్యపద్మ గారు డిమాండ్ చేశారు.

తరతరాలుగా రైతులు సాగు చేసుకుంటున్న భూముల్లో వారి సొంత ఖర్చులతో పండ్లతోటలు చెట్లు రోడ్లు బావులు బోర్లు పశువుల పాకలు వేసుకున్నారని వాటికి కూడా నష్టపరిహారం ఇవ్వాలని కోరారు భూనిర్వాసిత రైతులు చేస్తున్న పోరాటానికి తెలంగాణ రైతు సంఘం అండగా ఉంటుందని ఇట్టి సమగ్రమైన విషయాలను ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లి మీ సమస్యను పరిష్కరించడానికి చొరవ తీసుకుంటానని తెలిపారు రైతులకు న్యాయమైన పరిహారం అందే వరకు ఈ పోరాటంలో పాల్గొంటామని తెలిపారు ముఖ్యమంత్రి గారు నారాయణపేట జిల్లా అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టి ఈ ప్రాంత రైతాంగానికి న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అన్ని విధాలుగా వెనుకబాటుకు గురైన నారాయణపేట జిల్లాకు ప్రాజెక్టు తప్పనిసరి అవసరమని మన ప్రాంతానికి నీళ్లు అవసరమని అదే సమయంలో భూనిర్వాసితులకు కూడా సరైన న్యాయం చేయాలని కోరారు గత 14 రోజులుగా భూ నిర్వాసిత రైతులు న్యాయమైన పరిహారం కోసం ఆందోళన చేస్తున్న ప్రభుత్వ అధికారులు ఈ ప్రాంత ప్రజా ప్రతినిధులు పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు భూ నిర్వాసితులకు న్యాయం జరిగే వరకూ ఉద్యమిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నారాయణపేట జిల్లా నాయకులు దాసరి చెన్నయ్య నాగరాజు సంతోష్ వెంకటేష్ నరసింహ వెంకటయ్య హనుమంతు ఆశప్ప రాములు పేరపల్ల గ్రామ భూనిర్వాసితుల సంఘం నాయకులు ఆంజనేయులు రాము గోపాల్ తదితరులు రైతులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల బిల్లుల చెల్లింపులో జాప్యం రానివ్వం

- -ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు
- -95 లక్షల పేద కుటుంబాలకు సన్నబియ్యం ఇస్తున్నాం
- -కోటపల్లి ప్రాజెక్టు అభ్యర్థి కోసం 90 కోట్లు విడుదల చేశాం
- -రానున్న మూడేళ్లలో తాండూరును అన్నివిధాల అభివృద్ధి చేస్తాం
- -ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క
- -ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబు
- -అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

తాండూర్ జులై 29 ప్రజా జ్యోతి :

దశబ్ద కాలం పాటు ఎదురుచూసిన పేదల కళా నిజం చేసిన ప్రభుత్వం మాది అని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. వికారాబాద్ జిల్లా తాండూర్ నియోజకవర్గ పర్యటనలో భాగంగా పెద్దేముల్ మండలం జి పి ఆర్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి స్థానిక శాసన సభ్యుడు మనోహర్ రెడ్డి సభా అధ్యక్షత వహించారు. ఇట్టి సమావేశానికి తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఉమ్మడి రంగా రెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి, తెలంగాణ ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విఫ్ పట్నం మహేందర్ రెడ్డి లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క మాట్లాడుతూ ఎంతో మంది పెద్దలు తాండూర్ అసెంబ్లీ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించారని గుర్తు చేశారు. అలాగే తాండూర్ అభివృద్ధి కోసం నిరంతరం ఆలోచన చేస్తున్న నాయకుడు తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అని అభిందించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం దశబ్ద కాలం పాటు పేద ప్రజలను మభ్యపెడుతూ పేదలకు ఇండ్లు రేషన్ కార్డులు కూడా ఇవ్వలేని పరిస్థితి నెలకొందని విమర్శించారు. పేదలకు రావలసిన సంక్షేమ పథకాల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగి తిరిగి





అలసిపోయి కాంగ్రెస్కు పట్టం కట్టారు అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి పేదవాడికి ఇచ్చిన హామీని నెరవేర్చడమే లక్ష్యంగా ముందుకు వెళ్తామన్నారు. తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ తాండూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసినందుకు తాను ముందుంటానని చెప్పారు. ప్రస్తుతం రోడ్లు అధ్వానంగా మారాయని సుమారు 300 కోట్ల రూపాయలతో రోడ్ల నిర్మాణం పనులు చేయాల్సి ఉందన్నారు. అంతేగాకుండా వివిధ అభివృద్ధి పనుల కోసం మరో రూ 70 కోట్ల రూపాయలు అవసరం ఉందన్నారు. ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడమే లక్ష్యంగా ముందుకు వెళ్తానని చెప్పారు. జిల్లా మంత్రి శ్రీధర్ బాబు, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ల సహకారంతో తాండూర్ నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని చెప్పారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యుడు రమేష్ మహారాజ్, రాష్ట్ర వైశ్య కార్పొరేషన్ చైర్పర్సన్ కల్వ సుజాత, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎస్పీ నారాయణరెడ్డి, తాండూరు సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి వైస్ చైర్మన్ రవి గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు మాజీ కౌన్సిలర్లు, పార్టీ కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

## నా కొడుకుని బ్రతికించండి

- ఆసన్న హస్తం కోసం ఎదురు చూస్తున్న కుటుంబం
- మెదడులో రక్తం గడ్డకట్టి బాధపడుతున్న గల్ఫ్ కార్మికుడు

మల్లాపూర్ జూలై 29,ప్రజాజ్యోతి:

నా కొడుకుని బ్రతికించండి బాబూ అంటూ ఓ తల్లి వేడుకుంటున్నా విదారక ఘటన మండలంలోని గొర్రెపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. గొర్రెపల్లి గ్రామానికి చెందిన బోడ గంగాధర్ గంగరాజు దంపతులకు ఇద్దరు కుమారులు. పెద్ద కుమారుడు నవిన్ పొట్టకూటి కోసం దూబాయ్ బాటలో కూలి పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఇంతలో కాలం కన్నెర్ర జేసింది నవీన్ అనారోగ్యానికి గురయ్యాడు. ఇటీవల



దుబాయ్ నుండి స్వగ్రామమైన గొర్రెపల్లి కి వచ్చిన నవీన్ మెరుగైన వైద్యం కోసం పలు ఆసుపత్రుల్లో సంప్రదించగా నవీన్ మెదడులో రక్తం గడ్డకట్టిందని వైద్యులు గుర్తించారు. ఆపరేషన్ ద్వారా నయం చేయవచ్చు అని వైద్యులు తెలపడంతో రెక్కాడితే డొక్కాడని స్థితిలో ఉన్న ఆ నిరుపేద కుటుంబం దాతల ఆర్థిక సాయం కోసం ఎదరు చూస్తోంది. దాతలు దయతలిచి ఆపన్నహస్తం అందించాలని వేడుకొంటున్నారు. సాయం చేయాల్సిన వారు ఫోన్‌పే నంబర్ 8328068666, 8978895490 ద్వారా ఆర్థిక సాయం అందించాలని వేడుకుంటున్నారు.

## మరోమారు హైడ్రా దూకుడు

మొదటిపేజీ తరువాయి..

చేస్తున్నారు. వాహనాల పార్కింగ్ స్థలంపై హైడ్రాకు ఫిర్యాదులు అందడంతో అధికారులు స్పందించారు. ప్రభుత్వ ఆదేశాలతో పార్కింగ్ స్థలాన్ని హైడ్రా పరిరక్షించింది. ఇలా మూసీనది గర్భంలో ఆక్రమణలను హైడ్రా అధికారులు తొలగించారు. చాదరఘాట్ బ్రిడ్జి నుంచి పాత బస్తీ ఉస్మానియా ఆస్పత్రి మార్చురీ వరకు పలు ప్రాంతాల్లో ఆక్రమణలు తొలగించారు. ఈ స్థలాన్ని వాహనాల పార్కింగ్ కోసం ఆక్రమణ దారులు వినియోగిస్తున్నారు. చదును చేసి షెడ్లులు నిర్మించిన కబ్జాదారులు కిరాయికి ఇస్తున్నారు. మూసీ ఆక్రమణలపై హైడ్రాకు వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో చర్యలు చేపట్టారు. 3.10 ఎకరాల మేర కబ్జా చేసి షెడ్డు నిర్మించిన ఆక్రమణ దారు తికారంసింగ్ అక్రమ వ్యాపారం చేస్తున్నారు. అలాగే 1.30 ఎకరాల మేర కబ్జా చేశారు ఆక్రమణ దారు పూనమ్ చాంద్ యాదవ్. 5.22 ఎకరాల మేర కబ్జా చేశారు జయకృష్ణ. కబ్జా చేసిన వారంతా అక్కడ షెడ్లు వేసి.. వాటిని అద్దెకు ఇచ్చి వ్యాపారం చేస్తున్నట్లు- హైడ్రా అధికారులు వెల్లడించారు. బస్సులు, లారీల పార్కింగ్ కోసం కిరాయికి ఇస్తూ ఆక్రమణ దారులు వినియోగిస్తున్నారు. ఆ ప్రాంతంలో అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నట్లు- స్థానికులు హైడ్రా అధికారులకు ఫిర్యాదు చేశారు. మూసీ గర్భంలో మట్టిపోసి షెడ్డులని నిర్మించినట్లు- హైడ్రా అధికారులు గుర్తించారు. నర్సరీ బిజినెస్ నిర్వహణ, ఆక్రమణలను హైడ్రా అధికారులు తొలగించారు. హైడ్రా అధికారులు తీసుకుంటు-న్న చర్యలపై పరిసర ప్రాంతాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## బిహార్ సీఎం మళ్లీ నీతీశ్ కుమారే

మొదటిపేజీ తరువాయి..

'నా అంకితభావం ప్రధాని మోదీ పట్లే అని నేను ఎప్పుడూ చెబుతాను. ప్రధాని మోదీ నేతృత్వంలోనే బీహార్ ఎన్నికలు జరగనున్నాయి. ఫలితాల తర్వాత నీతీశ్ కుమార్ మళ్లీ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తారు. కచ్చితంగా ఆయనే సీఎం అవుతారు.' అని ఓ కార్యక్రమానికి హాజరైన సందర్భంగా విలేకరులతో ఈ మేరకు మాట్లాడారు. బీహార్‌లో ఓటర్ల జాబితాల ప్రత్యేక పునఃసమీక్ష పై మాట్లాడుతూ, ఇదివరకు కూడా నాలుగు సార్లు ఇలా



జరిగిందని అన్నారు. ఇప్పుడు డిజిటల్ టెక్నాలజీతో ప్రాసెస్ వేగవంతం అయిందని చెప్పారు. గతంలో ఫిజికల్ పత్రాలు సమర్పించాల్సివచ్చేదని, ఇప్పుడు ఆన్‌లైన్‌లో పంపించొచ్చని వివరించారు. ఆధార్ కార్డుల్లో జనన స్థలం స్పష్టంగా ఉండదని, సమస్యలు ఉన్నట్లయితే మూడు స్థాయిల్లో అప్పీల్ చేసే అవకాశం ఉందన్నారు.ఈ విషయంపై ప్రతిపక్షం ఇంత గందరగోళం సృష్టించింది. వాస్తవానికి తప్పుగా నమోదైనవారి పేర్లే తొలగించబడతాయి. అదే సమయంలో ఎవరికీ అన్యాయం జరగకుండా చూసుకుంటాం. చొరబాటుదారులు మన ఓటర్లను ఉపయోగించకూడదనే మా ఉద్దేశం. ప్రతి ఎన్నికల తర్వాత ఓటర్ల జాబితాపై ప్రతిపక్షమే ఎన్నికల సంఘానికి ఫిర్యాదులు చేస్తుంది. ఇప్పుడు ఈవీఎంలు బాగానే ఉన్నాయి. ప్రస్తుతం ఓటర్ల జాబితానే వారికి సమస్య. చాలా చోట్ల మరణించినవారి పేర్లు ఇంకా జాబితాలో ఉన్నాయి. ఇది సరిచేయాల్సిన అవసరం ఉంది. ఇప్పటికే బిహార్‌లో ఈ ప్రక్రియ ప్రారంభమైంది. త్వరలో ఎన్నికలు జరగనున్న తమిళనాడు, బంగాల్ రాష్ట్రాల్లో కూడా అమలు చేస్తారు. చివరికి ఇది దేశవ్యాప్తంగా విస్తరించబడుతుంది' అని చిరాగ్ పాసవాన్ అన్నారు. రెండు రోజుల క్రితం బిహార్‌లో అంబులెన్‌లో ఓ విద్యార్థిని జరిగిన అత్యాచారంపై స్పందిస్తూ నీతీశ్ సర్కార్‌పై చిరాగ్ పాసవాన్ విమర్శలు గుప్పించారు. నీతీశ్ సర్కారుకు మద్దతిచ్చినందుకు చింతిస్తున్నానని అన్నారు. నేరస్థుల ముందు బిహార్ యంత్రాంగం తేలిపోతోందని, హత్యలు, దోపిడీలు, కిడ్నాప్‌లు, అత్యాచారాలు నిరంతరం జరుగుతున్నాయని ఆరోపణలు చేశారు. దీంతో ఆయన చేసిన కామెంట్స్ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఈ క్రమంలోనే తాజాగా నీతీశ్ కుమారే సీఎం అవుతారని చెప్పడం గమనార్హం.

## 'కావడి' యాత్రికుల బస్సుకు ప్రమాదం

మొదటిపేజీ తరువాయి..

దేవఘర్ లోక్‌సభ నియోజకవర్గంలో ఈ దుర్ఘటన జరగడంతో ఎంపీ నిషికాంత్ దూబే ట్విట్టర్ వేదికగా పోస్ట్ చేశారు. "నా లోక్‌సభ నియోజకవర్గం అయిన దేవఘర్‌లో శ్రావణ మాసంలో కావడి యాత్రకు ప్రయాణికులతో వెళ్తున్న బస్సు ట్రక్కును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో 18 మంది భక్తులు మరణించారు. బాబా బైద్యనాథ్ జీ వారి కుటుంబాలకు ఈ బాధను భరించే శక్తిని ప్రసాదించాలి. " అని దూబే పోస్టులో పేర్కొన్నారు. దేవఘర్ జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో 18మంది కావడి యాత్రికులు మరణించారని బీజేపీ ఎంపీ నిశికాంత్ దూబే ట్వీట్ చేయగా, పోలీసులు మాత్రం ఐదుగురు చనిపోయారని తెలిపారు. మరో 23 మంది గాయపడ్డారని పేర్కొన్నారు. మోహన్ పుర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జమునియా అటవీ ప్రాంతంలో మంగళవారం తెల్లవారుజామున 4.30 గంటల సమయంలో



ట్రక్కును యాత్రికులతో వెళ్తున్న బస్సు ఢీకొట్టడం వల్ల ఈ ప్రమాదం జరిగిందని వెల్లడించారు. "దేవఘర్ లోని మోహన్ పుర్‌లోని జమునియా అడవి సమీపంలో కావడి యాత్రికులతో వెళ్తున్న 32సీట్లున్న బస్సు గ్యాస్ సిలిండర్లను రవాణా చేస్తున్న ట్రక్కును ఢీకొట్టింది. ఈ దుర్ఘటనలో ఐదుగురు మరణించగా, అనేక మంది గాయపడ్డారు" అని ఇన్ స్పెక్టర్ జనరల్ (దుమ్కా జోన్) శైలేంద్ర కుమార్ సిన్హా తెలిపారు.ఈ ప్రమాదంలో గాయపడిన 23 మందిని దుమ్కాలోని సరయ్యహాట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సహా పలు ఆస్పత్రులు, పీహెచ్‌సీలకు తరలించారని మరొక పోలీసు అధికారి తెలిపారు. క్షతగాత్రుల్లో చాలా మంది పరిస్థితి విషమంగా ఉదన్నారు. అందుకే మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉదని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదం తర్వాత జిల్లా యంత్రాంగం అప్రమత్తమైందని వెల్లడించారు. మృతులు బస్సులో బసుకినాథ్ ఆలయానికి వెళ్తున్నారని స్పష్టం చేశారు.ఈ రోడ్డు ప్రమాదంలో బస్సు డ్రైవర్ సుభాశ్ తురి కూడా మరణించాడు. ఆయన స్వస్థలం మోహన్ పుర్. యాక్సిడెంట్ జరిగిన తర్వాత బాధితులు గట్టిగా అరుపులు, కేకలు వేశారు. గాయపడిన వారిని స్థానికులు వాహనం నుంచి బయటకు తీసుకురావడానికి అధికారులకు సహాయం చేశారు. ప్రమాదం చాలా తీవ్రంగా ఉండటంతో బస్సులో ఒక భాగం పూర్తిగా దెబ్బతింది.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967

## ఎల్లమ్మ తల్లి దేవాలయంలో ఓడి బియ్యం ప్రసాద వితరణ

సుల్తానాబాద్, జులై 29 (ప్రజా జ్యోతి): గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయంలో మంగళవారం నాగుల పంచమి నీ పురస్కరించుకొని ఓడి బియ్యం తో అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల కేంద్రంలోని గౌడ కులస్తులు గౌడ సంఘం ఆధ్వర్యంలో యాసాడ మాసంలో పెద్ద సంఖ్యలో ఇంటికి ఓ బోనం తో మహిళలు బోనాల కార్యక్రమాన్ని ఘనంగా



నిర్వహించారు. పోచమ్మ తల్లి, రేణుక ఎల్లమ్మ తల్లి అమ్మవార్లకు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అమ్మవారికి పోసిన ఓడి బియ్యం తో నైవేద్యం సమర్పించి తిరుగు వారం నిర్వహించారు. ఎల్లమ్మ తల్లికి ప్రసాదం సమర్పించిన అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని కొనసాగించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నేతలు జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు అంతటి పుష్పలత అన్నయ్య గౌడ్, మంద శ్రీనివాస్ గౌడ్, గడ్డం అంజయ్య గౌడ్, పొన్నం తిరుపతి గౌడ్, కొయ్యడ శ్రీనివాస్ గౌడ్, కెక్కెర్ల శ్రీనివాస్ గౌడ్, కొయ్యడ రమేష్ గౌడ్, కరుణాకర్ గౌడ్, మంద శివ గౌడ్, బత్తిని కృష్ణ గౌడ్, ఆ నపురం శ్రీనివాస్ గౌడ్, తోపాటు గౌడ సంఘ నాయకులు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి

తంగళ్ళపల్లి. జులై బి29(ప్రజా జ్యోతి):
తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన



జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ రజిత. తనిఖీలో భాగంగా ఆరోగ్యం మహిళా క్లినిక్ లోని రికార్డులను పరిశీలించి మహిళలకు రొమ్ము క్యాన్సర్ ,నోటి క్యాన్సర్ , గర్భాశయ క్యాన్సర్ లపై అవగాహన కల్పించి, వైద్యాధికారికి సూచనలు అందజేశారు. అనంతరం ఇంటింటి సర్వేలో డ్రై డే కార్యక్రమమును పరిశీలించరు. కార్యక్రమంలో మలేరియా ప్రోగ్రాం అధికారి డాక్టర్ అనిత, సూపర్వైజర్ లింగం లు పాల్గొన్నారు.

## చదువుతోపాటు ఆటల్లో కూడా ప్రావీణ్యం పొందాలి

### ఖోఖో ఉమెన్ టీం వరల్డ్ కప్ కోచ్ నరేష్

చొప్పదండి, జూలై 29(ప్రజా జ్యోతి):
చదువుతోపాటు విద్యార్థులు ఆటల్లో కూడా ప్రావీణ్యం పొందాలని ఖోఖో ఉమెన్ టీం వరల్డ్ కప్ కోచ్ నరేష్ అన్నారు. మంగళవారం చొప్పదండి జవహర్ నవోదయ



విద్యాలయంలో 33వ హైదరాబాద్ రీజియన్ ఖోఖో పోటీలను ప్రారంభించారు. తాను కూడా రెసిడెన్షియల్ పాఠశాలల్లోనే చదివి ప్రాథమిక స్థాయి నుంచి కోచ్ స్థాయి వరకు ఎదిగానని చెప్పారు. ఈ పోటీల్లో దక్షిణ భారతదేశంలోని 77 జవహర్ నవోదయ విద్యాలయాలు పాల్గొంటున్నాయి. దాదాపు 529 మంది విద్యార్థులు విద్యార్థులు ఈ పోటీలో పాల్గొంటున్నారు. పోటీలు ముఖ్యంగా అండర్ 14, అండర్ 17, అండర్ 19 బాలురు, బాలికలకు నిర్వహిస్తున్నారు. మూడు రోజులపాటు ఈ పోటీలు జరుగుతాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి. మంగతాయారు, రుక్మాపూర్ సైనిక్ పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీకాళహస్తి, తెలంగాణ కోకో అసోసియేషన్ రిఫరెన్స్ బోర్డు కన్వీనర్ సూర్య ప్రకాష్, నవోదయ విద్యాలయ పిఈటిలు వేణుగోపాల్, రాధిక తదితరులు పాల్గొన్నారు.

## యదేచ్ఛగా నిషేధిత గుట్కా అమ్మకాలు

చొప్పదండి, జూలై 29(ప్రజా జ్యోతి):
రాష్ట్ర ప్రభుత్వం పలు రకాల గుట్కా లపై నిషేధం విధించినా చొప్పదండి పట్టణం లో వ్యాపారులు యదేచ్ఛగా విక్రయిస్తున్నారు. సదరు వ్యాపారులను ఎప్పటికప్పుడు తనిఖీ చేసి నిషేధిత గుట్కా లను స్వాధీనం చేసుకోవాల్సిన అధికారులు చూసి చూడనట్లుగావ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. యువత, మధ్యవయస్కులు ఎక్కువగా గుట్కాకు అలవాటు పడి అనారోగ్యానికిగురవుతున్నారు కానీ నిషేధిత గుట్కా వ్యాపారులు మాత్రం కోట్లకు పడగలెత్తుతున్నారు. వ్యాపారస్తులు ఎక్కడికక్కడ అమ్యామ్యాలు సమర్పిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ అంశం పై యువజన సంఘం నాయకుడొకరు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.




# ప్రజల సంక్షేమమే,ప్రజా ప్రభుత్వ గేయం

- ఫోన్ ట్యాపింగ్ సూత్రదారులు బీఆర్ఎస్ నాయకులే
- త్వరలో హుజూరాబాద్ కు ఇంటిగ్రేటెడ్ పాఠశాల
- కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వోడితల ప్రణవ్

హుజురాబాద్, జూలై 29, ప్రజా జ్యోతి :
రాష్ట్రంలోని ప్రజలందరి సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తున్నామని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. మంగళవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.... కేసీఆర్, కేటీఆర్ మెప్పు పొందడానికే కౌశిక్ రెడ్డి చిల్లర రాజకీయాలు చేస్తున్నాడని, అభివృద్ధిని గాలికి వదిలేసి చిల్లర రాజకీయాల మీద కౌశిక్ రెడ్డి దృష్టి పెడితే, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎస్డిఎఫ్ ఫండ్ కింద పది కోట్ల రూపాయలు మంజూరు చేస్తే అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటైన నాటి నుండి విద్య, వైద్య రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, గడిచిన 18 నెలల్లో నియోజకవర్గంలోని ఐదు పాఠశాలలకు కోటి 13 లక్షల నిధులు వెచ్చించామని, గురుకుల పాఠశాలల్లో నీటి సమస్య%శ్రీఖఅబ% పరిష్కరించేందుకు కోటి రూపాయలు వెచ్చించామని అన్నారు. ఉప ఎన్నికల సమయంలో అడ్డగోలుగా ప్రొసీడింగులు ఇచ్చి తరువాత రెండేళ్లు విప్ గా, ఎమ్మెల్సీగా ఉండి



కౌశిక్ రెడ్డి ఏం చేయలేక ఇప్పుడు ఆది కావాలి ఇది కావాలి అనడం విడ్డూరంగా ఉందన్నారు. నియోజకవర్గంలో కుల సంఘాలు,మహిళా భవనాలతో పాటు, ఆంజనేయస్వామి దేవాలయ ప్రహరీ, 20 లక్షలతో కమ్యూనిటీ హాలు ఏర్పాటుకు పనులు త్వరలో చేపడుతున్నామని అన్నారు. గతంలో ఇక్కడి నుండి నాయకత్వం వహించి ఉన్నత పదవులు అనుభవించిన వారు ఈ ప్రాంతంలో ఎప్పటినుండో పెండింగ్ లో ఉన్న పనులకు శ్రద్ధ చూపలేదని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మోక్షం కల్పిస్తున్నామని అన్నారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వలన ఎంజెపి పాఠశాలలో గణనీయంగా విద్యార్థుల సంఖ్య పెరిగిందని, ఆయా మండలాలలో సొంత భవనాలు ఏర్పాటు చేసేందుకు నిర్ణయం తీసుకుంటున్నామని అన్నారు. డైట్, కాస్మోటిక్ చార్జీలను పెంచామని, పదేళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేయలేని పని కాంగ్రెస్ 18 నెలలలో చేసి చూపించిందని చెప్పారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం అందిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని అన్నారు. రేషన్ కార్డులు, మహిళలకు ఉచిత రవాణా సౌకర్యంలాంటివి తీసుకొచ్చిందని అన్నారు. ఆరు గ్యారెంటీలు అమలు చేయడం లేదని బిఆర్ఎస్ నాయకులు మాట్లాడడం హాస్యాస్పదంగా ఉ ందని అన్నారు. కళ్ళు ఉండి కూడా చూడలేని స్థితిలో బీఆర్ఎస్ నాయకులు ఉన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉచిత బస్సు ద్వారా కోటి 30 లక్షల టిక్కెట్లు మహిళలకు ఇవ్వగా 52 కోట్ల రూపాయలను ఆదా చేసుకున్నారని, రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రుణమాఫీ కూడా చేశామని, తొమ్మిది రోజులలో 9000 కోట్లు రైతు భరోసా ఇచ్చిన ఘనత కూడా కాంగ్రెస్ పార్టీదని అన్నారు. రైతులకు బోనస్ పూర్తిస్థాయిలో అందజేశామని ఈ సంవత్సరం కూడా అదే తరహాలో ఇస్తామని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో చేసిన అప్పులకు నెలకు 5,6 వేల కోట్ల వడ్డీ కట్టాల్సి వస్తుందని, అయినా భారం అనుకోకుండా పనులు చేస్తున్నామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రైవేట్ హ్యాకర్లతో ఫోన్లు హ్యాకింగ్ చేయించామనడం సిగ్గుచేటని తెలిపారు. నిరాధార ఆరోపణలు చేసి అల్ప సంతోషం పొందే కౌశిక్ రెడ్డికి, ముఖ్యమంత్రి పై ఇలాంటి చిల్లర మాటలు మాట్లాడితే బహిరంగంగానే గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. ఫోన్ హ్యాకింగ్ దేశంలోనే మొట్టమొదటగా మొదలుపెట్టింది బిఆర్ఎస్ పార్టీ అని, ఆది ఆధారాలతో సహా రుజువైందని గుర్తుచేశారు. కౌశిక్ రెడ్డి తన పెద్ద బాస్, చిన్న బాస్ ల మెప్పు పొందడానికి ఇదంతా చేస్తున్నాడని తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడే రేవంత్ రెడ్డిని ఏం చేయలేకపోయారని, రేవంత్ రెడ్డి దమ్మేంటో మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లోనే చూపించారని, అంతగా తెలుసుకోవాలి అనుకుంటే కేసిఆర్, కేటీఆర్ అడిగితే చెప్తారని అన్నారు. రేవంత్ రెడ్డి వల్ల ఒకరు ఫామ్ హౌ జ్ కు పరిమితం కాగా మరొకరు దేశాలు తిరుగుతున్నారని ఎద్దేవ చేశారు. ఇటీవల బిజెపి ఎంపీ సిఎం రమేష్ బిఆర్ఎస్ పార్టీని బిజెపిలో విలీనం చేస్తారని చెప్పడంతో కేటీఆర్ ఉ లిక్కిపడుతున్నారనీ, అసలు బీజేపీ ఎంపీ ఇంటికి కేటీఆర్ ఎందుకు వెళ్ళాడో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తమ స్వంత లాభం కోసం పార్టీ విలీనానికి వెనకాడని కేటీఆర్ రాష్ట్ర ప్రయోజనాలను ఏం కాపాడుతారని ప్రశ్నించారు. తెలంగాణ ఇచ్చిన, తెచ్చిన కాంగ్రెస్ పార్టీనే తెలంగాణ ను సర్వతాముఖాభివృద్ధికి తోడ్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు మేకల తిరుపతి, కొల్లూరి కిరణ్, మహిళా నాయకులు వేల్పుల పుష్పలత, లంక దాసరి లావణ్య, రాధ, సాయిని రవి, పొనగంటి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

**- సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ**

వివిధ కారణాలతో ఆసుపత్రిలో చికిత్స పొందిన వారికి మంగళవారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వోడితల ప్రణవ్ ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపించేశారు. నియోజకవర్గంలోని హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లంతకుంట, కమలాపూర్ మండలాలకు చెందిన 147 మంది లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు.

## క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలి

- విద్యార్థులతో పాఠ్యాంశాలు చదివించాలి
- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- అల్మాస్ పూర్ కేజీబీవీలో ఆకస్మిక తనిఖీ

ఎల్లారెడ్డిపేట, జూలై :29 (ప్రజా జ్యోతి):
కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో విద్యార్థినులకు సాధారణ వైద్య పరీక్షల శిబిరాన్ని పరిశీలించారు. క్రమం తప్పకుండా విద్యార్థినులకు వైద్య పరీక్షలు చేస్తున్నామని, బాలికల ఎత్తు బరువు ఏవైనా అనారోగ్య సమస్యలు ఉ న్నాయా తెలుసుకొని దాని ప్రకారం వారికి అవసరమైన మందులు వైద్య సహాయం అందిస్తున్నామని డాక్టర్లు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలోని 8, 9 ,10 తరగతుల విద్యార్థులను పలు





క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని అధికారులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. అల్మాస్ పూర్ లో నిర్వహిస్తున్న ఎల్లారెడ్డిపేట కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం(కేజీబీవీ) లో ఆకస్మికంగా కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వంట గది, స్టోర్ రూమ్ లో నిలువ ఉంచిన ఆహార పదార్థాల సామాగ్రి, కూరగాయల నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యాలయంలో విద్యార్థునులకు ఆర్బిఎస్కే టీం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. పలువురు విద్యార్థులతో పాఠ్యాంశాలు చదివించారు. ఈ విద్యాలయంలో అన్ అకాడమీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఆన్లైన్ శిక్షణ తరగతులు వివరాల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు వివరాలు, ఆర్వో ప్లాంట్ పని తీరు పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. మండల ప్రత్యేక అధికారి ఆఫజలి బేగం, మండల విద్యాధికారి, పాఠశాల ప్రిన్సిపాల్, ఉ పాధ్యాయులు విద్యార్థులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

## ఈ పాస్ యంత్రాలలోని, దుకాణాల్లోని నిల్వ సరిగా ఉండాలి

### కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

ఎల్లారెడ్డిపేట, జూలై 29 (ప్రజాజ్యోతి):
జిల్లాలోని ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ సీడ్స్ షాపుల



నిర్వాహకులు తమ ఈ పాస్ యంత్రాలలోని నిల్వ దుకాణాల్లో ఎరువులు, ఇతర సరుకు నిల్వ సరిగా ఉండేలా చూసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘు గోదాం, గొల్లపల్లిలో శ్రీ సాయినాథ్, బొప్పాపూర్ రోడ్ లోని శ్రీ మహేశ్వర ఆగ్రో ఏజెన్సీ ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ సీడ్స్ దుకాణాల్లో కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేసి దుకాణాల్లోని రికార్డులను సరుకు నిలువను లైసెన్సులను వారు అమ్మే పురుగు మందులను పరిశీలించారు. ఇకముందు స్టాక్ లో తేడా ఉండవద్దు. ఈ సందర్భంగా ఆయా ఎరువుల దుకాణాల్లోని స్టాక్ రిజిస్టర్లను, లైసెన్సులను పరిశీలించారు. ఈపాస్ యంత్రంలోని స్టాకు.. గోదాంలో ఉన్నటువంటి స్టాకు యూరియా బస్తాలను స్వయంగా లెక్కించి, సరి చూసారు. స్టాకు లో స్వల్ప తేడాను గమనించి ఇకముందు ఈ విధంగా స్టాక్ లో తేడా లేకుండా సరియైన విధంగా నిర్వహించాలని షాపు యజమానులను ఆదేశించారు. పురుగు మందులను శాంపుల్ టెస్ట్ చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. వర్షాల నేపథ్యంలో రైతులకు ఎరువులు, ఇతర సామాగ్రి విషయంలో ఇబ్బందులు రాకుండా చూడాలని సూచించారు. ఎరువుల, విత్తనాలు విక్రయాలు నిబంధనల ప్రకారం నాణ్యమైనవి విక్రయించాలని చేయాలని పేర్కొన్నారు. ఈ పర్యటనలో జిల్లా వ్యవసాయ అధికారి అఫజల్ బేగం జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

## ప్రభుత్వం దళితులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలి

### ఎమ్మార్పీఎస్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గజ్జెల లక్ష్మణ్

చొప్పదండి, జూలై 29(ప్రజా జ్యోతి):
కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు గజ్జేల లక్ష్మణ్ మాదిగ డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపయ్య మాదిగ ఆదేశాల మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో దళితులకు ఇచ్చిన హామీలను అమలుపరచాలని కోరుతూ కలెక్టర్ పమేల సత్పతికి మంగళవారం వినతిపత్రం అందజేశారు. అంబేద్కర్ అభయహస్తం ద్వారా అర్హులైన ప్రతి దళిత కుటుంబానికి పన్నెండు లక్షల రూపాయలు ఇవ్వాలని,గత ప్రభుత్వంలో కబరస్తాన్ వైకుంఠధామాల పేరుతో దళితుల వద్ద నుంచి లాక్కోన్న అసైన్డ్ భూములకు హక్కులు కల్పించాలని కోరారు. డప్పు, చెప్పు వృత్తిదారులకు నెలకు రూ. 4,000 పింఛను



ఇవ్వాలని, గతంలో ఎస్.సి. కార్పోరేషన్ ఇండస్ట్రియల్లో లోన్ తీసుకున్న దళితులకు సబ్సిడీ వెంటనే విడుదల చేసి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో లబ్దిదారులైన ఎస్సీ, ఎస్టీలకు ఇంటి నిర్మాణానికి వారు నిర్ణయించిన యాభై వేలు కాకుండా పది లక్షల రూపాయలనుకేటాయించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలన్నారు.
ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను కేటాయించి దళితవాడలను అభివృద్ధి చేసి,ఎస్సీ డెవలప్మెంట్ శాఖకు 10 వేల కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయించి ఎస్సీ కార్పోరేషన్ ద్వారా దళితులకు సంక్షేమ పథకాలు అందించాలని కోరారు. కార్పోరేట్, ప్రైవేట్ విద్యాసంస్థల్లో చదివే ఎస్సీ, ఎస్టీలకు 25 శాతం రిజర్వేషన్లు విద్యాహక్కు చట్టం ద్వారా అమలు చేయాలని అన్నారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యుడు ఎలుకపల్లి కుమార్ మాదిగ ,గన్నేరువరం మండల అధ్యక్షుడు రాగటి వీరయ్య మాదిగ, జిల్లా ఉపాధ్యక్షుడు బొడ్డు నగేష్ మాదిగ , జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ దీకొండ రాజబాబు మాదిగ, జిల్లా మహిళా అధ్యక్షురాలు దమ్మగళ్ళ లతా మాదిగ, కేశవపట్నం మండల అధ్యక్షుడు కనకం రాజయ్య మాదిగ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అరకిల్ల సాగర్ మాదిగ, జిల్లా యూత్ అధ్యక్షుడు దీకొండ కుమారస్వామి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి ఏసిపి జి కృష్ణను పనిమర్శించిన ఎమ్మార్పీఎస్ నాయకులు

సుల్తానాబాద్ జులై 29(ప్రజా జ్యోతి):
ఏసిపి గజ్జి కృష్ణను పరామర్శించిన ఎమ్మార్పీఎస్ నాయకులు ఇటీవలే రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఎసిపి గజ్జి కృష్ణ తండ్రి ఐలయ్య చిత్రపటానికి మంగళవారం పూలమాల వేసి నివాళు లర్పించారు అనంతరం ఆయన ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు అంబాల రాజేందర్ పెద్దపల్లి మండల ఇంచార్జ్ అంబాల నరేష్ పెద్దపల్లి మున్సిపల్ అధ్యక్షులు పెరిక సాగర్ తోపాటు పలువురు పాల్గొన్నారు.



## చొప్పదండిలో నాగులపంచమి సందర్భంగా ప్రత్యేక పూజలు

చొప్పదండి, జూలై 29(ప్రజా జ్యోతి): నాగుల పంచమి సందర్భంగా చొప్పదండి దేవాలయాలు, తదితర ప్రాంతాలలో ప్రత్యేక పూజలు చేశారు. పుట్టలలో పాలు పోసి నాగదేవత




విగ్రహాలకు పాలాభిషేకం చేశారు. దుర్గమ్మ గుడి, శివాలయం, జ్ఞాన సరస్వతి ఆలయాల్లో నాగదేవత విగ్రహాలకు పాలాభిషేకం చేసి పూజలు చేశారు. మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. దుర్గమ్మ ఆలయం వద్ద సమ్మక్క సారలమ్మ ఉత్సవ కమిటీ సభ్యులు చీకట్ల లచ్చయ్య ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేశారు.

## అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ను సన్మానించిన కరీంనగర్ పోలీస్ కమిషనర్

ఎల్లారెడ్డిపేట, జులై:29 ప్రజా జ్యోతి: క్రిమినల్ కేసుల దర్యాప్తులో పోలీసుల కు తగిన సూచనలు,సలహాలు




ఇవ్వడం,నేరస్థులకు శిక్షలు పడేలా కృషి చేస్తున్న అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వేముల లక్ష్మి ప్రసాద్ ను కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం శాలువా కప్పి సత్కరించారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన వేముల లక్ష్మీ ప్రసాద్ సిరిసిల్ల జిల్లా కోర్టు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా ను,కరీంనగర్ 6 వ అడిషనల్ కోర్ట్ మరియు ఏ సి బి కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా కొనసాగుతున్నారు. క్రిమినల్ కేసుల్లోనీ నేరస్థులకు కోర్టుల్లో న్యాయ మూర్తులుశిక్షలువేసేలా తన ప్రాసిక్యూషన్ ను అందించడం లో వేముల లక్ష్మీ ప్రసాద్ కీలకంగా వ్యవహరిస్తుంటారు.

## నవోదయ 9 ,11 తరగతులకు దరఖాస్తుల ఆహ్వానం

చొప్పదండి, జూలై 29(ప్రజా జ్యోతి):



చొప్పదండి జవహర్ నవోదయ విద్యాలయంలో 2026-27 విద్యా సంవత్సరానికి 9, 11వ తరగతిలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ పి. మంగతాయారు తెలిపారు. ఆసక్తిగల విద్యార్థులు సెప్టెంబర్ 23లోగా ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని, ప్రవేశ పరీక్ష 7-2-2026న ఉంటుందని పేర్కొన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## శ్రీకృష్ణవేణి పాఠశాలలో వానాకాలం వేడుకలు

చొప్పదండి, జూలై 29(ప్రజా జ్యోతి): చొప్పదండి శ్రీకృష్ణవేణి ఉన్నత పాఠశాలలో వానకాలం వేడుకలు



మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల కరస్పాండెంట్ పద్మాకర్ రెడ్డి మాట్లాడుతూ వానకాలం వేడుకలు పిల్లలకు ఎంతో ఉల్లాసం, ఆహ్లాదం కలిగిస్తాయని అన్నారు. ఈ వేడుక ద్వారా పిల్లలు వానాకాలం ప్రాముఖ్యతను తెలుసుకుంటారని, ఆనందాన్ని పొందుతారని చెప్పారు. వేడుకలో భాగంగా పిల్లలందరూ కలిసి వానకాలానికి సంబంధించిన పాటలు పాడారు. నృత్యాలు చేశారు. వానలో తడుస్తూ ఆడుకున్నారు. పేపర్ బోట్లను తయారు చేసి నీటిలో వదిలారు. విద్యార్థులందరూ ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సాంబరాజు, ఇన్చార్జి మేడి శంభయ్య తదితరులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ కార్యాలయం నుండి ఇసుక ఇప్పిస్తాం అంటే నమ్మి మోసపోవద్దు.

### తంగళ్ళపల్లి తహసిల్దార్ జయంత్ కుమార్.

తంగళ్ళపల్లి, జూలైబి 29 ( ప్రజా జ్యోతి)



తంగళ్లపల్లి మండల కేంద్రంలో ఎమ్మార్వో జయంత్ కుమార్ మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ తంగళ్లపల్లి మండల పరిధిలోని ట్రాక్టర్స్ యజమానుల దగ్గర నుండి మరియు ఇందిరమ్మ ఇళ్ల కు మరియు ఇతర నిర్మాణాలకు ఇసుక అవసరం ఉన్నవారికి తహసీల్దార్ కార్యాలయం నుండి ఇసుక ఇప్పిస్తాం అంటూ ట్రాక్టర్ యజమానులకు మీయొక్క ట్రాక్టర్ లు బ్లాక్ లిస్టు నుండి తొలగిస్తామని కొంతమంది తహసీల్దార్ కార్యాలయం పేరు చెప్పి డబ్బులు వసూలు చేస్తున్నారని మా దృష్టికి రావడం జరిగిందనీ ఏ ఒక్కరు ఎవరికి డబ్బులు ఇచ్చి మోసపోవద్దు, ఇసుక జారి విషయం ప్రభుత్వ నిబంధలకు లోబడే జారి చేయడం జరుగుతుందన్నారు. ఎవరైనా ఇటువంటి చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయన్నారు. ఎవరైన మిమ్మల్ని డబ్బులు అడిగితే నేరుగా కార్యాలయం కు వచ్చి లేదా ఫోన్ ద్వారా తెలియజేయాలని కోరుతున్నామన్నారు.

# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి.. వాటిని సంరక్షించాలి

**ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**తిప్పాపూర్ గోశాలలో వన మహోత్సవం**

**మొక్కలు నాటిన ప్రభుత్వ విప్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

రాజన్న సిరిసిల్ల, జూలై 29 (ప్రజా జ్యోతి): వాతావరణ సమతుల్యత.. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలని.. వాటిని సంరక్షించాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు. వన మహోత్సవాన్ని వేములవాడ శ్రీ రాజ రాజేశ్వరస్వామి ఆలయానికి సంబంధించిన తిప్పాపూర్ గోశాలలో మంగళవారం నిర్వహించగా, ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరయ్యారు. ఈ సందర్భంగా గోశాల ఆవరణలో కదంబ, ఇతర మొక్కలు నాటారు.

ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడారు. రాను రాను అడవుల విస్తీర్ణం తగ్గుతుండడంతో వాతావరణ



కాలుష్యం పెరుగుతుందని, ఆక్సిజన్, పర్యావరణ ఇబ్బందులు తలెత్తుతున్నాయని వివరించారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా తమ తమ ప్రాంతాల్లోని ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు. గ్రామాల్లో.. పట్టణాల్లోని ఖాళీ స్థలాల్లో పండ్ల, పూల మొక్కలు నాటాలని కోరారు. మొక్కలు నాటేటప్పుడు స్తంభాల కింద, గోడల వద్ద పెట్టవద్దని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం.. సీఎం రేవంత్ రెడ్డి వేములవాడ రాజన్న ఆలయం, నియోజకవర్గం, పట్టణ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారని, భారీగా నిధులు మంజూరు చేస్తున్నారని తెలిపారు.

వేములవాడ ఆలయం, పట్టణ అభివృద్ధి పై సీఎం ప్రత్యేక దృష్టి పెడుతున్నారని పేర్కొన్నారు. అలాగే తిప్పాపూర్ గోశాల అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తున్నారని వివరించారు. రాష్ట్రంలో నాలుగు అధునాతన పద్ధతిలో విశాలమైన గోశాలల నిర్మాణానికి సీఎం అధ్యక్షతన కేబినెట్ ఆమోదించిందని గుర్తు చేశారు.

వేములవాడ ఆలయానికి సంబంధించి కూడా ఆధునాతన వసతులతో గోశాల పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని దీనికి సంబంధించి స్థలం కూడా గుర్తించామని వెల్లడించారు. వన మహోత్సవంలో భాగంగా అటవీ శాఖ, ఇతర శాఖల ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. పౌరులందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మొక్కలు నాటడంతో ప్రస్తుతంతో పాటు భవిష్యత్ తరాలకు ఎంతో మేలు చేకూరుతుందని పేర్కొన్నారు. కదంబ మొక్కలకు మొక్కలు దేవత మూర్తులకు ఎంతో ప్రీతిపాత్రమైనవని వివరించారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి సంబంధించిన తిప్పాపూర్ గోశాలకు ఐఎస్ఓ సర్టిఫికెట్ వచ్చేలా కృషి చేస్తున్నామని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వెల్లడించారు. తిప్పాపూర్ గోశాల ఆవరణలో సివిల్ వర్క్స్ కొనసాగుతున్నాయని వాటిని విప్ తో కలిసి పరిశీలించామని తెలిపారు.

కోడెలకు పచ్చి గడ్డి సరఫరాలో ఇబ్బంది కలగకుండా ప్రత్యేక ప్రణాళిక ప్రకారం ముందుకు వెళు_న్నామని తెలిపారు. మద్రిపల్లిలో 40 ఎకరాలు, నాంపల్లిలో 20 ఎకరాల ప్రభుత్వ భూమిలో పచ్చి గడ్డి వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పెంచేందుకు ఇప్పటికే చర్యలు చేపట్టామని వివరించారు. మూడు నెలల్లో పచ్చి గడ్డి అందుబాటులోకి రానుందని వెల్లడించారు. కోడెలకు అవసరమైన పచ్చిగడ్డి ఎప్పుడూ అందుబాటులో ఉంటుందని కాంట్రాక్టర్లపై ఆధారపడే ఇబ్బంది ఉ ండదని ఈ విషయంలో స్వయం సమృద్ధి సాధించామని స్పష్టం చేశారు. ఆ మేరకు డబ్బులు ఆదా అవుతాయని వెల్లడించారు. గోశాలలో ఒక్కో సమస్య ప్రణాళిక ప్రకారం పరిష్కరిస్తున్నామని తెలిపారు. మొరాదాబాద్ లోని గోశాలకు ఐఎస్ఓ సర్టిఫికెట్ వచ్చిందని గుర్తు చేశారు. తిప్పాపూర్ గోశాల కూడా ఐఎస్ఓ సర్టిఫికెట్ కోసం ప్రయత్నాలు చేస్తున్నామని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వనమహోత్సవాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ఇంచార్జి ఈవో రాధాబాయి మున్సిపల్, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లకు బ్యాంకు ఖాతాలో నిధులు జమ

### ప్రభుత్వ విఫ్ ఆదికి ధన్యవాదలు తెలుపుతున్న లబ్ధిదారులు.

కోనరావుపేట:జులై 29(ప్రజా జ్యోతి) నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లకు దశలవారీగా నిధులు లబ్ధిదారుల ఖాతాల్లో డబ్బులు జమవుతున్నాయని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలను పరిశీలించిన ఇందిరమ్మ కమిటీ సభ్యులు అన్నారు. మండలం లోని నిమ్మపల్లి గ్రామంలో 51 మంది పేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా అందులో 31 ఇల్లు నిర్మిస్తున్నారని ఇందిరమ్మ కమిటీ సభ్యులు తెలిపారు లబ్ధిదారుల ఇంటి నిర్మాణంలో వారికీ కావలసిన ఇసుక,ఇటుక,మట్టి,సిమెంట్, ఐరన్ వంటి ఇంటి నిర్మాణానికి అవసరం అయ్యే వాటి వినియోగం కోసం వారిని అడిగి తెలుసు కున్నారు. ఇంటి నిర్మాణంలో లబ్ధిదారులకు ఏదైనా ఇబ్బందులు ఉంటే మా దృష్టికి తీసుకరావాలని వారు కోరారు. నిమ్మపల్లి గ్రామంలో 51మంది లబ్ధిదారులు ఉండగా,31 మంది లబ్ధిదారుల బేస్ మెంట్ వరకు నిర్మాణాలు పూర్తి కాగా నిమ్మపల్లిలో సుమారు 10 మంది లబ్ధిదారులకు 1 లక్ష రూపాయలు బ్యాంకు ఖాతాలో డబ్బులు జమ చేశారని కేసీఆర్ పదేళ్ల పాలనలో గ్రామాల్లోని పేదలకు ఒక్క ఇల్లు ఇవ్వలేదని కాంగ్రెస్ ప్రభుత్వంలో



సిఎం రేవంత్ రెడ్డి,ప్రభుత్వ విఫ్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సహకారంతో పేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరై నిర్మాణంలో దశల వారిగా లబ్ధిదారులకు నిధులు విడుదల కావడం పట్ల లబ్ధిదారులు సంతోషంగా ఉ ందని,కాంగ్రెస్ ప్రభుత్వానికి, ప్రభుత్వం విఫ్ ఆది శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు మల్యాల మనోజ్ కుమార్,దర్ర రవి,కర్ల రాజేశం,మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు ఎండీ అజీమ్ ఫాష,భాశెట్టి నాగరాజు,పంచాయితీ కార్యదర్శి అనిల్ కుమార్, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు పెంతల శ్రీనివాస్ నాయకులు అవుదుత శ్రీధర్,బందెలసదానందం,మాట్ల.డేవిడ్,వ ఎనుక సత్యం,నాగండ్ల భూమేష్,మల్యాల సాగర్, గుంటి సంజీవ్ లు పాల్గొన్నారు.

## బయోమెట్రిక్ విధానం ద్వారా వైద్య సిబ్బంది హాజరు నమోదు

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### మంథని మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, (ప్రజా జ్యోతి) , జూలై-29:



బయోమెట్రిక్ విధానం ద్వారా వైద్య సిబ్బంది హాజరు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మంథని మండలంలో విస్తృతంగా పర్యటించారు. మంథని పట్టణ కేంద్రంలో ఉన్న కమ్యూనిటీ హెల్త్ సెంటర్, మాత శిశు ఆసుపత్రి, గోపాల్ పూర్ గ్రామంలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, గద్దెలపల్లి గ్రామంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఆసుపత్రిలో వార్డులను క్షుణ్ణంగా కలెక్టర్ తనిఖీ చేశారు.

ఆసుపత్రిలో రోగుల కొరకు నూతనంగా నిర్మించిన షెడ్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,హాఆసుపత్రిలో సిబ్బంది, వైద్యులు సకాలంలో విధులకు హాజరు కావాలని, ప్రతిరోజు తప్పనిసరిగా హాజరు వివరాలను బయోమెట్రిక్ విధానం ద్వారా నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో మెరుగైన వైద్య సేవలను గర్భిణీ మహిళలకు అందించాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. గోపాల్ పూర్ గ్రామంలో ప్రాథమిక పాఠశాల నిర్మాణ పనులు వీలైనంత త్వరగా పనులు పూర్తి



చేయాలని అన్నారు. గద్దెలపల్లి ప్రాథమిక ఆసుపత్రిని పరిశీలించి ఏ.ఎం.సి ప్రొఫైల్ సక్రమంగా నిర్వహించాలని, ఎన్ .సి .డి స్క్రీనింగ్, ఎక్స్ రే .టి.బి. ముక్త్ భారత్ మరియు ఆరోగ్య మహిళ తదితర వాటిపై ఆరా తీశారు. ఓ.పీ సేవలు పెంచాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఎం.పీ.డీ.వో. శశికళ, మంథని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజశేఖర్, ఏ.ఈ.పి.ఆర్. అనుదీప్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ కనుసన్నల్లోనే కుట్ర రాజకీయాలు

తంగళ్ళపల్లి, జులైబి 29 (ప్రజా జ్యోతి): తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించిన నాయకులు ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్ మాట్లాడుతూ నిన్నటి రోజు బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య మాట్లాడిన మాటలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు, పది ఏండ్లు అధికారంలో ఉండి దోపిడి పాలన కొనసాగించింది మి బి ఆర్ ఎస్ నాయకులే, ప్రజలు అనుకుంటేనే మీరు పామ్ హౌస్ లో ఉన్నారన్నారు. ప్రజలకు అన్యాయం జరగద్దని ప్రతి విషయంలో బాధ్యతాయుతంగా పనిచేసే కలెక్టర్ పై ఆరోపణలు చేయడం సరికాదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకోమని హెచ్చరిస్తున్నామన్నారు. ఈ పాత్రికేయ సమావేశం లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ తో కలిసి పార్టీ నాయకులు నేరెళ్ల నరసింగం గౌడ్,లింగాల భూపతి,కట్కం రాజు,శ్రీకాంత్ గౌడ్,బైరినేని రాము,పొన్నాల పరుశురాం,మునిగల రాజు, కావట మల్లేశం,ఆరేపల్లి బాలు, గనది కిషన్,హరీష్ తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణి లాభాలను వెంటనే ప్రకటించాలి

గోదావరిఖని , జులై 29(ప్రజా జ్యోతి): 2024-2025 ఆర్థిక సంవత్సరం వార్షిక లాభాలను సింగరేణి యాజమాన్యం వెంటనే ప్రకటించాలని గోదావరి లోయ బొగ్గు గని



కార్మిక సంఘం (ఐఎఫ్టియూ) రాష్ట్ర అధ్యక్షులు కె. విశ్వనాథ్ డిమాండ్ చేశారు. మంగళవారం గోదావరిఖని తిలక్ నగర్ ఐఎఫ్టియు కార్యాలయంలో యూనియన్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక సంవత్సరం గడించి దాదాపు 4 నెలలు గడుస్తున్నప్పటికీ యజమాన్యం లాభాలను ప్రకటించకపోవడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. గుర్తింపు,ప్రాతినిధ్య సంఘాలు సింగరేణి యాజమాన్యం పై ఒత్తిడి తీసుకొచ్చి లాభాలను వెంటనే ప్రకటించేలా చేయాలని,అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని కార్మిక లాభాలను ప్రకటించి కార్మికులకు 40శాతం వాటా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో డివిజన్ అధ్యక్షులు ఎండి ఖాసీం,ముత్తన్న,ఎల్లయ్య, జి.రాజలింగం,మల్లేష్ పాల్గొన్నారు.

## కలెక్టర్ సందర్శన వేళలో మార్పు

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**బుధవారం నుంచి శుక్రవారం వరకు కార్యాలయ పని దినాలలో సాయంత్రం 3 గంటల నుంచి 5 గంటల వరకు అందుబాటులో జిల్లా కలెక్టర్**

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి) , జూలై 29: సమీకృత జిల్లా కలెక్టరేట్లో వివిధ సమస్యల పై ప్రజలు కలెక్టర్ ను నేరుగా కలిసే సందర్శన వేళల్లో



స్వల్ప మార్పు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం నుంచి శుక్రవారం వరకు కార్యాలయ పని దినాలలో సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు తాను అందుబాటులో ఉంటానని, వివిధ సమస్యలు, పనులు ఉన్న సందర్శకులు, ఫిర్యాదుదారులు, ప్రజలు ఆ సమయంలో నేరుగా తనను కలవోచ్చని కలెక్టర్ తెలిపారు. మిగిలిన రోజులలో అత్యవసర పరిస్థితుల్లో పనుల కోసం అదనపు కలెక్టర్, సంబంధిత జిల్లా అధికారులను సంప్రదించాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలు పర్యవేక్షణలో భాగంగా క్షేత్రస్థాయి తనిఖీలు అధికంగా నిర్వహిస్తున్నందున ఈ స్వల్ప మార్పు తీసుకుని వచ్చినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ కు వివిధ సమస్యలపై దరఖాస్తులు సమర్పించాలనుకునే వారు విజిటింగ్ సమయంలో సమీకృత జిల్లా కలెక్టరేట్ కు రావాలని, మిగిలిన సమయాల్లో వచ్చి, వేచి ఉండి తమ సమయాన్ని వృధా చేసుకోవద్దని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## అధికారులకు సన్మానం

కోనరావుపేట:జులై. 29(ప్రజా జ్యోతి) కోనరావుపేట మండల రెవెన్యూ కార్యాలయానికి ఇటీవల నూతనంగా బదిలీపై వచ్చిన



రెవెన్యూ ఇన్స్పెక్టర్ చంద్రగిరి సంతోష్ విధి నిర్వహణలో భాగంగా నిమ్మపల్లి గ్రామానికి రాగా గ్రామంలోని ఇందిరమ్మ కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు ఆయనకు శాలువా కప్పి సన్మానించారు. అనంతరం నిమ్మపల్లి గ్రామ కార్యదర్శిగా పని చేస్తున్న అనిల్ కుమార్ జన్మదినం సందర్భంగా ఆయనకు శాలువా కప్పి,కేక్ కట్ చేసి,స్వీట్లు తినిపించారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు మల్యాల మనోజ్ కుమార్,దర్ర రవి, గ్రామ పెద్దలు గూడూరి నరహరి,బందెల సదానందం,మ్యాదరి దేవయ్య, మల్యాల ప్రసాద్,దప్పుల కరుణాకర్ గ్రామ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.